నల్లగొండ వార్త
నల్లగొండ, సూర్యాపేట, యాదాద్రి భువనగిరి
సోమవారం 28, నవంబర్ 2022 16 పేజీలు





# ఘనంగా నృసింహుని నిత్య కళ్యాణం

మఠంపల్లి నవంబర్ 27 ప్రభాతవార్త

ప్రసిద్ధ పుణ్యక్షేత్రమైన మట్టపల్లి లక్ష్మీనరసింహస్వామి క్షేత్రంలోని శ్రీరాజ్యలక్ష్మి చెంచులక్ష్మి సమేత శ్రీలక్ష్మీనరసింహస్వామి నిత్య కళ్యాణం అర్చకులు శాస్త్రోక్తంగా నిర్వహించారు.

2లో...

# ఆల్కలైన్ వాటర్ పేరిట.. అంతా మోసం



ప్రభాతవార్త, ప్రతినిధి, నల్లగొండ : వైద్య రంగంలో ఎన్నో మార్పులు వస్తున్నప్పటికి, ఇప్పటి వరకు కరోనాకు మందు కనిపెట్టలేని పరిస్థితి. అలాంటిది వేల ఏళ్లుగా మానవులకు దీర్ఘకాలిక వ్యాధులు బాధపెడుతున్నప్పటికి వాటికి శాశ్వత వైద్య పరిష్కారాన్ని శాస్త్రజ్ఞులు చూపట్టేలేకపోయారు. అలాంటిది ఆన్‌లైన్‌లో దొరికే కంజన్ వాటర్ మిషన్ నుంచి వచ్చే అల్కలైన్ నీళ్లు తాగితే బీపీ, షుగర్, క్యాన్సర్, కీళ్ల నొప్పులు,శ్వాస కోశ వ్యాధులు, ఆఖరుకు కరోనా వచ్చినప్పటికి నయం అవుతుందనీ మాయమాటలు చెబుతూ లక్షలు గడిస్తున్నారు.



- ప్రజల ప్రాణాలతో చెలగాటమడుతున్న వ్యాపారం
- గుట్టు చప్పుడు కాకుండా సాగుతున్న గొలుసు కట్టు వ్యాపారం
- లక్షలు గుల్ల చేసుకుంటున్న అమాయకులు
- బలవంతంగా నీళ్ల శుద్ధి మిషన్‌లను అంటగడుతున్న వ్యాపారులు
- చోద్యం చూస్తున్న పోలీసులు
- ప్రజలు మోసపోవద్దంటున్న వైద్యులు

2 లో..




2 లో..

# పాపం పంచాయతీ కార్యదర్శులు

సూర్యాపేట-ప్రభాతవార్త:

ప్రభుత్వ ఉద్యోగమంటే ఎగిరి గంతేస్తారు. ఒక్కసారి ఉద్యోగం వచ్చాక రాజీనామా చేయాలని ఎవరు అనుకోరు. కానీ పంచాయతీ కార్యదర్శుల పరిస్థితి వేరేలా ఉంది. బాధ్యతలు, పని ఒత్తిడికి తట్టుకోలేక ఎప్పుడు రాజీనామా చేయాలా అని చూస్తున్నారు. అధికారులు అనుసరిస్తున్న వైఖరి వల్ల ఏ పని చేయాలో... ఏ పని చేయకూడదో తెలియక పని ఒత్తిడికి లోనవుతున్నారు. అధికార, రాజకీయ ఒత్తిళ్ల నేపద్యంలో దాదాపు వందల మంది రాజీనామా చేసినట్లు సమాచారం. సరైన పని వాతావరణం లేక అభద్రత భావం వెంటాడుతోంది. ఏ సందర్భంలోనైనా తొలగించే వీలుగా షరతులు అభద్రతా భావంలోకి నెట్టేస్తున్నాయి. త్వరలో సర్వీసు కాలం పూర్తి చేసుకోబోతున్నా కూడా వారికి ఆ సంతోషమే లేదు.

గ్రామస్థాయిలో వివిధ రకాల పనులతో ఒత్తిడి పెరగడంతో పాటు విధుల నిర్వహణలో స్థానిక నేతలు, అధికారుల నుంచి వేదింపులు ఎక్కువయ్యాయనే ఆరోపణలు వినిపిస్తున్నాయి. అదే తరహాలో ఇక్కడ కొత్త కోణంలో కార్యదర్శులను వేదించడం, వారి మనోభావాలు దెబ్బతినేలా ప్రవర్తించడం అధికారులకు పరిపాటిగా మారింది. గత రెండు సంవత్సరాల క్రితం విధుల్లో చేరిన కార్యదర్శులు గ్రామాల్లో తమ విధులు నిర్వహించుకుంటూ గ్రామ అభివృద్ధి, పారిశుధ్యం, ఇతర పనులు చేసుకుంటున్న క్రమంలో ఒక్కసారిగా కరోనా మహమ్మారి వచ్చి పడింది. దీంతో గ్రామాల్లోనే పారిశుధ్యం, హరితహారం పనులు కీలకమైనవి. రెండు సంవత్సరాలు కష్టపడి అధిగమించినా కార్యదర్శులకు ప్రపభుత్వం ఎంజీఎన్ఆర్ఈజీఎస్ పనులు చేస్తోన్న ఎఫ్ఏలను తొలగించి ఆ పనులు కూడా కార్యదర్శులకే అప్పజెప్పారు. అవి కూడా చేసుకుంటూ పోతున్న క్రమంలో ఫారెస్టు అధికారులతో పోడు భూములు సర్వేలంటూ ప్రభుత్వం చేపడుతున్న సంక్షేమ పథకాలు గ్రామ పంచాయతీల్లో వేగవంతం

2లో...




# గ్రామీణ తపాలా జీవిత బీమాతో ఎంతో మేలు

పెన్‌పహాడ్, నవంబర్ 27, ప్రభాతవార్త

దేశంలో ఎక్కువ జనాభా గ్రామాల్లో నివసిస్తుండగా, చాలా మంది వ్యక్తులు తమ, కుటుంబ సభ్యుల భవిష్యత్తు కోసం ఎలాంటి ప్రణాళికను రూపొందించుకోలేకపోతున్నారు. నేటికాలంలో ప్రజలంతా జీవిత భీమా (లైఫ్ ఇన్సురెన్స్) అంటే భయాందొళనలకు గురవుతున్నారు. అందుకు వివిధ కారణాలు ఉన్నప్పటికీ అందులో ముఖ్యమైనవి మాత్రం అధిక ప్రీమియంలు, ఎక్కువ కాల వ్యవది. ఇటువంటి వివిధ కారణాలకు



2లో...

# మోదీ ప్రభుత్వానికి చరమగీతం పాడాలి

నల్లగొండ టౌన్, నవంబర్ 27 ప్రభాతవార్త

రైతు వ్యతిరేక చట్టాలను తీసుకువచ్చి రైతాంగాన్ని తీవ్ర ఇబ్బందులకు గురి చేసిన కేంద్రంలోని మోదీ ప్రభుత్వానికి రైతాంగం చరమగీతం పాడాలని రైతు సంఘం జాతీయ అధ్యక్షుడు డాక్టర్ అశోక్ ధవలె, ప్రధాన కార్యదర్శి హన్నన్ మొల్ల పిలుపునిచ్చారు. పట్టణంలోని ఎన్జీ కళాశాలలో నిర్వహిస్తున్న తెలంగాణ రైతు సంఘం రాష్ట్ర రెండవ మహాసభల్లో వారు

# ప్రాణాంతక వ్యాధులను ప్రాధమిక దశలోనే గుర్తించాలి

కేతేపల్లి, నవంబర్ 27 ప్రభాతవార్త

ప్రాణాంత వ్యాధులను ప్రాధమిక దశలోనే గుర్తించాల్సిన అవసరం ఉందని సూర్యాపేట డిఎస్పీ నాగభూషణం పేర్కొన్నారు. సామాజిక సేవా రంగంలో నేను సైతం అంటూ ముందుకు సాగుతున్న సంగీత దర్శకుడు, దర్శక నిర్మాత శశిప్రీతమ్ సారథ్యంలో క్యాన్సర్, డయాబెటిస్, మానసిక ఆరోగ్యంపై ప్రజల్లో అవగాహన కల్పించేందుకు గాను లయన్స్, రోటరీ క్లబ్‌ల భాగ స్వామ్యంతో హైద్రాబాద్, గుంటూరు, ఒంగోలు నుండి ర్యాలీగా వచ్చిన వారంతా ఆదివారం మండల పరిధిలోని లిటిల్ విలేజ్ హోటల్‌లో సమావేశ మయ్యారు. ఈ సందర్భంగా సంగీత దర్శకుడు శశిప్రీతమ్ మాట్లాడుతూ తెలుగు ప్రజలందరికీ ముఖ్యంగా గ్రామీణ ప్రాంత ప్రజలకు ఆరోగ్యం పట్ల అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో సింగరాజు క్యాన్సర్ ఫౌండేషన్ వ్యవస్థాపకులు డాక్టర్ మల్లిక్ సింగరాజు,



అక్రో మెంటల్ హెల్త్ సర్వీసెస్ స్థాపకురాలు, సైకాలజిస్టు డాక్టర్ ఐశ్వర్య కృష్ణప్రియ, మలినేని విద్యాసంస్థల అధినేత డాక్టర్ పెరుమాళ్, బిగ్‌బాస్ ఫేమ్ శ్వేతవర్మ, రొటేరియన్ స్వప్న, నిర్మాత దుష్యంత్‌రెడ్డితో పాటు పలువురు వైద్యరంగ నిష్ణాతులు పాల్గొన్నారు.

# ఎఐటియుసి రాష్ట్ర మహాసభలకు తరలివెళ్లిన కార్మికులు

నల్లగొండ టౌన్, నవంబర్ 27 ప్రభాతవార్త

యాదగిరిగుట్టలో జరుగుతున్న ఎఐటియుసి రాష్ట్ర మూడవ మహాసభలకు ఆదివారం పట్టణం ను ండి కార్మికులు పలు వాహనాల్లో భారీగా తరలివెళ్లారు. ఈ వాహనాల ర్యాలీని ఎఐటియుసి జిల్లా ప్రధాన కార్యదర్శి పల్లా దేవేందర్ జెండా ఊపి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు చేపడుతున్న కార్మిక వ్యతిరేక విధానాలపై కార్మిక వర్గం తిరుగు బాటు చేయాలన్నారు. కేంద్ర ప్రభుత్వం లాభదాయకంగా నడుస్తున్న అనేక ప్రభుత్వ రంగ సంస్థలను అమ్ముతూ ఉంటే భవిష్యత్ తరాలకు ఏమీ మిగలదన్నారు. ప్రైవేట్ రంగాన్ని ప్రోత్సహించే కేంద్ర ప్రభుత్వ విధానాలపై కార్మిక వర్గం యావత్తు సమరశీల ఉద్యమాలకు సిద్ధం కావాలని పిలుపు నిచ్చారు. ఈ నెల 29వ తేదీ వరకు




జరిగే ఎఐటియుసి రాష్ట్ర మహాసభలో కార్మికులు ఎదుర్కొంటున్న సమస్యలపై చర్చించి భవిష్యత్ పోరాట కార్య క్రమాన్ని రూపొందిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆ సంఘం జిల్లా కోశాధికారి దొనకొండ వెంకటేశ్వర్లు, డివిజన్ కార్యదర్శి గుండె రవి, యాద గిరి, జానయ్య, బుచ్చయ్య, సైదులు, నగేష్, ఎల్లమ్మ, పద్మ, ఊశమ్మ, శ్రీదేవి, నాగార్జున, యాదయ్య, నర్సింహ తదితరులు పాల్గొన్నారు.

# లక్ష్యసాధన దిశగా కష్టపడి పనిచేయాలి

నల్లగొండ టౌన్, నవంబర్ 27 ప్రభాతవార్త



నిరుద్యోగ యువతీ యువకులు తాము నిర్దేశించుకున్న లక్ష్యాలకు అను గుణంగా కష్టపడి పని చేయాలని ఆర్‌కెఎస్ ఫౌండేషన్ చైర్మన్, మున్సిపల్ కౌన్సిలర్ పిల్లి రామరాజుయాదవ్ అన్నారు. ఆదివారం పట్టణంలోని ఎన్‌జి కళాశాల మైదానంలో ఆర్‌కెఎస్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో పోలీస్ కానిస్టేబుల్ ఈవెంట్స్‌కు అర్హత సాధించిన విద్యార్థులకు ఆయన తన స్వంత ఖర్చులతో షూస్, టీ షర్టులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అధిక సంఖ్యలో నల్లగొండ నియోజకవర్గ నిరుద్యోగ యువతీ యువకులు ఉద్యోగాలు సాధించాలన్నారు. ఈ కార్యక్రమంలో నాగర్ కర్నూలు ఎక్సైజ్ సిఐ ఏడుకొండలు, ప్రాత్రికేయులు మల్లిఖార్జున్, చింతపల్లి వెంకన్న, శంభు, మధు, శివ, వెంకటేశం, నాగరాజు, గౌడ విద్యార్థులు పాల్గొన్నారు.

# ఘనంగా పూర్వ విద్యార్థుల సమ్మేళనం

నిడమనూరు, నవంబర్ 27 ప్రభాతవార్త



మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 2002-03 విద్యా సంవత్సరంలో పదవ తరగతి బ్యాచ్ విద్యార్థులు ఆదివారం ఆత్మీయ సమ్మే ళనాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా నాటి ప్రధానోపాధ్యాయులు సామల యాదగిరితో పాటు ఉపాధ్యాయులను పూర్వ విద్యార్థులు ఘనంగా శాలువాలతో సన్మానించారు. పూర్వ విద్యార్థులు నాటి జ్ఞాపకాలను గుర్తు చేసుకుంటూ వారి యోగక్షేమాలను గురించి అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో నాటి ఉపాధ్యాయులు వెంకటేశం, అంకయ్య, రేణుక, సుశీల, నగరాజ కుమారి, రవీందర్‌రెడ్డి, కర్నాటి రవి, ఎ. శ్రీను, కె. శ్రీను, జహంగీర్, వేణు, అఫ్జల్, వెంకటాచారి, సైదులు, సికిందర్, రాజేశ్వరి, జ్యోతి, పారిజాత, కోటమ్మ, వరలక్ష్మి, నాగమణి, శైలజ, రేణుక, రమాదేవి, రమణ తదితరులు పాల్గొన్నారు.

# రాష్ట్ర రైతు సంఘ సభకు తరలిన నాయకులు

మర్రిగూడ, నవంబర్ 27 ప్రభాతవార్త



నల్లగొండ జిల్లా కేంద్రంలో ఆదివారం నిర్వహించిన రాష్ట్ర రైతు సంఘం బహిరంగ సభకు మండలం నుండి రైతు సంఘం నాయకులు, సిపిఎం నాయకులు భారీగా వాహనాల్లో తరలివెళ్లారు. ఈ వాహనాల ర్యాలీని సిపిఎం మండల కార్యదర్శి ఏర్పుల యాదయ్య జెండా ఊపి ప్రారంభించి మాట్లాడుతూ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు రైతుల సమస్యల పరిష్కారానికి పాలకులు చర్యలు తీసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఎం మండల కమిటీ సభ్యులు ఆకుల వెంకటరామ్, కొట్టం యాదయ్య, చెల్లం ముత్యాలు, సత్తయ్య, ఉప్పునూతల వెంకటయ్య, మాస కృష్ణ, లాలూనాయక్, భిక్షమయ్య, గుండెబోయిన నర్సింహ తదితరులు పాల్గొన్నారు.

# మానవ మనుగడ కోసం పర్యావరణ సైకిల్ యాత్ర

చండూరు రూరల్, నవంబర్ 27 ప్రభాతవార్త



మానవ సమాజం బాగుపడాలంటే కాలుష్యాన్ని నివా రించాలని సైకిల్ యాత్ర చేపట్టిన ఇండియన్ ఎన్విరాన్‌మెంట్ సోషల్ ఫోరం వ్యవస్థాపక అధ్యక్షులు జీడిమెట్ల రవీందర్ రెండవ రోజు ఆదివారం మండల కేంద్రం చౌరస్తాలో పర్యావరణ జెండాను ఊపి సైకిల్ యాత్రను మున్సిపల్ చైర్ పర్సన్ తోకల చంద్రకళ వెంకన్న ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ పర్యావరణ పరిరక్షణ కోసం కాలుష్యాన్ని నివారించడం కోసం కృషి చేస్తున్న పర్యావరణ ప్రేమికుడు రవీందర్‌ను అభినందించారు. కాలుష్యానికి కారణమైన ప్లాస్టిక్‌ను నివారించి రసాయనాలను వాడకుండా ప్రకృతి వైపు ప్రజలు నడవాలని వారు సూచించారు. ఈ కార్యక్రమంలో దుబ్బ విజయ్‌భాస్కర్, ఆడపు పరమేష్, లింగస్వామి, వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

# విద్యాశాఖ మంత్రిని మర్యాదపూర్వకంగా కలిసిన మండల నాయకులు

మర్రిగూడ, నవంబర్ 27 ప్రభాతవార్త



తెలంగాణ రాష్ట్ర విద్యాశాఖ మంత్రి సబితా ఇంద్రారెడ్డిని ఆదివారం ఆమె క్యాంపు కార్యాలయంలో మండలానికి చెందిన టిఆర్ఎస్ నాయకులు మర్యాదపూర ్వకంగా కలిసి మొక్కను అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మండలంలోని ప్రభుత్వ పాఠశాలల్లో నెలకొన్న మౌళిక సమస్యలను పరిష్కరించేందుకు యుద్ధప్రాతిపదికన చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు. అదే విధంగా మండలంలో నెలకొన్న సమస్యలను పరిష్కరించేందుకు సహకరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎంపిటిసి గండికోట రాజమణి హరికృష్ణ, రొక్కం నర్సిరెడ్డి, ఎండి రజాక్, గండికోట నరసింహ, ఏంజెల్ యాదగిరి తదితరులు ఉన్నారు.

# గ్రామశాఖ కాంగ్రెస్ పార్టీ నూతన కమిటీ ఎన్నిక

శాలిగౌరారం, నవంబర్ 27 ప్రభాతవార్త



మండల పరిధిలోని జాలోనిగూడెం గ్రామశాఖ కాంగ్రెస్ పార్టీ నూతన కమిటీని ఆదివారం మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు అన్నెబోయిన సుధాకర్ ఆధ్వర్యంలో ఎన్నుకున్నారు. అధ్యక్షుడిగా బంటు బీరప్పను ఏకగ్రీవంగా ఎను న్నకున్నారు. ఈ సందర్భంగా సుధాకర్ మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీకి ద్రోహం చేసిన ఆయారామ్ గయారామ్ గాళ్లు వెళ్లి పోవడం మంచిదని, కార్యకర్తలు ఇటువంటటి దొంగల ఎడల అప్రమత్తంగా ఉండాలని దిశా నిర్దేశం చేస్తూ వారి వ్యక్తిగత ప్రయోజనాల కోసం ఏ నాయకుడు అయినా పార్టీని తాకట్టు పెడితే సహించేది లేదని హెచ్చరిస్తున్నట్లు తెలిపారు. రానున్న రోజుల్లో కాంగ్రెస్ పార్టీ బలోపేతం కోసం ప్రతి ఒక్క కార్యకర్త సైనికులా పనిచేయాలన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు జోగు సైదమ్మ శ్రీనివాస్, నక్క శంకరమ్మ మల్లేష్, దండ రేణుక అశోక్‌రెడ్డి, కడారి మాధవి నాగరాజు, పడాల యాదగిరి, కడారి అంజయ్యయాదవ్, షేక్ లతీఫ్, పెండెల వినయ్‌కుమార్, మొగిల్‌పాషా తదితరులు పాల్గొన్నారు.

# ఓటు హక్కుకు దరఖాస్తు చేసుకోవాలి

## -మోతె తహశీల్దార్ యాదగిరి

మోతె, నవంబర్ 27, ప్రభాతవార్త



జనవరి 2023 నాటికి 18 సంవత్సరాల వయసు నుండి యువతీ యువకులు, మరియు ఓటు హక్కు లేని వారు ఓటు హక్కుకు దరఖాస్తు చేసు కోవాలని మోతె తహశీల్దార్ పి.యాదగిరి అన్నారు. మోతె, హుస్సేనాబాద్, సిరికొండ, రావిఫహాడ్ సర్వారం గ్రామంలో నూతన ఓటరు నమోదు కార్యక్రమని ప్రారంభించారు. ఈ సందర్భంగా తహశీల్దార్ యాదగిరి మాట్లాడుతూ, భారత రాజ్యాంగం ప్రకారం 18 సంవత్సరాల వయస్సు నిండిన వారందరికీ ఓటు హక్కు కల్పిస్తుందని అన్నారు. బాధ్యతగా అందరూ ఓటు హక్కుకు నమోదు చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడీ టీచర్లు పద్మ, పార్వతి, వీఆర్ఏలు మంజుల, వెంకటేశ్వర్లు, రాము, తదితులున్నారు.

# జర్నలిస్టుల హామీల అమలుకు పోరాడుతా:ఎంపి ఉత్తమ్

## - జర్నలిస్టుల సమస్యలు ప్రభుత్వం దృష్టికి తీసుకు వెళతా :ఎమ్మెల్యే సైదిరెడ్డి





హుజూర్‌నగర్‌టౌన్ ప్రభాతవార్త

తెలంగాణ రా ష్ట్రవ్యాప్తంగా జర్నలిస్టులకు ప్రభుత్వం ఇచ్చిన ఆరోగ్య, గృహాల హామీల అమలుకు వారితో కలిసి పోరాడుతానని నల్లగొండ పార్లమెంట్ సభ్యులు కెప్టెన్ నలమాద ఉత్తమ్‌కుమార్‌రెడ్డి అన్నారు. ఆయన ఆదివారం హుజూర్‌నగర్‌లోని కౌండిన్య ఫంక్షన్ హాల్‌లో నిర్వహించిన తెలంగాణ స్టేట్ వర్కింగ్ జర్నలిస్ట్ సూర్యాపేట జిల్లా ద్వితీయ మహాసభలో పాల్గొని ప్రసంగించారు. కేం ద్ర, రాష్ట్ర ప్రభుత్వాల అణిచివేతతో నేడు పత్రికా స్వేచ్ఛ ప్రమాదంలో పడిందని పేర్కొనా న్నరు. జర్నలిస్టులు సమాజంలోని సమస్యలను వెలికి తీయాలన్నారు. హుజూర్‌నగర్ శాసనసభ్యులు శానంపూడి సైదిరెడ్డి మాట్లాడుతూ జర్నలిస్ట్‌ల సమస్యల పరిష్కారానికి ప్రభుత్వం కట్టుబడి ఉందన్నారు.

జర్నలిస్ట్‌లకు ఆరోగ్య కార్డులు, ఇండ్ల స్థలాలు, ఇతర సంక్షేమ పథకాల అమలుకు కృషి చేస్తుందన్నారు. సమాజ చైతన్యానికి జర్నలిస్టులే నాంది అని పేర్కొనా న్నరు. ప్రభుత్వ సంక్షేమ పథకాల విజయవంతంలో జర్నలిస్ట్‌ల పాత్రమరువలేనిదన్నారు. ప్రజలకు, ప్రభుత్వానికి మద్య జర్నలిస్టులు వారధిగా ఉంటూ సమస్యలను వెలుగులోకి తెస్తుపరిషా ్కర మార్గం చూపుతూ చేస్తున్న సేవలు ఎనలేనివన్నారు. ఈ సమావేశంలో రాజ్యసభ సభ్యులు బడుగులలింగయ్య యాదవ్, కోదాడ శాసన సభ ్యులు బొల్లం మల్లయ్య యాదవ్, యూనియన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి విర్హాత్ అలీ, జాతీయ కమిటి సభ్యులు కల్లూరి సత్యనారాయణ, జాతీయ కౌన్సిల్ సభ్యులు చలసాని శ్రీనివాస్, అక్రిడేషన్ కమిటి సభ్యులు మిక్కిలినేని శ్రీనివాస్, రాష్ట్ర కమిటి సభ్యులు దొంతిరెడ్డి కరుణాకర్‌రెడ్డి, జిల్లా ప్రధాన కార ్యదర్శి కోలా నాగేశ్వరరావు, జిల్లా కోశాధికారి గుంటూరు రాము, ధూళిపాళ

# మట్టంపల్లివాసికి అరుదైన గౌరవం



మట్టంపల్లి నవంబర్ 27 ప్రభాతవార్త

మండలంలోని దొనబండతండా, మఠంపల్లి గ్రామానికి చెందిన పలువురు కళాకారులకు అరుదైన గౌరవం దక్కింది. మండలకేంద్రానికి చెందిన గుంటి పిచ ్చయ్య విద్యుత్ శాఖలో లైన్ ఇన్‌స్పెక్టర్‌గా పని చేస్తూ కళల పట్ల ఆయనచేసు ్తన్న సేవా కార్య క్రమాలకు గాను దొనబండ తండాకు చెందిన బాణోతు నర్సింహానాయక్ విద్యుత్ శాఖలో ఏఈగా పని చేస్తూ కళల పట్ల ఆయన చేస్తున ్న సేవలను గుర్తించి ఇరువురికి ఆదివారం హైద్రాబాద్ నాంపల్లి పబ్లిక్ గార్డె న్స్, తెలుగు విశ్వవిద్యాలయంలోని నందమూరి తారక రామారావు కళావేదిక నందు సేవారంగంలో వీరు చేస్తున్న కృషికి జాతీయ అవార్డులను అందజేసినట్లు వారు తెలిపారు. గ్లోబల్ క్రియేటివిటి ఆర్ట్స్ అకాడమి, అమెరికా సిలాంతోసిక్ సొసైటి ఆఫ్ ఇండియా ఇండో కెనడియన్ యూత్ కౌన్సిల్ సంయుక్తంగా నిర్వహించిన ఈ కార్యక్రమంలో వీరికి ఈ అవార్డ్ లభించింది. ఈ అవార్డులను ప్రాచీన కవుల వారసులు, రాజకుటుంబీలచే వీరికి అవార్డులను అందజేశారు. సేవారంగం పట్ల వీరు చేస్తున్న కృషిని పలువురు కొనియాడారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర పర్యాటక అభివృద్ధి సంస్థ చైర్మన్ ఉప్పల శ్రీనివాస్‌గుప్త, శ్రీమతి సీతా మాడభూషి, మల్లేశ్వరి, ఆర్‌వి.గోపాలకృష్ణ, సూర్యారావు, బహదూర్ రాజు, కంచర్ల శ్రీనివాస్, వెంకటరమణమూర్తి, గిడుగు వెంకట రాజేశ్వరరావు, ఏనుగు శివప్రసాదరావు, మున్నెల్లి శివశంకర్ తదితరులు పాల్గొన్నారు.

# నేత్రదానం అభినందనీయం



మునగాల, నవంబర్ 27 ప్రభాతవార్త

నేత్రదానం చేసి మరో ఇద్దరికి చూపును ప్రసాదించడం అభినందనీయమని ఎంపిటిసి కాసర్ల కల్పన శ్రీనివాస్ పేర్కొన్నారు. ఇటీవల మండల కేంద్రంలో జరిగిన రోడ్డు ప్రమాదంలో చికిత్స పొందుతూ మృతి చెందిన తంగెళ్ల సుశీల నేత్రాలను వారి కుటుంబ సభ్యులు దానం చేయడంతో ఖమ్మం ఐ బ్యాంకు నేత్రనిధి కౌన్సిలర్ హరిప్రసాద్‌కు అందజేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ చనిపోయిన వారి నేత్రాలను దానం చేస్తే కార్నియా అంధత్వంతో భాదపడుతున్న అంధులకు చూపు రావడం జరుగుతుందన్నారు. ఈ సందర్భంగా దాత కుటుంబ సభ్యులు శ్రీను, నాగరాజులకు ప్రశంసా పత్రంతో పాటు జ్ఞాపికలను అందజేశారు. ఈ కార్యక్రమంలో నేత్రనిధి కార్యదర్శి రాయపూడి అనంత పద్మనాభం తదితరులు పాల్గొన్నారు.

# స్నేహితుడి కుటుంబానికి అండగా నిలిచిన మిత్రమండలి సభ్యులు



మునగాల, నవంబర్ 27 ప్రభాతవార్త

ఇటీవల రోడ్డు ప్రమాదంలో మృతి చెందిన తంగెళ్ల సుశీల కుటుంబాన్ని ఆదుకునేందుకు సుశీల చిన్న కుమారుడు తంగెళ్ల శ్రీను మిత్రమండలి సభ్యులు ముందుకు వచ్చారు. ఆదివారం సుశీల పెద్దకర్మ సందర్భంగా ఆమె నివాసంలో మిత్రమండలి ఆధ్వర్యంలో సుశీల కటుంబ సభ్యుల్ని కలిసి పరామర్శించారు. స్నేహితుడికి అండగా ఉంటామని, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 2004-05 విద్యా సంవత్సరంలో 10వ తరగతి పూర్తి చేసిన మిత్రుల బృందం రూ. 38,500 ఆర్థిక సహాయాన్ని ఆదివారం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ భవిష్యత్‌లోనూ తమ మిత్రుని కుటుంబానికి అండగా ఉంటామని తెలిపారు. ఈ కార్యక్రమంలో మిత్రమండలి సభ్యులు నారగాని వీరబాబు, పంది జాను, కొండపల్లి మనోజ్, బండారు రామకృష్ణ, మాచర్ల ఆంజనేయులు, బచ్చలకూరి లక్ష్మయ్య, నెమ్మాది వెంకటేశ్వర్లు, శంకర్, నాగరాజు, సుధాకర్, రవీందర్, బాబు, సైదులు, వెంకటాచారి తదితరులు పాల్గొన్నారు.

# బాలల దినోత్సవ క్రీడాకార్యక్రమంలో పాల్గొనాలని ముత్తుకు ఆహ్వానం



చింతపల్లి నవంబర్ 27 ప్రభాతవార్త

బాలల దినోత్స వంను పురస ్కరించుకొని తెలంగాణ స్టేట్ యూనియన్ ఆధ్వర్యంలో రంగారెడ్డి జిల్లా మాడ్గుల మండలం ఈనెల 28, 29, 30 తేదీలలో కబడ్డీ, ఖోఖో, వాలీబాల్ పోటీలను నిర్వహించడం జరుగుతుంది. ఈ కార్యక్రమానికి విచ్చేయాలని పగడాల కనకయ్య పౌండేషన్ చైర్మన్ పగడాల ముత్తును మాల్ వెంకటేశ్వర్‌నగర్‌లో ట్రస్ట్‌భవన్‌లో కలిసి ఆహ్వాన కమిటి సభ్యులు ఆహ్వానించారు. ఈ కార్య క్రమంలో టిఎస్‌యు మండల అధ్యక్షుడు ఏడ్పుల శివప్రసాద్, కొలుకులపల్లి శేఖర్, సిరసవాడ సురేష్, యాచారపు శ్రీనివాస్‌గౌడ్, జగదీష్‌గౌడ్, రాజు తదితరులు ఆహ్వానించారు.

# పిఇటి వెంకటరెడ్డి మృతి పట్ల సంతాపం

మునగాల, నవంబర్ 27 ప్రభాతవార్త



వ్యాయామ ఉపాధ్యాయుడు, పిఆర్‌టియు సీనియర్ నాయకులు రణబోతు వెంకటరెడ్డి మృతి పట్ల ఆదివారం ఎంఇఓ ఎండి సలీం షరీఫ్, పిఆర్‌టియు మాజీ జిల్లా ప్రధాన కార్యదర్శి పప్పుల వీరబాబు, మండల అధ్యక్షుడు కాసాని నాగేశ్వరరావు, అసోసియేట్ అధ్యక్షుడు పందిరి రవీందర్‌రెడ్డి ్డలు సంతాపం తెలిపారు. ఆయన భౌతికకాయాన్ని సందర్శించి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఆయన అకాల మరణం భాదాకరమని కుటుంబ సభ్యులను పరామర్శించి మనోధైర్యం కల్పించారు.

# తీదేడులో ఎంఆర్‌పిఎస్ నూతన కమిటి ఎన్నిక



చింతపల్లి నవంబర్ 27 ప్రభాతవార్త

చింతపలి ్ల మండల పరిధిలోని తీదేడు గ్రామంలో ఆదివారం ఎంఆర్‌పిఎస్ నూతన కమిటిని ఎన్నుకోవడం జరిగింది. ఈ సందర్భంగా సందె ఏసు చింతపల్లి ఎంఆర్‌పిఎస్ మండల ఇంఛార్ ్జ అధ ్యక్షతన ఈ కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా ఎంఆర్‌పిఎస్ రాష్ట్ర కార్యదర్శి వింజమూరి కృష్ణ, జిలా ్ల నాయకులు ఎర్రజగన్, నాయకులు సందె వెంకటయ్య, సందె నగేష్, శంకర్, లక్ష్మయ్య, నిరంజన్, నూతన కమిటి మెంబర్లుగా ఎన్నుకోబడ్డారు. నూతన అధ్యక్షునిగా సందె కిరణ్, ప్రధాన కార్యదర్శిగా సందె శ్రీశైలం, కార్యదర్శిగా పల్లేటి కృష్ణ, సాంస్కృతిక కార్యదర్శిగా గోసంగి శివ, ఉపాధ్యక్షులుగా సందె మహేష్, సందె వెంకట్, సందె భిక్షపతి, కార్యదర్శులు సందె పవన్, అనిల్, సాయి, వెంకటేష్, శ్రీశైలం తదితరులు పాల్ ్గన్నారు.

# నిరుపేద విద్యార్థికి ఆర్థిక సహాయం

చింతపల్లి నవంబర్ 27 ప్రభాతవార్త

చింతపల్లి మండలపరిధిలోని తీదేడు గ్రామ పంచాయితీ పరిధిలో కొక్కిరాలతండ గ్రామానికి చెందిన నిరుపేద 9వ తరగతి విదా ్యర్థి ఎన్.కళ్యాణ్‌కు గతంలో జరిగిన రోడు ్డ ప్రమాదంలో తండ్రి మృతి చెందారు. దీంతో ఆ నిరుపేద కుటుంబాన్ని తల్లి కూలీ పనులు వెళుతున్న ఆ విద్యార్థికి చదువు భారం కావడంతో విషయం తెలుసుకున ్న శ్రీపగడాల కనకయ్య ఫౌండేషన్ చైర్మన్ పగడాల ముత్తు ఆదివారం తన కార్యాలయంలో రూ.10 వేలు ఆర్థిక సహాయం ఆ విద్యార్థికి చదువు నిమిత్త ం అందజేశారు. ఈ సందర్భంగా సహాయం చేసిన చైర్మన్ ముత్తుకు కుటుంబ సభ్యులు కృతజ్ఞతలు తెలిపారు.

# పోలింగ్ కేంద్రాలను పరిశీలించిన ఆర్డీవో



నడిగూడెం, నవంబర్ 27 ప్రభాతవార్త

నూతన ఓటర ్ల నమోదులో భాగంగా మండలంలోని రత్నవరం, నడిగూడెం గ్రామాల్లోని పోలింగ్ కేంద్రాలను ఆదివారం కోదాడ ఆర్డీవో కిషోర్‌కుమార్ పరిశీలించారు. ఓటర్ల నమోదుకు ఎంత మంది ధరఖాస్తు చేసుకున్నారో బిఎల్‌వోలను అడిగి తెలుసుకున్నారు. రెండు రోజులుగా మ ండలంలో 8 ధరఖాస్తులు వచ్చినట్లు వారు పేర్కొన్నారు. ఈ సందర్భంగా బిఎల్‌వోలకు పలు సూచనలిచ్చారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ నాగేశ్వరరావు, డిప్యూటీ తహసీల్దార్ జవహర్‌నాయక్, ఆర్ఐ గోపాలకృష్ణ, బిఎల్‌వోలు పాల్గొన్నారు.

# అభివృద్ధికి ఆకర్షితులై టిఆర్ఎస్‌లో వలసలు: నకిరేకల్ ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య



*రామన్నపేట, నవంబరు27 ప్రభాతవార్త*

టిఆర్ఎస్ ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధికి ప్రతిపక్ష పార్టిలకు చెందిన నాయకులు,కార్యకర్తలు ఆకర్షితులై టిఆర్ఎస్‌లో చేరేందుకు పెద్దఎత్తున ముందుకు వస్తున్నారని నకిరేకల్ ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య అన్నారు.ఆదివారం మండలంలోని సూరారం గ్రామంలోని 50 కుటుంబాలు, వివిధ పార్టిలకు చెందిన కార్యకర్తలు ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య సమక్షంలో టిఆర్ఎస్‌లో చేరారు. చేరిన వారికి ఆయన గులాబి కండువాలు కప్పి ఆహ్వానించారు.ఈ సందర్బంగా గ్రామ సర్పంచ్ పోలేబోయిన అండాలు నరసింహ అద్యక్షతన ఏర్పాటుచేసిన సమావేశంలో ఎమ్మెల్యే పాల్గోని మాట్లాడారు.కెసిఆర్ అన్ని వర్గాల అభివృద్దికి నిరంతరం కృషి చేస్తున్నారని అన్నారు. ఎనిమిదిన్నర ఏండ్ల పాలనలో జరుగుతున్న అభివృద్ధి కార్యక్రమాలు ఏ నాయకునికి సంభందం లేకుండా సంక్షేమ కార్యక్రమాలు లబ్ధిదారులకు అందిస్తున్న ఘనత కేసిఆర్‌కే దక్కు తుందన్నారు. రైతు సంక్షేమానికి అనేక ప్రోత్సా హకాలు అందిస్తున్నారని తెలిపారు. దళారి వ్యవస్తలను రూపుమాపిన నేరుగా రైతులకే అబ్ది చేకూరే విధంగా ధాన్యం బిల్లులు రైతుల ఖాతాలో జయ చేస్తున్నరని అన్నారు.అంబేద్కర్ కలలుగన్న సమాజం కోసం అనేక మంది పేదవిద్యార్దులకు విదేశాల్లో చదువుల నిమిత్తం ప్రతి ఏటా 33వేల కోట్లు ఖర్చు చేస్తుందని తెలిపారు.గ్రామానికి నీతి నిజాయితీతో పనిచేశానని అంతే నీతి నిజాయితీలతో టిఆర్ఎస్ పార్టికి ఓటు వేయాలని ప్రజలను కోరారు. గ్రామాన్ని పార్టిలకు అతీతంగా అభివృద్దిలో భాగస్వాములు కావాలని కోరారు.ఈ కార్యక్రమంలో ఎంపిపి కన్నెబోయిన జ్యోతిబలరాం, టిఆర్ఎస్ మండల అద్యక్షులు మందడి ఉదయ్‌రెడ్డి ,పిఎసిఎస్ చైర్మన్ నంద్యాల బిక్షం రెడ్డి, మార్కెట్ కమిటి వైస్ చైర్మన్ కంభంపాటి శ్రీనివాస్, గ్రామ సర్పంచ్ పోలెబోయిన అండాలు నరసింహ, ఎంఎంటిసి దోమల సతీష్, నాయకులు తిమ్మాపురం మహేందర్‌రెడ్డి, పున్న జగన్, గుత్తా నర్సిరెడ్డి, పోషబోయిన మల్లేష్, బొక్కా మాదవ రెడ్డి, పురుషోత్తం రెడ్డి,ఆవుల శ్రీదర్ పాల్గొన్నారు.

# రాజపేట కాంగ్రెస్ పార్టీకి కంచు కోట



*రాజాపేట, నవంబర్ 27 ప్రభాతవార్త*

రాజపేట మండల కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ ముఖ్య కార్యకర్తల విస్తృత స్థాయి సమావేశం శనివారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మండలంలోని అన్ని గ్రామల గ్రామ శాఖ అధ్యక్షులు,మండల ప్రజా ప్రతినిధులు,మండల జిల్లా నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున్న పాల్గొన్నారు. ఈ సందర్భంగా టీపీసీసీ మేంబర్–ఆలేరు నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంఛార్జి బీర్ల అయిలయ్య మాట్లాడుతూ. రాజపేట మండలంలో పార్టీ బలోపేతానికి కృషి చేయాలని,ఏ కార్యకర్తకు,ప్రజలకు ఎక్కడ ఎవ్వరికీ ఏ సమస్య వచ్చిన నేను ముందుటనని తెలిపారు గ్రామాల్లో ప్రతి ఒక్కరు కేసీఆర్ ప్రబుత్వం పై వ్యతిరేకంగా ఉన్నారని మళ్ళీ కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తేనే అభివృద్ధి జరుగుతుందని అన్నారు..గ్రామ శాఖ అధ్యక్షులు అందరూ ఒక శక్తిలగా మారి కాంగ్రెస్ పార్టీ ని అధికారంలోకి తెచ్చు కోవాలని తెలిపారు. కేటీఆర్ వద్దకు నిధుల కోసం వెళ్ళి మోసపోయిన యాదగిరి గుట్ట కౌన్సిలర్లు,ఎంపిటిసిలు సమావేశంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నిధులు ఇస్తామని చెప్పి ఫోన్లు ఆఫ్ చేసి లాక్కొని పార్టీ లోకి చేరాలని చెప్పి మాకు ఇష్టం లేకుండానే కండువా కప్పారని తెలిపారు.... మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు నమిల మహేందర్ గౌడ్ అధ్యక్షతన ఈ కార్యక్రమం జరిగింది. రైతు విభాగం రాష్ట్ర కార్యదర్శి బుడిగే పెంటయ్య గౌడ్, మనోహర్ రెడ్డి ,యాదగిరిగుట్ట ఎంపీపీ శ్రీశైలం, యాదగిరిగుట్ట మండల పార్టీ అధ్యక్షులు కానుగు బాలరాజు, కౌన్సిలర్లు ముక్కెర్ల మల్లేశం, ప్రభాకర్, హరీష్, ఎర్రోళ్ల బాబు ,మాజీ ప్రజాప్రతినిధుల ఫోరం అధ్యక్షులు బొంగోని ఉప్పలయ్య, చెడదీపు అంబాబాయి, మేడిశెట్టి సురేందర్, నరేష్ ,యాదగిరి, పద్మ ,అంజిరెడ్డి ,ఆరే యాదగిరి, బసవరాజు ,సుధాకర్ ,రాంజీ ,ఐరెని నవీన్, సురేందర్ రెడ్డి తదితరులున్నారు.

# మత్సకారుల పొట్ట మీద కొడుతున్న కాంట్రాక్టర్లు

**ముదిరాజుల సామాజిక వర్గానికి అన్యాయంనాణ్యతలేని చేప పిల్లలు పంపిణీ**

**మత్స్యశాఖ అధికారులను కాంట్రాక్టర్లను నిలదీస్తున్న ముదిరాజ్ సొసైటీ చైర్మన్ కరుణాకర్**



*ఆత్మకూర్ ఎస్, నవంబర్ 27, ప్రభాతవార్త*

ముదిరాజ్ సామాజిక వర్గానికి చెందిన మత్స్యకారులు వారి కుటుంబాలు అభివృద్ధి చెందాలని ఆలోచనతో ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర రావు ప్రబుత్వం చేపట్టిన ఉచిత చేప పిల్లల పంపిణీ ఈ పథకానికి విధివిధానాలు ఏర్పాటు చేసి ప్రతి సొసైటీ చెరువులు, కుంటలలో లక్షకుపై చిలుకు చేప పిల్లలు వదిలితే అవి సకాలంలో ఎదిగి పంట చేతికొస్తే మత్సకారుల ఆదాయం పెరిగి వారి జీవితాలు బాగుపడతాయని ఉద్దేశంతో ఈ కార్యక్రమాన్ని ప్రారంభించారు. కానీ వాస్తవాన్ని చూసినట్లయితే క్షేత్రస్థాయిలో టెండర్లో పేర్కొన్నబడినట్టి సంఖ్యను పోయట్లేదని లక్షకుపై చిలుకు చేప పిల్లలు పోయవలసిన దగ్గర కేవలం ఐదు లేదా పదివేల పిల్లలను మాత్రమే గత కొన్ని ఎళ్లుగా పోయడం జరుగుతుందని ఇంత తక్కువ పోస్తున్నారేంటని మత్స్యశాఖ సొసైటీ చైర్మన్ కరుణాకర్ అధికారులను ప్రశ్నిస్తే చాప పిల్లల కొరత ఉందని మరో వారం రోజులలో ఇంకొక డీసీఎం వస్తుందని కుంటి చాకులు చెప్పి బయటపడుతున్నారని మండల పరిధిలోని వివిధ గ్రామాల ముదిరాజులు ఆదివారం వివిధ గ్రామాలకు పంపిణీ కార్య క్రమం సందర్భంగా మండల పరిషత్ కార్యాలయానికి వచ్చి చేప పిల్లలు పంపిణీని బహిష్కరిస్తూ నిరసన వ్యక్తం చేశారు. ఈ సంద ర్భంగా 50 లక్షల పై చిలుకు జనాభా ఉన్న ముదిరాజ్ సామా జిక వర్గానికి గత కొంతకాలంగా జరుగుతున్న అన్యాయం గురించి సొసైటీ నాయకుని ఆధ్వర్యంలో వివిధ గ్రామాల చెరువుల సొసైటీ అధ్యక్షులు ముదిరాజ్ నాయకులు మత్స్యశాఖ అధికారులను కాంట్రాక్టర్లను నిలదీశారు. ఈ కార్యక్రమం లో ముదిరాజ్ నాయకులు చెక్కుల వీరభద్రయ్య ఎల్లయ్య శ్రీను వెంకటేశ్వర్లు మల్లయ్య, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# అత్యంత భట్టి శ్రద్ధలతో ఘనంగా అయ్యప్ప స్వామి పడిపూజ మహోత్సవం



*రాజపేట, నవంబర్ 27 ప్రభాతవార్త*

రాజాపేట మండలం రఘునాథపురం గ్రామానికి చెందిన అయ్యప్ప మాల ధారణ భక్తుడు బిజ్జాల నరేష్ తన స్వగృహము మూసాపేటలో అయ్యప్ప పడిపూజ మహోత్సవాన్ని అత్యంత భర్తీశ్రద్ధలతో ఘనంగా నిర్వహించారు .ఈ సందర్భంగా ఆయన మొదటగా గణపతి పూజ అనంతరం అభిషేకాలు అష్టోత్తర పూజలు నిర్వహించి అనంతరం భజనలు సంకీర్తనలు నిర్వహించారు. సుమారు 200 అయ్యప్ప మాల ధారణ భక్తులు ఈ పూజలో పాల్గొన్నారు. ఇతర భక్తులు మరో 200 మంది పాల్గొని పూజను తిలకించి జన్మ ధన్యులు గా భావించారు. తన తండ్రి గురువు అయిన బిజ్జాల భాస్కర్ జ్ఞాప కార్థం బిజ్జాల నరేష్ గురుస్వాములకు, 18 సంవత్సరాలు మాలా ధారణ చేసిన వారికి ప్రత్యేక శాలువా, జ్ఞాపికతో సత్కరించారు. కార్యక్రమంలో పాల్గొన్న ప్రతి అయ్యప్ప భక్తునికి చేనేత శాలువను అందించి సత్కరించారు. అనంతరం తీర్థప్రసాద వితరణ అన్నదాన కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ పూజ సందర్భంగా ప్రాంతమంతా అయ్యప్ప నామస్మరణతో మార్మోగింది. ఈ కార్యక్రమంలో మూసాపేట వాసులు బంధువులు కుటుంబ సభ్యులు ఆప్తులు పాల్గొన్నారు.

# పలు కుటుంబాలకు ఆర్థిక సహాయం అందజేత

**ఆరాధ్య ఫౌండేషన్ చైర్మన్ తాడోజు వాణి శ్రీకాంత్**

*నూతనకల్, నవంబర్ 27, ప్రభాతవార్త*



నిరుపేద కుటుంబానికి చెంది అనారోగ్యంతో బాధపడుతున్న అరు కుటుంబ సభ్యులకు తెలంగాణ ఉద్యమకారులు ఆరాధ్య ఫౌండేషన్ ఛైర్మన్ తాడోజు వాణి శ్రీకాంత్‌రాజ్‌లు ఆర్థిక సహాయాన్ని అందజేశారు. ఆదివారం మండల కేంద్రం కొమ్ము రాములమ్మకు ఐదు వేయ్యిలు, నకరికంటి వెంకన్నకు పదివెయ్యిలు ఎడవెల్లి గ్రామానికి చెందిన ఎద్దెల ఎల్లమ్మకు ఐదు వేయిలు బొజ్జ నాగమ్మకు ఐదు వెయ్యిలు మిర్యాల గ్రామానికి చెందిన ఎరుగు ఎల్లమ్మకు 5000 లింగంపల్లి గ్రామానికి చెందిన పి రాములు కుమారునికి 5000 చొప్పున ఆర్థిక సహాయాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో ఇమ్మారెడ్డి రాజ బహుదూర్ రెడ్డి తన్నీరు మహేష్ ఇరుగు కృష్ణ కిరణ్ గంగయ్య ఉపేందర్ గ్రామస్తులు ఆరాధ్య ఫౌండేషన్ సభ్యులు పాల్గొన్నారు.

# జిల్లా స్థాయి అథ్లెటిక్స్‌లో ఆత్మకూరు (ఎస్)విద్యార్థిని అనూష

*ఆత్మకూరు ఎస్, నవంబర్ 27, ప్రభాతవార్త*



తెలంగాణ రాష్ట్ర స్థాయి సబ్ జూనియర్స్ అథ్లెటిక్స్ 100 మీటర్ల పరుగు పందెంలో ఆత్మకూరు మండలానికి చెందిన మేడి అనూష ప్రథమ స్థానంలో ఎంపికయింది. ఆదివారం జిల్లా కేంద్రంలో జరిగిన సబ్ జూనియర్ అండర్ 14 బాలికల అథ్లెటిక్ ఛాంపియన్షిప్ లో 100 మీటర్ల పరుగు పందెంలో అనుష విజయం సాధించింది. ఆత్మకూరు మండల కేంద్రానికి చెందిన మేడి నాగయ్య కుమార్తె అనూష హైదరాబాద్ స్పోర్ట్స్ స్కూల్ లో 9వ తరగతి చదువుతుంది. జిల్లా స్థాయి లో ఎంపికైన అనూష డిసెంబర్ 5,6తేదీలలో హైదరాబాద్ జీఎంసీ బాలయోగి గచ్చిబౌలి స్టేడియంలో 8వ తెలంగాణ రాష్ట్ర స్థాయి సబ్ జూనియర్ అథ్లెటిక్ ఛాంపియన్షిప్ లో పాల్గొననున్నది. అనూష ఎంపిక పట్ల పలువురు అభినదించారు.

# కాంగ్రెస్ పార్టీ నుండి సర్పంచ్ సస్పెండ్

*తుంగతుర్తి, నవంబర్ 27, ప్రభాతవార్త*

మండల పరిధిలోని సంఘం గ్రామ సర్పంచ్ ఏసమల్ల సుశీల సామేలును పార్టీ నుండి సస్పెండ్ చేస్తున్నట్లు కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు దింగరి గోవర్ధన్ తెలిపారు. ఆదివారం విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ నుండి సర్పంచిగా గెలిచి పార్టీ వ్యతిరేక కార్యక్రమాలకు పాల్పడు తున్నందున గ్రామ సర్పంచ్ ఏశమల్ల సుశీల సామిల్ తోపాటు వారి కుమారుడు సృజన్ కూడా పార్టీ నుండి సస్పెండ్ చేస్తున్నట్లు తెలిపారు. ఈ సమావేశంలో కాంగ్రెస్ మండల పార్టీ ఉపాధ్యక్షులు మారగాని వెంకటయ్య. గ్రామ పార్టీ అధ్యక్షుడు గౌతమ్ రెడ్డి. ఉప సర్పంచ్ జటంగి అనిత లింగయ్య. గ్రామ వార్డు మెంబర్లు వెంకట్ రెడ్డి. నరేష్. బిక్షం రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# స్వరాజ్య స్థాపనే లక్ష్యంగా ముందుకు సాగాలి

*చెన్నారావుపేట, నవంబర్ 27, ప్రభాతవార్త*

సబ్బండ కులాలు ఏకమై స్వరాజ్యాన్ని స్థాపించుకోవాలని డీఎస్‌పి రాష్ట్ర అధ్యక్షులు డా.విశారదన్‌మహారజ్ అన్నారు. ఆదివారం మండలంలోని అమీనాబాద్, రాజీవ్‌నగర్, చెన్నారావుపేట మండల కేంద్రానికి చేరుకున్న పదివేల కిలో మీటర్ల స్వరాజ్య పాదయాత్ర సందర్భంగా డిఎస్‌పి జెండా దిమ్మె, శిలఫలకాన్ని ఆవిష్కరించి మాట్లాడారు. ఈ దేశ అగ్రక కులాల నాయకులు సబ్బండ కులాలైన బీసీ, ఎస్సీ, ఎస్టీలకు ఓటు వద్దన్నారు. అంబేద్కర్ వారితో వాధించి ఒడించి ఓటు హక్కును తీసుకొచ్చారని అన్నారు. అణగారిన అట్టడుగు వర్గాలు రాజ్యం తెచ్చుకోమని ఓటు ఖడ్గాన్ని ఇచ్చాడన్నారు. ఓటు సారాకి మాంసానికి డబ్బుకి అమ్ముకొని బానిసలు కావద్దని మన ఓటును మన వర్గాలకే వేసుకొని మన ప్రభుత్వాన్ని సాధించి పరిపాలకులమవుదామని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో డీఎప్పి రాష్ట్ర కార్యదర్శి రమేష్, లక్ష్మణ్, కృష్ణనాయక్, తాళ్ల అజయ్, జిల్లా అధ్యక్షుడు సుమన్, పద్మశాలి సంఘం నాయకులు సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

## చౌటుప్పల్ మున్సిపాలిటీని అన్ని రంగాల్లో అభివృద్ధి చేస్తాం : ఎమ్మెల్యే కూసుకుంట్ల

చౌటుప్పల్, నవంబర్ 27 (ప్రభాతవార్త)
చౌటుప్పల్ మున్సిపాలిటీని అన్ని రంగాల్లో అభివృద్ధి చేసుకుందామని మునుగోడు ఎమ్మెల్యే కూసుకుంట్ల ప్రభాకర్‌రెడ్డి అన్నారు. చౌటుప్పల్ మున్సిపాలిటీలోని జయశ్రీ గార్డెన్స్‌లో మున్సిపల్ అభివృద్ధి కమిటీల సమావేశం మున్సిపల్ చైర్మన్ వెన్‌రెడ్డి రాజు అధ్యక్షతన ఆదివారం నిర్వహించారు. ఈ సందర్భంగా మున్సిపాలిటీలో వార్డుల వారిగా పేరుకపోయిన సమస్యలు, అభివృద్ధిపై మున్సిపల్ వార్డు కౌన్సిలర్లు, అభివృద్ధి కమిటీ సభ్యులతో కలిసి చర్చించారు. స్థానిక కౌన్సిలర్లు మున్సిపాలిటీలో ఉన్న ప్రధాన సమ్యలు వివరించారు. చెరువు అలుగు పోసిన సమయంలో వచ్చే వరదల నుంచి కాలువ ద్వారా చౌటుప్పల్‌కు శాశ్వత పరిష్కారం చూపాలని, కొత్తగా ఏర్పడిన మున్సిపాలిటీలో హైదరాబాద్‌లో ఉన్న కన్నా ఇంటి పన్నులు ఎక్కువ వేస్తున్నారని, దానితో సామాన్య ప్రజలు ఇబ్బంది పడుతున్నారని ఎమ్మెల్యే దృష్టికి తీసుకెళ్లారు. కాలనీల్లో చేపట్టాల్సిన అభివృద్ధి పనులపై వినతిపత్రాలు అందజేశారు. ఈ సదంర్భంగా ఎమ్మెల్యే ప్రభాకర్‌రెడ్డి మాట్లాడుతూ మునుగోడు ఉప ఎన్నికల్లో ఇచ్చిన హామీల ప్రకారం మునుగోడును అన్ని విధాలుగా అభివృద్ధి చేయడానికి సిఎం కేసిఆర్, ఐటి శాఖా మంత్రి కేటిఆర్‌ల సహకారంతో, జిల్లా మంత్రి జగదీశ్‌రెడ్డి నాయకత్వంలో నిరంతరం అభివృద్ధి చేయడం కోసం పాటుపడతామన్నారు. చౌటుప్పల్ మున్సిపాలిటీ అభివృద్ధికి ప్రణాళికలు వేసుకుని ముందుగా ప్రధాన సమస్యలను గుర్తించి వాటి పరిష్కారం కోసం పాటుపడదాలన్నారు. చెరువు అలుగునీరు పోయే కాలువ, సర్వీసు రోడ్డు పనులను జిఎంఆర్‌తో మాట్లాడి పరిష్కరించడం జరుగుతుందన్నారు. జాతీయ రహదారి నుంచి సంగెం వరకు చిన్నకొండూరు రోడ్డును విస్తరించజేయడం కోసం మంత్రి సహకారంతో నిధులు మంజూరు చేయిస్తామన్నారు. అనంతరం ఎమ్మెల్యే ప్రభాకర్‌రెడ్డిని మున్సిపాలిటీ పాలకవర్గం, పట్టణ ప్రముఖులు ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ బత్తుల శ్రీశైలంగౌడ్, కమిషనర్ కోమటిరెడ్డి నర్సింహారెడ్డి, మార్కెట్ చైర్మన్ బొడ్డు శ్రీనివాస్‌రెడ్డి, సింగిల్‌విండో చైర్మన్ చింతల దామోదర్‌రెడ్డి, కౌన్సిలర్లు కొరగోని లింగస్వామి, బత్తుల రాజ్యలక్ష్మీ స్వామి, బాబా షరీఫ్, అంతటి విజయలక్ష్మీ బాలరాజు, బొడిగె అరుణ బాలక్రిష్ణగౌడ్, తాడూరి శిరీష పరమేష్, సుల్తాన్ రాజు, దండ హిమబిందు, గోపగోని లక్ష్మణ్, పోలోజు వనజ, కాసర్ల మంజుల, సందగళ్ల విజయ, ఉబ్బు వరమ్మ, కొయ్యడ సైదులుగౌడ్, పోలోజు శ్రీధర్ బాబు, కాంంశెట్టి శైలజ భాస్కర్‌గుప్తా, బందమీది మల్లేశం, ఆలె నాగరాజు వార్డు అభివృద్ధి కమిటీ ప్రతినిధులు, కాలనీ వాసులు తదితరులున్నారు.



## అయ్యప్ప భక్తులకు అన్నదానం



చౌటుప్పల్, నవంబర్ 27 (ప్రభాతవార్త)
శ్రీశ్రీశ్రీ సత్యదేవ సహిత అయ్యప్ప స్వామి దేవాలయంలో నిత్య అన్నదాన కార్యక్రమంలో భాగంగా ఆదివారం ఎంఎస్‌వి ప్రసాద్ గురుస్వామి జన్మదినం, డా॥సత్యప్రసాద్, డా॥అనితల దంపతులు వారి తల్లి స్వరూపారాణి అయ్యప్ప భక్తులకు అన్నదాన కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. అయ్యప్ప భక్తులకు తమవంతు సహాయ సహకారాలు అందిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో ఆలయ చైర్మన్ బొబ్బిళ్ల మురళి గురుస్వామి, తూర్పాటి శంకర్, కాంశెట్టి భాస్కర్‌గుప్తా, చింతల సాయిలు, పాశం రాంనర్సింహారెడ్డి, తాడూరి పరమేష్, ముత్యాల ప్రభాకర్‌రెడ్డి, బోరెం రాజశేఖర్‌రెడ్డి, వెంకట్‌రెడ్డి, మలిగె శ్రీను, జెల్లా మురళి, సామ్రాట్, బొడ్డు రాజేందర్‌రెడ్డి, సుక్క సుదర్శన్, చింతల సుధాకర్‌రెడ్డి, డా॥అనిల్, గంట నాగరాజు, ఉప్పు ఆంజనేయులు, జంగమ్, పాండు, శివ, అనిల్, దేగేశ్వర్‌రావు, సుదీర్‌కుమార్ తదిరులున్నారు.

## మహాసభకు తరలిన నాయకులు

చిట్యాల, నవంబర్ 27 (ప్రభాతవార్త)
నల్లగొండ జిల్లా కేంద్రంలో జరుగుతున్న రైతు సంఘం బహిరంగ సభకు మండలం నుండి బయలుదేరిన రైతు సంఘం ప్రతినిధులకు సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు జిట్ట నగేష్ జెండా ఊపి ర్యాలీ ప్రారంభించారు. ఆదివారం పట్టణ కేంద్రంతో పాటు మండలంలోని వివిధ గ్రామాల్లోని రైతులు బహిరంగసభకు పెద్ద ఎత్తున తరలివెళ్లారు. నగేష్ మాట్లాడుతూ జిల్లా కేంద్రంలో జరిపే రైతు సంఘం రాష్ట్ర మహాసభల్లో రైతాంగ సమస్యలపై చర్చించి భవిష్యత్ కర్తవ్యాలను రూపొందించే అవకాశం ఉందన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా కమిటీ సభ్యురాలు జిట్ట సరోజ, మండల నాయకులు నారబోయిన శ్రీనివాసులు, రైతు సంఘం రాష్ట్ర కమిటీ సభ్యులు ఐతరాజు నర్సింహ, వివిధ ప్రజా సంఘాల నాయకులు గుడిసె లక్ష్మి, నారాయణ, అక్కనపల్లి నాగయ్య, బొబ్బిలి సుధాకర్‌రెడ్డి, అవిశెట్టి నర్సింహ, జిట్ట స్వామి, మేడి సుగుణమ్మ, కందుల అనిత, రమాదేవి తదితరులు పాల్గొన్నారు.



## మున్సిపాలిటీలో బూతుల వారీగా ఓటర్ లిస్టు సవరణ చేయాలి



చౌటుప్పల్, నవంబర్ 27 (ప్రభాతవార్త)
చౌటుప్పల్ మున్సిపాలిటీలోని 20 వార్డుల్లో వార్డుల్లో బూతుల వారిగా ఓటర్ లిస్టు సవరణ చేయాలని కోరుతూ ఆదివారం చౌటుప్పల్ మున్సిపల్ టిఆర్ఎస్ అధ్యక్ష, కార్యదర్శులు ముత్యాల ప్రభాకర్‌రెడ్డి, గుండెబోయిన వెంకటేశం యాదవ్‌లు డిప్యూటీ తహశీల్దార్ ఇబ్రహీంకు వినతిపత్రం అందజేశారు.

## మృతుని కుటుంబాన్ని పరామర్శిస్తున్న గుత్తా

చిట్యాల రూరల్, నవంబర్ 27 (ప్రభాతవార్త)
మండలంలోని ఉరుమడ్ల గ్రామానికి చెందిన వేముల ముత్తయ్య ఇటీవల అనారోగ్యంతో మృతి చెందాడు. ఆదివారం తెలంగాణ శాసనమండలి చైర్మన్ గుత్తా సుఖేందర్‌రెడ్డి మృతుని కుటుంబ సభ్యులను పరామర్శించి సానుభూతి, సంతాపాన్ని తెలిపారు. అనంతరం గుత్తా వెంకట్‌రెడ్డి మెమోరియల్ ట్రస్టు ఆధ్వర్యంలో సమకూర్చిన రూ. 10 వేల నగదును అతని కుటుంబ సభ్యులకు ఆర్థిక సహాయంగా పలువురు అందజేశారు. ఆయన వెంట ఆర్యవైశ్య సంఘం జిల్లా అధ్యక్షుడు వనమా వెంకటేశ్వర్లు, మాజీ ఎంపిటిసి పోలగోని స్వామి, టిఆర్ఎస్ గ్రామశాఖ అధ్యక్షుడు ఉయ్యాల నాగరాజుగౌడ్, వార్డు సభ్యులు దోటి భిక్షం, ట్రస్టు సభ్యులు మర్రి రమేష్, ఉయ్యాల నరేష్, అంతటి వెంకన్న, వేముల లింగయ్య, జనపాల శ్రీనివాస్, రూపని ఎల్లయ్య, జాల గోపాల్ తదితరులు పాల్గొన్నారు.



## యంత్రాలతో గడ్డి మోపుల తయారీ

### గడ్డి మోపు తయారీకి రూ. 30 చెల్లింపు

నడిగూడెం, నవంబర్ 27 (ప్రభాతవార్త)
గడ్డి మోపుల తయారీలో కూడా యంత్రాలను వినియోగిస్తుండడంతో రైతులకు వ్యవసాయ పనులు సులభతరంగా తయారైంది. ఒకప్పుడు వరి కోతలు కోయగానే గడ్డి మోపులను వ్యవసాయ కూలీలతో కట్టించేవారు. ప్రస్తుతం కూలీలతో సంబంధం లేకుండానే రైతులు యంత్రాలతో గడ్డి మోపులను కట్టించి తరలిస్తున్నారు. తక్కువ సమయంలో ఎక్కువ గడ్డి మోపులు తయారు చేసుకునే అవకాశం కలగడంతో పాటు తక్కువ ఖర్చు అవుతుందని రైతులు పేర్కొంటున్నారు. గ్రామాల్లో రైతులు ఈ పద్ధతికే ప్రాధాన్యత ఇస్తున్నారు. ఒక్కొక్క మోపు తయారు చేస్తే రూ. 30 చెల్లిస్తున్నట్లు పేర్కొన్నారు. వ్యవసాయ కూలీలతో ఒక్క గడ్డి మోపును తయారు చేస్తే రూ. 35-40 వరకు చెల్లించాల్సి వస్తుందని, ఎక్కువ సమయం పడుతుందని రైతులు అంటున్నారు. కూలీలు కూడా గ్రామాల్లో పూర్తి స్థాయిలో అందుబాటులో లేకపోవడంతో జాప్యం జరుగుతుందనే ఉద్దేశ్యంతో రైతులు యంత్రాలను ఉపయోగిస్తున్నారు. ఇదిలా ఉండగా పశువులకు గడ్డి అవసరమైన నేపథ్యంలో గడ్డి మోపులను వాములుగా పెట్టి ముందుగా జాగ్రత్త పడుతున్నారు. బయట గడ్డి మోపును కొనుగోలు చేయాలంటే రూ. 100 వరకు చెల్లించాల్సి ఉంటుంది. ఈ క్రమంలో రైతులు గడ్డిని వృధా చేయకుండా తగిన జాగ్రత్తలు తీసుకుంటున్నారు. యంత్రాలతో గడ్డి మోపులను త్వరితగతిన తయారు చేసే అవకాశం ఉన్నందున సబ్సిడీపై యంత్రాలను ఇచ్చే విధంగా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని పలువురు రైతులు కోరుతున్నారు. గడ్డి తయారు చేసే యంత్రం ఖరీదు ప్రస్తుతం సుమారు రూ. 3.50 లక్షల వరకు ఉంది. దీంతో పూర్తి పైకం చెల్లించి యంత్రాలు కొనుగోలు చేసుకోవాలంటే రైతులకు భారంగా పరిణమించింది. 50 శాతం సబ్సిడీ ఇస్తే కొంత మేరకు భారం తగ్గుతుందని రైతులు అంటున్నారు. ఏది ఏమైనప్పటికీ వ్యవసాయ రంగంలో రోజు రోజుకు యంత్రాల వినియోగం పెరుగుతుంది.





## వైఎస్ఆర్ తెలంగాణ పార్టీ నాయకుల సంబరాలు



తిరుమలగిరి సాగర్, నవంబరు 27, (ప్రభాతవార్త)
వైఎస్ఆర్ తెలంగాణ పార్టీ నాయకులు సంబరాలు జరుపుకున్నారు. ఆదివారం నాగార్జునసాగర్ వైఎస్ఆర్ తెలంగాణ పార్టీ ఇన్‌చార్జి రమావత్ స్వామినాయక్ ఆధ్వర్యంలో వైఎస్ షర్మిల ప్రజాప్రస్థానం పాదయాత్ర 3,500 కిలో మీటర్లు పూర్తి చేసుకున్న సందర్భంగా కేక్‌కట్ చేసి బాణాసంచాకాల్చి సంబరాలు జరుపుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వైఎస్ రాజశేఖర్‌రెడ్డి అభిమానులు, షర్మిల అక్క అభిమానులు వైఎస్ఆర్ తెలంగాణ పార్టీ కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొని కార్యక్రమాన్ని జయప్రదం చేసినట్లు తెలిపారు. కార్యక్రమంలో తిరుమలగిరి సాగర్ మండల పార్టీ అధ్యక్షుడు బాణావత్ రంగానాయక్, యూత్ అధ్యక్షులు హనుమానాయక్, రమావత్ పాండు, కుర్ర సురేష్, చిన్నముని, లాలు, రాంసింగ్, ముని, హనుమంతు, రాగ్యా, చారి తదితరులు ఉన్నారు.

# క్రీడల అభివృద్ధికి తెలంగాణ ప్రభుత్వం పెద్దపీట



*కోదాడ రూరల్, ప్రభాతవార్త*

తెలంగాణ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత క్రీడలకు పెద్దపీట వేసిందని ఎమ్మెల్యే బొల్లం మల్లయ్యయాదవ్ అన్నారు. ఆదివారం పట్టణంలో కోదాడ క్రికెట్ లీగ్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న క్రికెట్ టోర్నమెంట్‌ను ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ ప్రభుత్వం క్రీడల అభివృద్ధికి కృషి చేస్తుందన్నారు. ఇందులో భాగంగా ప్రతి మండలంలో క్రీడా మైదానాలు, జిల్లా, నియోజకవర్గ కేంద్రాల్లో మినీ స్టేడియాల ఏర్పాటుకు ప్రభుత్వం కృషి చేస్తుందన్నారు. ప్రతి జిల్లాకు ప్రతి క్రీడలకు అసోసియేషన్లను ఏర్పాటు చేసి క్రీడా శాఖ ద్వారా నిధులు మంజూరు చేస్తుందన్నారు. క్రికెట్‌లో రాణించి కోదాడకు పేరు ప్రఖ్యాతలు తేవాలన్నారు. క్రీడల సాధనకు వయస్సుతో సంబంధం లేదని ఆరోగ్యం, మానసిక ఉల్లాసం కోసం క్రీడలను ఆడాలన్నారు. ఈ కార్యక్రమంలో డిఎస్పీ వెంకటేశ్వరరెడ్డి, మున్సిపల్ కమీషనర్ మహేశ్వర్‌రెడ్డి, ఎంపిపి కవితారెడ్డి, వైస్ చైర్మన్ వెంపటి పద్మ మధుసూదన్, చందు నాగేశ్వరరావు, గుండెల సూరి, మేదర లలిత, కట్టెబోయిన జ్యోతి శ్రీనివాస్‌యాదవ్, సాధిక్, వంటిపులి రమా శ్రీనివాస్, ఖాజా, టిఆర్ఎస్ నాయకులు అంజన్‌గౌడ్, ప్రసాద్‌రెడ్డి, నవీన్‌రెడ్డి, ప్రతాప్‌రెడ్డి, ఉపేందర్‌గౌడ్, బత్తుల ఉపేందర్, వంశీ, నిర్వాహకులు లాజర్, రమేష్, భరత్, పెనుగంటి మహేష్ తదితరులు పాల్గొన్నారు. కాగా ఈ క్రీడల్లో పోలీస్ పోలీస్ జట్టు కూడా పాల్గొన్నది.

# న్యాయస్థానాల సాధన కోసం దశల వారీగా పోరాటం



*కోదాడ రూరల్, నవంబర్ 27 ప్రభాతవార్త*

సూర్యాపేట జిల్లాలోని కోదాడలో పెండింగ్‌లో ఉన్న న్యాయస్థానాల ఏర్పాటు, వాటి సంబంధమైన సమస్యల పరిష్కారం కోసం దశల వారీగా పోరాటాలు సాగించేందుకు కోదాడ బార్ అసోసియేషన్ తీర్మానించింది. ఆదివారం కోదాడ కోర్టులో బార్ అసోసియేషన్ అధ్యక్షుడు దేవబత్తిని నాగార్జునరావు అధ్యక్షతన జరిగిన సమావేశంలో ఈ మేరకు సభ్యులు తీర్మానం చేశారు. కోదాడ కోర్టు నూతన భవన నిర్మాణానికి అన్ని అనుమతులు వచ్చినప్పటికీ ప్రభుత్వం నిధులు మంజూరు చేయకపోవడంతో పలు ఇబ్బందులు ఎదుర్కొంటున్నామని వారు ఆవేదన వ్యక్తం చేశారు. సరైన భవనం లేక న్యాయాధికారులు, న్యాయవాదులు, కక్షిదారులు, కోర్టు సిబ్బంది అవస్థలు పడుతున్నారన్నారు. కోర్టు నిర్మాణానికి వెంటనే నిధులు మంజూరు చేయాలని డిమాండ్ చేశారు. కోదాడకు సబ్ కోర్టు మంజూరు చేసి సంవత్సరం గడిచినా నేటి వరకు ఆర్థిక అనుమతులు ఇవ్వకపోవడంతో కోర్టు ప్రారంభం కాలేదన్నారు. అంతేకాక గతంలో కోదాడ కోర్టు పరిధిలోని ఉన్న మేళ్లచెరువు, చింతలపాలెం మండలాలను హుజూర్‌నగర్ కోర్టు పరిధిలోకి మార్చారని, వాటిని తిరిగి కోదాడ కోర్టు పరిధిలోని మార్చాలని వారు ప్రభుత్వాన్ని కోరారు. అదే విధంగా సూర్యాపేటలోని జిల్లా అదనపు కోర్టు పరిధిలోని కోదాడకు సంబంధించిన కేసులను యధావిధిగా ఉంచాలని, వాటిని హుజూర్‌నగర్‌కు బదిలీ చేయవద్దని విజ్ఞప్తి చేశారు. పై డిమాండ్ల సాధన కోసం దశల వారీగా పోరాటాలు చేపట్టేందుకు నిర్ణయించారు. ఇందులో భాగంగా ప్రజాప్రతినిధులకు వినతిపత్రాలు ఇవ్వడంతో పాటు సదరు అంశాలను హైకోర్టు దృష్టికి తీసుకెళ్లేలా కార్యాచరణ రూపొందించారు. కోర్టుల ఏర్పాటుతో కకోదాడ ప్రాంత ప్రజలకు కూడా మేలు జరుగుతుందని, కక్షిదారులు తమ కేసుల పరిష్కారం కోసం సుదూర ప్రాంతానికి వెళ్లే భాద తప్పుతుందని వారు తెలిపారు. సదరు డిమాండ్ల సాధన కోసం చేసే పోరాటానికి ప్రజలు కూడా తమ మద్దతు తెలపాలని కోరారు. ఈ సమావేశంలో బార్ అసోసియేషన్ ఉపాధ్యక్షుడు షేక్ అబ్దుల్ రహీం, ప్రధాన కార్యదర్శి సిలివేరు వెంకటేశ్వర్లు, పలువురు కార్యవర్గ సభ్యులు, సీనియర్, జూనియర్ న్యాయవాదులు పాల్గొన్నారు.

## వ్యవసాయ కార్మిక సంఘు జిల్లా కార్యవర్గం ఎన్నిక

*నడిగూడెం, నవంబర్ 27 ప్రభాతవార్త*



మండల కేంద్రమైన నడిగూడెంలో జరిగిన జిల్లా వ్యవసాయ కార్మిక సంఘం ద్వితీయ మహాసభలో నూతన జిల్లా కార్యవర్గాన్ని ఎన్నుకున్నారు. ఆ సంఘం జిల్లా అధ్యక్షుడిగా ముల్కలపల్లి రాములు, ప్రధాన కార్యదర్శిగా మట్టిపల్లి సైదులును ఆదివారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లు ఆ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు జి. నాగయ్య తెలిపారు. 14 మంది ఆఫీస్ బేరర్లను నియమించినట్లు 17 మందితో జిల్లా కమిటీని ఎన్నిక చేసినట్లు పేర్కొన్నారు. నూతన అధ్యక్ష, కార్యదర్శులు రాములు, సైదులు మాట్లాడుతూ వ్యవసాయ కార్మికుల సమస్యల పరిష్కారానికై రాజీలేని పోరాటాలు చేస్తామన్నారు. కార్మికులు ఐక్యంగా ముందుకు రావాలన్నారు. పాలకులు వ్యవసాయ కార్మికులకు సమగ్ర చట్టం తీసుకువచ్చి వారి సంక్షేమానికి పాటుపడాలన్నారు. అన్ని గ్రామాల్లో కమిటీలను ఏర్పాటు చేసి సంఘ బలోపేతానికి కృషి చేస్తామన్నారు.

## ఉపాధి హామీ చట్టాన్ని పకడ్బందీగా అమలు చేయాలి

*నడిగూడెం, నవంబర్ 27 ప్రభాతవార్త*

మండల కేంద్రమైన నడిగూడెంలో జరిగిన జిల్లా వ్యవసాయ కార్మిక సంఘ ం రెండవ మహాసభలో పలు తీర్మానాలు చేశారు. ఉపాధి హామీ చట్టాన్ని పకడ్బందీగా అమలు చేయాలని, రోజు కూలీ రూ. 600లతో పాటు సంవత్సరానికి 200 రోజుల పనిదినాలు కల్పించాలని తీర్మానించారు. పూర్తి అయిన డబుల్ బెడ్‌రూమ్ ఇళ్లను వెంటనే ప్రారంభించాలన్నారు. అసంపూర్తిగా ఉన్న ఇళ్ల నిర్మాణాన్ని వెంటనే పూర్తిగావించాలన్నారు. కనీస వేతన చట్టాన్ని సవరించి కొత్త జీవోను విడుదల చేయాలన్నారు. పేదల ఆధీనంలో ఉన్న భూములను బలవంతంగా లాక్కోవడాన్ని విరమించుకోవాలన్నారు. పోడు భూముల సర్వే చేపట్టాలన్నారు. అర్హులైన వ్యవసాయ కార్మికులకు ఇళ్ల స్థలాలు మంజూరు చేయాలని ఉచిత విద్య, వైద్యం, ఉపాధి అవకాశాలు కల్పించాలని తీర్మానించారు. 50 సంవత్సరాలు నిండిన వ్యవసాయ కార్మికులందరికీ నెలకు రూ. 5 వేలు వేతనం ఇవ్వాలని తీర్మానించారు. ఈ కార్యక్రమంలో ఆ సంఘం నాయకులు పాల్గొన్నారు.

## పిడిఎస్ బియ్యం పట్టివేత

*అనంతగిరి, నవంబర్ 27 ప్రభాతవార్త*

అక్రమంగా తరలిస్తున్న మూడు కి ్వింటాళ్ల పిడిఎస్ బియ్యాన్ని పట్టుకున్నట్లు పోలీసులు తెలిపారు. తమ్మరబండపాలెం గ్రామానికి చెందిన షేక్ సికిందర్ ఆటోలో అనుమతి లేకుండా వెంకట్రాంపురం గ్రామ శివారు వాయిలసింగారం వైపు వెళ్లే రోడ్డు వద్ద వాహన తనిఖీల సందర్భంగా పట్టుకున్నట్లు తెలిపారు. నిందితుడిపై కేసు నమోదు చేసి బియ్యాన్ని స్వాధీనం చేసుకున్నట్లు తెలిపారు.

## పూర్వ విద్యార్థి సంఘ నాయకుల వన భోజనాలు



*మునగాల, నవంబర్ 27 ప్రభాతవార్త*

వనభోజనాలు అంటే కులాలు, మతాలకే కాదని అభ్యుదయ భావాలు కలిగిన పూర్వ విద్యార్థి సంఘం నాయకులు కలిసి వన భోజన కార్యక్రమాన్ని ఆదివారం ఆకుపాముల గ్రామశివారులోని తోటలో నిర్వహించారు. పూర్వ విద్యార్థి సంఘంలో పనిచేసిన వారు తమ కుటుంబ సభ్యులతో కలిసి వనభోజనాలకు వెళ్లారు. విద్యార్థి దశలో ఉన్నప్పుడు చేసిన ఉద్యమాలను గుర్తు చేసుకుంటూ కష్టసుఖాలను మిత్రులతో పంచుకుంటూ కార్యక్రమాన్ని నిర్వహించారు. మహనీయుల బాటలో నడిచిన గుర్తులను గుర్తు చేసుకుంటూ భవిష్యత్ తరాల్లో నేస్తం ఫోరం నుండి అనేక కార్యక్రమాలు చేపడతామని నేస్తం సోషల్ ఫోరం సభ్యులకు తెలిపారు. అనంతరం ఉడుం కృష్ణ కుమార్తె వెన్నెల ఎంబిబిఎస్ సీటు సాధించిన సందర్భంగా నేస్తం సోషల్ ఫోరం ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో నేస్తం సోషల్ ఫోరం కుటుంబ సభ్యులు ఉయ్యాల నర్సయ్య – సుజాత, గడ్డం లింగయ్య – కవిత, ఎల్పి రామయ్య – రాజేశ్వరి, లక్యా – రాణి, కృష్ణ – కరుణ, పల్లపు శ్రీనివాస్ – భువనేశ్వరి తదితరులు కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

## రాష్ట్ర మహాసభలను విజయవంతం చేయాలి



*కోదాడ టౌన్, నవంబర్ 27 ప్రభాతవార్త*

సమాచార హక్కు రక్షణ చట్టం 2005 నాలుగవ రాష్ట్ర మహాసభలను విజయవంతం చేయాలని ఆ సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చందమల్ల సుధాకర్ అన్నారు. ఆదివారం పట్టణంలోని పెరిక హాస్టల్‌లో జరిగిన సమావేశంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. చట్టం పట్ల పూర్తి అవగాహన కలిగి ఉండి ప్రజల్లోకి విస్తృత ప్రచారం కల్పించాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. డిసెంబర్ 18న కోదాడలో జరగబోవు నాలుగవ రాష్ట్ర మహాసభలకు రాష్ట్ర నలుమూలల నుండి ప్రతి ఒక్క ఆర్‌టిఐ కార్యకర్త హాజరై సమావేశాలను విజయవంతం చేసేందుకు కృషి చేయాలని పేర్కొన్నారు. ఈ సమావేశంలో ఆర్టీఐ సందేహాలను, సొసైటీ మేనిఫెస్టో అమలుకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ప్రవేశపెట్టి అభివృద్ధి సంక్షేమ పథకాలు ప్రజలోప్లకి తీసుకెళ్లే విధంగా చూడాల్సిన భాద్యత ప్రతి ఒక్క ఆర్‌టిఐ కార్యకర్తపై ఉందన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర సహాయ కార్యదర్శి నెమ్మాది వెంకటేశ్వర్లు, గౌరవ అధ్యక్షుడు వంగవీటి శ్రీనివాసరావు, జిల్లా అధ్యక్షుడు బత్తిని నాగేశ్వరరావు, జిల్లా ఆర్గనైజర్ గోవింద నవీన్, రాంబాబు, శేఖర్, శ్రీనివాస్, పరశురాం, మట్టయ్య, గోపాలకృష్ణ, గోపి, వెలిశాల శ్రీనివాస్, వివిధ మండలాల అధ్యక్ష, కార్యదర్శులు పాల్గొన్నారు.

## కిట్స్ విద్యార్థినిల క్షేత్ర పర్యటన



*కోదాడ టౌన్, నవంబర్ 27 ప్రభాతవార్త*

స్థానిక కిట్స్ మహిళా ఇంజనీరింగ్ కళాశాల విద్యార్థినిలు క్షేత్రస్థాయి పర్యటనలో భాగంగా హైద్రాబాద్‌లోని టీమ్ ఇంజనీర్ అడ్వాన్స్‌డ్ టెక్నాలజిస్ ఇండియా ప్రైవేట్ లిమిటెడ్ కంపెనీని సందర్శించినట్లు కళాశాల చైర్మన్ నీలా సత్యనారాయణ తెలిపారు. ఈ క్షేత్ర స్థాయి పర్యటనలో ఈసీఈ విభాగం విద్యార్థినిలు పాల్గొన్నారు. కంపెనీ మద్దతు అధికారి శ్రీనివాస్, శంకర్ విద్యార్థినిలకు డిఎస్ఎల్ మోడెమ్‌లు, ఈథర్‌నెట్, టిజిఎం, కన్వర్టర్లు, ఈథర్‌నేట్ ఓవర్ ఫైబర్, ఈథర్‌నేట్ ఆన్ డిఎస్ఎల్ అనేక ఇతర ఈథర్‌నేట్ యాక్సెస్ డివైజ్ మేనేజ్‌ల గురించి వివరించారు. ఈ కార్యక్రమంలో కళాశాల అకాడమిక్ అడ్వయిజర్ పోతుగంటి నాగేశ్వరరావు, డాక్టర్ సిహెచ్. నాగార్జునరావు, డాక్టర్ విజయ్‌కుమార్‌లు మాట్లాడుతూ ఈ క్షేత్ర స్థాయి పర్యటనలు విద్యార్థినిలకు ఎంతో ఉపయోగపడతాయన్నారు. ఈ పర్యటనలో అధ్యాపకులు సతీష్, రాము, లావణ్య పాల్గొన్నారు.

## రాష్ట్ర రైతు సంఘ సభకు తరలిన నాయకులు



*నడిగూడెం, నవంబర్ 27 ప్రభాతవార్త*

నల్లగొండ జిల్లా కేంద్రంలో ఆదివారం నిర్వహించిన రాష్ట్ర రైతు సంఘం బహిరంగ సభకు మండలం నుండి నాయకులు తరలివెళ్లారు. రైతు సంఘం జిల్లా సహాయ కార్యదర్శ బెల్లంకొండ సత్యనారాయణ, ఆ సంఘం నాయకుల ఆధ్వర్యంలో గ్రామంలో ర్యాలీ చేపట్టి సభకు తరలివెళ్లారు. రైతుల సమస్యల పరిష్కారానికి పాలకులు చర్యలు తీసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో కల్లుగీత కార్మిక సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బెల్లంకొండ వెంకటేశ్వర్లు, నాయకులు ఏనుగుల వీరాంజనేయులు, సుధాకర్‌రెడ్డి, బెల్లంకొండ హనుమయ్య, కాసాని కిషోర్, కేశగాని భద్రయ్య, ఎస్‌కె మస్తాన్, రేఖ తిరపయ్య, వెంకన్న, సంజీవరావు, పిచ్చయ్య తదితరులు పాల్గొన్నారు.

# రైతులకు న్యాయం చేయాలి

మేళ్ళచెరువు నవంబర్ 27 ప్రభాతవార్త



మండలకేంద్రమైన మేళ్ళచెరువులో ఆదివారం రైతుసంఘం ఆధ్వర్యంలో ఛలో నల్లగొండ రైతు సంఘ బహిరంగసభకు బయలుదేరుతున్న సందర్భంగా జరిగిన సభలో సంఘం నాయకులు వట్టెపు సైదులు, వెంకటరెడ్డి మాట్లా డుతూ రైతులకు అన్ని విధాలుగా న్యాయం చేయాలని డిమాండ్ చేశారు. కేంద్ర ప్రభుత్వం అనేక రైతు వ్యతిరేక విధానాలను అవలంబిస్తుందని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ సభలో అధిక సంఖ్యలో రైతు సంఘాల నాయకులు, రైతులు పాల్గొనా న్నరు.

# ఆర్థిక సహాయం అందజేత

నార్కట్‌పల్లి , 27 నవంబర్ ప్రభాతవార్త

అనారోగ్యంతో మృతి చెందిన మండలంలోని శాపల్లి గ్రామం ఒకటవ వార్డులో శ్రీపాద మధు అమ్మమ్మ అంతిమ సంస్కారాల ఖర్చుల నిమిత్తం ఆవార్డు సభ్యులు సిరిగిరెడ్డి వెంకట్ రెడ్డి వారి కుటుంబానికి 5000 వేల రూపా యల ఆర్థిక సహాయాన్ని అందజేశారు. ఆదివారం ఆమె మృతి పట్ల తమ సంతాపాన్ని తెలుపుతూ వారి కుటుంబాన్ని పరామర్శించి పూల మాలలు వేసి మృతురాలికి నివాళులు అర్పించారు. భగవంతుడు వారి కుటుంబానికి ధైర్యాన్ని కలిగించాలని ప్రార్థించారు.

# టెండర్ కమ్ బహిరంగ వేలం

నార్కట్‌పల్లి , 27 నవంబర్ ప్రభాతవార్త

ప్రసిద్ధ శైవక్షేత్రం చెర్వుగట్టు శ్రీశ్రీ పార్వతీ జడల రామలింగేశ్వర స్వామి దేవాలయంలో 20.01.2023 నుండి 19.01.2024 వరకు సంవత్సర కాలానికి వివిధ పనులకు గాను టెండర్ కం బహిరంగ వేలాన్ని ఈ నెల 30 వ తేదీన స్వామి వారి మహామండపంలో నిర్వహించనున్నట్లు ఆలయ కార్యనిర్వహణాధికారి ఎస్.నవీన్, దేవస్థాన అభివృద్ధి కమిటి చైర్మన్ మేకల అరుణా రాజిరెడ్డి ఒక ప్రకటనలో పేర్కొన్నారు. టెండర్లలో పాల్గొన దలచిన వారు ఈ నెల 28 నుండి 29 వరకు దేవాలయ కార్యాలయంలో సంప్రదించాలని , ఇతర వివరాలకు పని వేళలో నేరుగా కాని, చరవాణి 9100023701,9491000701 లలో కానీ సంప్రదించగలరని తెలిపారు.

# బాలల దినోత్సవ క్రీడాకార్యక్రమంలో పాల్గొనాలని ముత్తుకు ఆహ్వానం

చింతపల్లి నవంబర్ 27 ప్రభాతవార్త



బాలల దినోత్సవంను పురస్కరించుకొని తెలంగాణ స్టేట్ యూనియన్ ఆధ్వ ర్యంలో రంగారెడ్డి జిల్లా మాడ్గుల మండలం ఈనెల 28, 29, 30 తేదీలలో కబడ్డీ, ఖోఖో, వాలీబాల్ పోటీలను నిర్వహించడం జరుగుతుంది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా విచ్చేయాలని పగడాల కనకయ్య ఫౌండేషన్ చైర్మన్ పగడాల ముత్తును మాల్ వెంకటేశ్వర్‌నగర్‌లో ట్రస్ట్‌భవన్‌లో కలిసి ఆహ్వాన కమిటి సభ్యులు ఆహ్వానించారు. ఈ కార్య క్రమంలో టిఎస్‌యు మండల అధ్యక్షుడు ఏడ్పుల శివప్రసాద్, కొలుకులపల్లి శేఖర్, సిరసవాడ సురేష్, యాచారపు శ్రీనివాస్‌గౌడ్, జగదీష్‌గౌడ్, రాజు తదితరులు ఆహ్వానించారు.

# నిరుపేద విద్యార్థికి ఆర్థిక సహాయం

చింతపల్లి నవంబర్ 27 ప్రభాతవార్త

చింతపల్లి మండలపరిధిలోని తీదేడు గ్రామ పంచాయితీ పరిధిలో కొక్కిరాలతండ గ్రామానికి చెందిన నిరుపేద 9వ తరగతి విద్యార్థి ఎన్.కళ్యాణ్‌కు గతంలో జరిగిన రోడ్డు ప్రమాదంలో తండ్రి మృతి చెందారు. దీంతో ఆ నిరుపేద కుటుంబాన్ని తల్లి కూలీ పనులు వెళుతున్న ఆ విద్యార్థికి చదువు భారం కావడంతో విషయం తెలుసుకున్న శ్రీపగడాల కనకయ్య ఫౌండేషన్ చైర్మన్ పగడాల ముత్తు ఆదివారం తన కార్యాలయంలో రూ.10 వేలు ఆర్థిక సహాయం ఆ విద్యార్థికి చదువు నిమిత్తం అందజేశారు. ఈ సందర్భంగా సహాయం చేసిన చైర్మన్ ముత్తుకు కుటుంబ సభ్యులు కృతజ్ఞతలు తెలిపారు.

# జర్నలిస్టుల హామీల అమలుకు పోరాడుతా

- ఎంపి ఉత్తమ్
- జర్నలిస్టుల సమస్యలు ప్రభుత్వం దృష్టికి తీసుకు వెళతా
- ఎమ్మెల్యే శానంపూడి సైదిరెడ్డి

హుజూర్‌నగర్‌టౌన్ నవంబర్ 27 ప్రభాతవార్త





తెలంగాణ రాష్ట్రవ్యాప్తంగా జర్నలిస్టులకు ప్రభుత్వం ఇచ్చిన ఆరోగ్య, గృహాల హామీల అమలుకు వారితో కలిసి పోరాడుతానని నల్లగొండ పార్లమెంట్ సభ్యులు కెప్టెన్ నలమాద ఉత్తమ్ కుమార్‌రెడ్డి అన్నారు. ఆయన ఆదివారం హుజూర్ నగర్‌లోని కౌండిన్య ఫంక్షన్ హాల్‌లో నిర్వహించిన తెలంగాణ స్టేట్ వర్కింగ్ జర్నలిస్ట్ సూర్యాపేట జిల్లా ద్వితీయ మహాసభలో పాల్గొని ప్రసంగించారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల అణిచివేతతో నేడు పత్రికా స్వేచ్ఛ ప్రమాదంలో పడిందని పేర్కొనా న్నరు. జర్నలిస్టులు సమాజంలోని సమస్యలను వెలికి తీయాలన్నారు. హుజూర్‌నగర్ శాసనసభ్యులు శానంపూడి సైదిరెడ్డి మాట్లాడుతూ జర్నలిస్ట్‌ల సమస్యల పరిష్కారానికి ప్రభుత్వం కట్టుబడి ఉందన్నారు. జర్నలిస్ట్‌లకు ఆరోగ్య కార్డులు, ఇండ్ల స్థలాలు, ఇతర సంక్షేమ పథకాల అమలుకు కృషి చేస్తుందన్నారు. సమాజ చైతన్యానికి జర్నలిస్టులే నాంది అని పేర్కొనా న్నరు. ప్రభుత్వ సంక్షేమ పథకాల విజయవంతంలో జర్నలిస్ట్‌ల పాత్ర మరువలేనిదన్నారు. ప్రజలకు, ప్రభుత్వానికి మధ్య జర్నలిస్టులు వారధిగా ఉంటూ సమస్యలను వెలుగు లోకి తెస్తు పరిష్కార మార్గం చూపుతూ చేస్తున్న సేవలు ఎనలేనివన్నారు. ఈ సమావేశంలో రాజ్యసభ సభ్యులు బడుగుల లింగయ్య యాదవ్, కోదాడ శాసన సభ్యులు బొల్లం మల్లయ్య యాదవ్, యూనియన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి విర్హాత్ అలీ, జాతీయ కమిటి సభ్యులు కల్లూరి సత్యనారాయణ, జాతీయ కౌన్సిల్ సభ్యులు చలసాని శ్రీనివాస్, అక్రిడేషన్ కమిటి సభ్యులు మిక్కిలినేని శ్రీనివాస్, రాష్ట్ర కమిటి సభ్యులు దొంతిరెడ్డి కరుణాకర్‌రెడ్డి, జిల్లా ప్రధాన కార్యదర్శి కోలా నాగేశ్వరరావు, జిల్లా కోశాధికారి గుంటూరు రాము, ధూళిపాళ ధనుంజయ నాయుడు తదితరులు పాల్గొన్నారు.

# మట్టంపల్లివాసికి అరుదైన గౌరవం

మట్టంపల్లి నవంబర్ 27 ప్రభాతవార్త

మండలంలోని దొనబండతండా, మఠంపల్లి గ్రామానికి చెందిన పలువురు కళా కారులకు అరుదైన గౌరవం దక్కింది. మండలకేంద్రానికి చెందిన గుంటి పిచ్చయ్య విద్యుత్ శాఖలో లైన్ ఇన్‌స్పెక్టర్‌గా పని చేస్తూ కళల పట్ల ఆయన చేస్తున్న సేవా కార్య క్రమాలకు గాను దొనబండతండాకు చెందిన బాణోతు నర్సింహనాయక్ విద్యుత్ శాఖలో ఏఈగా పని చేస్తూ కళల పట్ల ఆయన చేస్తున్న సేవలను గుర్తించి ఇరువురికి ఆదివారం హైద్రాబాద్ నాంపల్లి పబ్లిక్ గార్డెన్స్, తెలుగు విశ్వవిద్యాలయంలోని నందమూరి తారక రామారావు కళావేదిక నందు సేవారంగంలో వీరు చేస్తున్న కృషికి జాతీయ అవార్డ్‌లను అంద జేసినట్లు వారు తెలిపారు. గ్లోబల్ క్రియేటివిటి ఆర్ట్స్ అకాడమి, అమెరికా సిలాంతోసిక్ సొసైటి ఆఫ్ ఇండియా ఇండో కెనడియన్ యూత్ కౌన్సిల్ సంయుక్తంగా నిర్వహించిన ఈ కార్యక్రమంలో వీరికి ఈ అవార్డ్ లభించింది. ఈ అవార్డ్‌లను ప్రాచీన కవుల వారసులు, రాజకుటుంబీలచే వీరికి అవార్డ్‌లను అందజేశారు. సేవారంగం పట్ల వీరు చేస్తున్న కృషిని పలువురు కొనియాడారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర పర్యాటక అభివృద్ధి సంస్థ చైర్మన్ ఉప్పల శ్రీనివాస్‌గుప్త, శ్రీమతి సీతా మాడభూషి, మల్లేశ్వరి, ఆర్‌వి.గోపాలకృష్ణ, సూర్యారావు, బహుదూర్ రాజు, కంచర్ల శ్రీనివాస్, వెంకటరమణమూర్తి, గిడుగు వెంకట రాజేశ్వరరావు, ఏనుగు శివప్రసాదరావు, మున్నెల్లి శివశంకర్ తదితరులు పాల్గొన్నారు.



# తీదేడు గ్రామంలో ఎంఆర్‌పిఎస్ నూతన కమిటి ఎన్నిక

చింతపల్లి నవంబర్ 27 ప్రభాతవార్త



చింతపల్లి మండల పరిధిలోని తీదేడు గ్రామంలో ఆదివారం ఎంఆర్‌పిఎస్ నూతన కమిటిని ఎన్నుకోవడం జరిగింది. ఈ సందర్భంగా సందె ఏసు చింతపల్లి ఎంఆర్‌పిఎస్ మండల ఇంఛార్జ అధ్యక్షతన ఈ కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఎంఆర్‌పిఎస్ రాష్ట్ర కార్యదర్శి వింజమూరి కృష్ణ, జిల్లా నాయకులు ఎర్రజగన్, నాయకులు సందె వెంకటయ్య, సందె నగేష్, శంకర్, లక్ష్మయ్య, నిరంజన్, నూతన కమిటి మెంబర్లుగా ఎన్నుకోబడ్డారు. నూతన అధ్యక్షునిగా సందె కిరణ్, ప్రధాన కార్య దర్శిగా సందె శ్రీశైలం, కార్యదర్శిగా పల్లేటి కృష్ణ, సాంస్కృతిక కార్యదర్శిగా గోసంగి శివ, ఉపాధ్యక్షులుగా సందె మహేష్, సందె వెంకట్, సందె భిక్షపతి, కార్యదర్శులు సందె పవన్, అనిల్, సాయి, వెంకటేష్, శ్రీశైలం తదితరులు పాల్గొన్నారు.

# టిడబ్ల్యూజెఎఫ్ ర్రాష మహాసభలకి తరలిన జర్నలిస్టులు-టీడబ్ల్యూజేఎఫ్

ఆలేరు టౌన్, నవంబర్ 27, ప్రభాతవార్త

తెలంగాణ వర్కింగ్ జర్నలిస్టుల సమాఖ్య, హైదరాబాదులో ఆర్టీసీ కళా భవనంలో జరుగు టీడబ్ల్యూజేఎఫ్, రాష్ట్ర ద్వితీయ మహాసభలకి మండల కేంద్రం నుండి ఆదివారం జిల్లా కమిటీ సబ్యులు ఎలుగల కుమారస్వామి ఆధ్వర్యంలో జర్నలిస్టులు తరలి వెళ్లారు. ఈ కార్యక్రమంలో టిడబ్ల్యూజెఎఫ్ సంఘం రాష్ట్ర కమిటీ సబ్యులు హనుమకొండ ఉపేంద్ర చారి, జిల్లా ఉపాధ్యక్షులు మోరిగాడి మహేష్, జిల్లా సహాయ కార్యదర్శి దాసి శంకర్, ముల్లకల రవికుమార్, సిరిగిరి స్వామి, కుల సిద్ధులు, గంగదారి శ్రవణ్, చింతకింది కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా నృసింహుని నిత్య కళ్యాణం

మఠంపల్లి నవంబర్ 27 ప్రభాతవార్త



ప్రసిద్ధ పుణ్యక్షేత్రమైన మట్టపల్లి లక్ష్మి నరసింహస్వామి క్షేత్రంలోని శ్రీరాజ్యలక్ష్మి చెంచులక్ష్మి సమేత శ్రీలక్ష్మీనరసింహస్వామి నిత్య కళ్యాణం అర్చకులు శాస్త్రోక్తంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి కళ్యాణ తంతు కార్యక్రమాన్ని వందలాది మంది భక్తుల నడుమ అర్చకులు శాస్త్రోక్తంగా నిర్వహించారు. ఈ సందర్భంగా భక్తులు కళ్యాణాన్ని తిలకించి పూజా కార్యక్రమాలలో పాల్గొని స్వామి వారిని దర్శించుకొని తరించారు. ఈ కార్య క్రమంలో ఆలయ అనువంశిక ధర్మకర్తలు చెన్నూరు విజయ్‌కుమార్, మట్టపల్లిరావు, కార్యనిర్వహణ అధికారి సిరికొండ నవీన్, అర్చకులు రామాచార్యులు, పద్మనాభాచార్యులు, బదరీ నారాయణ చార్యులు, లక్ష్మినర్సింహమూర్తి, ఆంజనేయాచార్యులు, భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# అన్నదానం

నల్లగొండ టౌన్, నవంబర్ 27 ప్రభాతవార్త



ప్రకాశం బజార్ కూరగాయల మార్కెట్ ఆధ్వర్యంలో సూపర్ స్టార్ కృష్ణ పెద్ద కర్మ సందర్బంగా చిత్రపటానికి నివాళులు అర్పించి అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా మార్కెట్ అధ్యక్షుడు గుండాల సోమయ్య మాట్లాడుతూ కృష్ణ సినిమాలు, నటన హృదయాలను కలచివేస్తాయనా న్నరు. ఇప్పటికీ అందరి హృదయాల్లో నిలిచిపోయే నటుడు కృషి అని కొనియాడారు. ఈ కార్యక్రమంలో గుండబోయిన కృష్ణ, జావీద్, లక్ష్మినారాయణ, కత్తుల సురేష్, బత్తుల మల్లేష్, బషీర్, సన్ని, నరేందర్ తదితరులు పాల్గొన్నారు.

# కృషి, పట్టుదలతో అసాధ్యాన్ని కూడా సుసాధ్యం చేయవచ్చు

చింతలపాలెం నవంబర్ 27 ప్రభాతవార్త

ఎంతటి అసాధ్యాన్ని అయినా కృషి, పట్టుదలతో సుసాధ్యం చేయవచ్చని హుజూర్‌నగర్ ఎమ్మెల్యే శానంపూడి సైదిరెడ్డి అన్నారు. ఆదివారం మండలకేంద్రంలో జై హనుమాన్





స్పోర్ట్స్ క్లబ్ ఆధ ్వర్యంలో ఎస్ఐ, కానిస్టేబుల్ క్వాలిఫైడ్ అభ్యరు ్థలకు నిర్వహించిన మెగా ఈవెంట్ గ్రాండ్ టెస్ట్ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా పాల్గొని విజేతలకు బ హుమతుల ప్రదానోత్స వం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లా ్డుతూ ఎస్ఐ, కానిస్టేబుల్ ప్రిలిమ్స్‌లో ఉత్తీ ర్ణత సాధించిన యువతీ యువకులు అదే కసితో పోలీస్ శాఖ నిర్వహించే ఈవెంట్స్, మెయిన్స్‌లో మంచి ఫలితా లను సాధించా లన్నారు. ఉద్యోగాలను సాధించి తల్లిదండ్రులకు, గ్రామానికి మంచి పేరు తీసుకు రావాలని ఆకాం క్షించారు. ప్రతి ఒక్కరు జీవితంలో కష్టపడి ఉన్నత శిఖరాలను అధి రోహించాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపిపి కొత్తమద్ది వెంకటరెడ్డి, వైస్ ఎంపిపి పొల్నేడి శ్రీనివాసరావు, డిసిసిబి డైరెక్టర్ రంగాచారి, జిల్లా కబడ్డీ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి నామా నర్సింహారావు, ఎంపిటిసిలు సైదిరెడ్డి, మహత్యం, నాయకులు అమీర్‌సాబ్, మతీన్, వెంకటరెడ్డి, శ్రీను, ఆయా గ్రామాల సర్పంచ్‌లు, ప్రజాప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

# పిడిఎస్‌యు రాష్ట్ర 22వ మహాసభల పోస్టర్ ఆవిష్కరణ

తిరుమలగిరి నవంబర్ 27 ప్రభాతవార్త

డిసెంబర్ 7, 8 తేదీలలో హైద్రాబాద్‌లో జరిగే పిడిఎస్‌యు రాష్ట్ర 22వ మహాసభలను జయప్రదం చేయాలని పిడిఎస్‌యు మహాసభల పోస్టర్‌ను మండల కేంద్రంలోని తెలంగాణ చౌరస్తా వద్ద ఆదివారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా పిడిఎస్‌యు రాష్ట్ర నాయకులు ఎర్ర అఖిల్‌కుమార్ మాట్లాడుతూ కేంద్రంలో బిజెపి ప్రభుత్వం నూత న జాతీయ విద్యా విధానం పేరుతో రాజ్యాంగ విరుద్ధమైన అశాస్త్రీయ పాఠ్యాంశాలను చట్టబద్ధంగా అమలు చేస్తుందని ఆరోపించారు. విద్య, విజ్ఞానం ఇకపై మూఢ నమ్మకాల ప్రవాహంలో పడతాయని, దేశ విద్యార్థులు జర్మనీ నాజీ తరహా ఫాసిస్ట ఉన్మాదులుగా తయారవుతారని ఆవేదన వ్యక్తం చేశారు. దీనికి వ్యతిరేకంగా దేశవ్యాప్త విద్యార్థి ప్రజాతంత్ర ఉద్యమాలను తీవ్రతరం చేయవలసిన అవసరం ప్రతి ఒక్కరిపై ఉందని తెలిపారు. కేజీ నుండిపిజి వరకు అందరికీ ఉచిత విద్య ఇస్తామని, అధికారంలోకి వచ్చిన రాష్ట్ర ముఖ్యమంత్రి కెసిఆర్



8 సంవత్సరాలు గడిచినా నేటికీ ఆ ఊసేలేదన్నారు. ఈ మహాసభలో విద్యార్థులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో పిడిఎస్‌యు జిల్లా కమిటి సభ్యులు మోహన్, ధనేష్, మహేష్, రాంబాబు, ప్రశాంత్, పరుశురాం, వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

## కామ్రేడ్ పొట్ల రామనర్సయ్య ఆశయాల సాధనకై పోరాడుదాం

తిరుమలగిరి నవంబర్ 27 ప్రభాతవార్త

సమాజం కోసం ప్రాణాలర్పించిన గోదావరిలో తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట యోధుడు, అమరుడు కామ్రేడ్ పొట్ల రామనర్సయ్య ఆశయ సాధన కోసం ప్రతి ఒక్కరు ముందుకు నడవాలని సిపిఐ ఎంఎల్ ప్రజాపంథా జిల్లా కన్వీనర్ కొత్తపల్లి శివకుమార్ అన్నారు. ఆదివారం తిరుమలగిరి మండలకేంద్రంలో సిపిఐ ఎంఎల్ ప్రజా పంథా ఆధ్వర్యంలో పొట్ల రామనర్సయ్య, మేడబోయిన భిక్షం స్మారక స్థూపాల వద్ద జెండా ఆవిష్కరించి నివాళులర్పించారు. ఈ సందర్భంగా శివకుమార్ మాట్లా ్డుతూ దోపిడి వ్యవస్థ మార్పుకై, సమ సమాజ స్థాపనకై ప్రజల కో సం తమ విలువైన ప్రాణాలను అర్పించిన అమర వీరుల ఆశయాలను సాధించుకొనుటకు జరుగుతున ్న కార్మిక వర్గపోరాటంలో ప్రజలు పాల్గొనాలని పిలుపు నిచా ్చరు. మోడీ, కెసిఆర్ దేశాన్ని అందని అంబానీలకు సహజ



వనరులను దోచి పెడుతున్నారని అనా ్నరు. అమరుల స్ఫూర్తితో కేంద్ర, రాష్ట్ర ప్రభు త్వాలు అనుసరిస్తున్న ప్రజా వ్యతిరేకవిధానాలను ఎండ గడుతూ వచ్చే ఎన్నికలలో ఇచ్చిన హామీలు అమలు చేసేలా పోరాటాలు ఉధృతం చేయా లన్నారు. ఈ కార్యక్రమంలో పిడిఎస్‌యు రాష్ట్ర నాయకులు ఎర్ర అఖిల్ కుమార్, నాయకులు దొంతమళ్ల రామన ్న, రామోజీ కొండయ్య, పరుశురాం, నర్సయ్య, యాదగిరి, నాగరాజు, వెంకటేశ్వర్లు, మోహన్‌బాబు, రాంబాబు, ప్రశాంత్, గణేష్ తదితరులు పాల్గొన్నారు.

## నల్లగొండకు తరలి వెళ్లిన రైతులు

తిరుమలగిరి నవంబర్ 27 ప్రభాతవార్త



నల్లగొండలో జరిగే రైతు సంఘం రాష్ట్ర మహాసభలకు తిరుమలగిరి మండలం నుండి వివిధ గ్రామాల రైతు సఘం నాయకులు ఆదివారం తరలివెళ్లారు. సభకు తరలి వెళ్లిన వారిలో రైతు సంఘం జిల్లా నాయకులు గుమ్మడవెల్లి ఉప్పలయ్య, జిఎంపిఎస్ సూర్యాపేట జిల్లా అధ్యక్షులు కడెం లింగయ్య, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లానాయకురాలు మట్టిపల్లి లక్ష్మి, నీర్మాల యాకయ్య, సోమయ్య, వెంకటయ్య, అబ్రహం, యాదగిరి, మల్లయ్య తదితరులు పాల్గొన్నారు.

## వృద్ధాశ్రమంలో దుప్పట్ల పంపిణీ

నార్కట్‌పల్లి , 27 నవంబర్ ప్రభాతవార్త



చెర్వుగట్టు శ్రీశ్రీ పార్వతీ జడల రామ లింగేశ్వర స్వామి దేవాలయానికి ప్రతి అమావాస్య రోజు వచ్చే అన్ని వర్ణాల వారికి ఆకలికి అన్నం ఏర్పాటు చేస్తూ వృధాశ్రమం ద్వారా వృద్ధులకు సేవలందిస్తున్న శ్రీశ్రీ వాసవీ వృధాశ్రమంలో ఆర్జాలబావి నల్లగొండకు చెందిన శ్రీ భక్తాంజనేయ స్వామి సేవా సంస్థ ఆధ్వర్యంలో ఆదివారం వృద్ధాశ్రమంలో ఉన్న 50 మందికి చలికాలాన్ని దృష్టిలో ఉంచుకుని దుప్పట్ల పంపిణీ కార్యక్రమాన్ని నిర్వహించారు. అనంతరం వృద్ధాశ్రమంలో అన్నదానం కూడా నిర్వహించారు. ఈ సందర్భంగా సంస్థ వ్యవస్థాపకులు సిరిప్రగడ శ్రీనివాస్ శర్మ మాట్లాడుతూ చలికాలంలో ఇబ్బందులు పడకుండా ఉండేందుకు ఈ సేవా కార్యక్రమాన్ని చేపడుతున్నామని, అందరి సహకారంతో మరిన్ని సేవా కార్యక్రమాలను చేపడతామని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో సంస్థ సభ్యులు సిరిప్రగడ వసంత, టి.రవికుమార్, గాదె కిరణ్ కుమార్, ఏలె రామలింగం, సోమారపు అశోక్, వాసవీ వృద్ధాశ్రమ సొసైటీ గౌరవ అధ్యక్షులు మీలా సోమయ్య, అధ్యక్షుడు రంగా శేఖర్, సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## గాయపడిన కార్మికుడికి వైద్య చికిత్స

నేరేడుచర్లటౌన్ నవంబర్ 27 ప్రభాతవార్త



రైస్ మిల్లులో పని చేస్తున్న బీహార్‌కు చెందిన మిల్లు కార్మికుడు గాయపడగా ఆదివారం వైద్య చికిత్స నిమిత్తం ప్రభుత్వ ఆస్పత్రికి తరలించారు. స్థానికుల వివరాల ప్రకారం కోదాడలోని రైస్ మిల్లులో పని చేస్తున్న బీహార్‌కు చెందిన కార్మికుడికి రెండు కాళ్లు కాలిపోగా గుర్తు తెలియని వ్యక్తులు నేరేడు చర్లలో వదిలివేయగా దీనస్థితిలో వీధిలో పడి ఉండగా గమనించిన స్థానికులు నేరేడుచర్ల పట్ట ణ టిఆర్ఎస్ అధ్యక్షురాలు, వైస్ చైర్‌పర్సన్ చల్లా శ్రీలతారెడ్డి దృష్టికి తేగా ఆమె అందుబాటులో లేకపోవడంతో టిఆర్ఎస్ పట్టణ ప్రధాన కార ్యదర్శి చిత్తలూరి పెద సైదులు కి సమాచారం అందించగా ఆయన యువకుడిని పరిశీలించగా రెండు కాళ్లు కాలిపోయి దీనావస్థలో ఉండగా ఎస్ఐనవీన్‌కుమార్‌కు సమాచారం ఇవ్వగా ఆయన సిబ ్బందిని పంపి 108 వాహనంలో హుజూర్‌నగర్ ప్రభుత్వ ఆస్పత్రికి చికిత్స నిమిత్తం తం ్లించారు. గాయపడిన యువకుడికి చిత్తలూరి పెద సైదులు వ్యక్తిగత ఖర్చుల కోసం ఆర్థిక సహాయాన్ని అందజేశారు.

## ధాన్యం కొనుగోళ్లు జరిగే విధంగా చర్యలు తీసుకోవాలి

నేరేడుచర్లటౌన్ నవంబర్ 27 ప్రభాతవార్త



నేరేడుచర్ల వ్యవసాయ మార్కెట్‌యార్డులో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రంలో క్రయ విక్రయాలు జరిగేవిధంగా చర్యలు తీసుకోవాలని పట్టణ కిసాన్ మోర్చా అధ్యక్షుడు తాళ్ల నరేందర్‌రెడ్డి ఆదివారం కోరారు. రైతులు ఈ ధాన్యం కొనుగోలు కేంద్రంలో కొనుగోలు జరగకపోవడంతో ఇబ్బందులు పడుతూ కాపలాగా అక్కడే పడుకోవలసి వస్తుందని అధికారులు గమనించి కొనుగోళ్లు జరిగే విధంగా చర్యలు తీసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు తాటికొండ పరమేశ్వరరెడ్డి, కాంపెల్లి నారాయణరెడ్డి, సంకలమద్ది సత్యనారాయణరెడ్డి, ఉరిమళ్ల రామ్మూర్తి, కొణతం నాగిరెడ్డి, రాజేష్‌రెడ్డి తదితరులు పాల్గొనా ్నరు.

## కన్నుల పండుగగా వన భోజన ఉత్సవం

మేళ్ళచెరువు నవంబర్ 27 ప్రభాతవార్త

స్థానిక మై హోం ఇండస్ట్రీయస్ సిమెంట్ శ్రీనగర్ కాలనీలోని ఉద్యోగులు, కార్మికులు, వారి వారి కుటుంబ సభ్యులంతా కలిసి ఆదివారం మామిడి తోటలో వన భోజన ఉత్సవ కార్యక్రమాలను కన్నుల పండువగా నిర్వహించారు. దేవతా వృక్షాలైన ఉసిరి, తులసి, మామిడి వృక్షాలకు పసుపు కుంకుమలతో పూజలు నిర్వహించి దీప ప్రార్థనలనుశాస్రోక్తంగా నిర్వహించారు. వన భోజనంతోపాటు ఆటల, పాటల వివిధ సాంస్కృతిక కార్యక్రమాల పోటీలను ఉత్సాహభరితంగా నిర్వహించారు. విజేతలకు బహుమతులను అందజేశారు. ఈ కార్యక్రమాలలో పరిశ్రమ అధికారులు శ్రీనివాసరావు, డా.కె.నాగేశ్వరరావు, అగర్వాల్‌తో పాటు పెద్ద సంఖ్యలో ఉద్యోగులు, కార్మికులు వారి వారి కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

## పోలింగ్ స్టేషన్‌ను పరిశీలించిన ఆర్‌డివో

తిరుమలగిరి నవంబర్ 27 ప్రభాతవార్త



తిరుమలగిరి మండలకేంద్రంలోని పలు పోలింగ్ స్టేషన్లను సూర్యాపేట ఆర్‌డివో కె.రాజేంద్రకుమార్ ఆదివారం పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కొత్త ఓటర్ల కోసం దరఖాస్తు చేసుకోవాలని యువతకు వివ రించాలని తెలిపారు. ప్రతి ఓటర్ ఆధార్‌కు అనుసంధానం చేసుకోవాలని ఆయన సూచించారు. ఈ కార ్యక్రమంలో తహసిల్దార్ రమణారెడ్డి, బిఎల్‌వోలు తదితరులు పాల్గొన్నారు.

## వైఎస్ రాజశేఖర్‌రెడ్డి సువర్ణ పాలనను ప్రజలు కోరుకుంటున్నారు

*భువనగిరి, నవంబర్ 27 ప్రభాతవార్త :*



ప్రజలు తిరిగి వైఎస్ రాజశేఖర్‌రెడ్డి సువర్ణ పాలనను కోరుకుంటున్నారని వైఎస్‌ఆర్‌టిపి జిల్లా అధ్యక్షులు ఎండి.అతహార్ పేర్కొన్నారు. వైఎస్‌ఆర్ తెలంగాణ పార్టీ అధినేత్రి వైఎస్ శర్మిల చేపట్టిన ప్రజా ప్రస్తాన యాత్ర 3500 కిలోమీటర్లు పూర్తిచేసుకున్న శుభ సందర్భంలో వైఎస్‌ఆర్‌టిపి జిల్లా అధ్యక్షులు ఎండి.అతహార్ ఆద్వర్యంలో బారీ కేక్ కట్‌చేసి సంబరాలు నిర్వహించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ప్రజల కష్టాలు తెలుసుకోవడానికి పార్టీ అధినేత్రి ప్రజల పక్షాన ప్రజాప్రస్తాన పాధయాత్ర మొదలుపెట్టి ఎండనక, వాననక ప్రజలతో మమేకమై తిరేగుతూ వారి కష్టాలు తెలుసుకుంటూ ముందుకు సాగుతున్నారన్నారు. కెసిఆర్ పాలనలో ప్రతీ వర్గం మోసపోయిందని, రైతులు, నిరుద్యోగులు, ఎస్సి,ఎస్టి, బిసి మైనార్టీలు ఇలా కేసిఆర్ మోసం చేయని వర్గమే లేదన్నారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పడ్డాక దళితున్ని మొదటి ముఖ్యమంత్రి చెస్తానని హామి ఇచ్చి కెసిఆర్ గద్దెనెక్కి కూర్చున్నాడని, మూడెకరాల భూమి ఇస్తానని చెప్పి ఇవ్వలేని, విద్యార్థులు ఫీజు రియంబర్స్‌మెంట్ రావడంలేదని, డబుల్‌బెడ్ రూం ఇండ్లు, మైనార్టీలకు 12 శాతం రిజర్వేషన్‌లు ఎమయ్యాయని ప్రశ్నించారు. తెలంగాణ రాష్ట్రంలో ప్రజల పక్షాన పోరాటం చేసిన ఏకైక పార్టీ వైఎస్‌ఆర్ తెలంగాణ పార్టీ అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా సీనియర్ నాయకులు ములుగు రాములు, జిల్లా మహిళా అధ్యక్షురాలు కరుణం పద్మ, జిలా్ల యువజన విభాగం అధ్యక్షులు లింగాచారి, పట్టణ అధ్యక్షులు సాయినివాస్, మైనార్టీ అధ్యక్షులు వాహెద్, యూత్ కార్యదర్శి రాఖేష్, వాసిం, వెంకట్ తదితరులు పాల్గొన్నారు.

## నైతిక విలువలకు నిలువుటద్దం జైని మల్లయ్య గుప్త జీవితం

*భువనగిరి, నవంబర్ 27 ప్రభాతవార్త :*




మూడు తరాల ఉద్యమాలకు నాయకత్వం వహించిన జైని మల్లయ్య గుప్త జీవితం నైతిక విలువలకు కట్టుబడి ఉన్నాయని నందిని సిద్దారెడ్డి పేర్కొన్నారు. ఆదివారం స్థానిక హనుమాన్‌వాడలో ప్రజాపాఠశాల ఆవరణలో జైని మల్లయ్య గుప్త మిత్రులు ఆత్మీయ సమావేశం నిర్వహించారు. ఈ సంరద్భంగా ఆమె మాట్లాడుతూ 9 దశాబ్దాల పాటు చరిత్రను కలిగి ఉండడంతో పాటు ఒకే అభిప్రాయం కలిగి ఉండడం జైని గుప్తకే సాధ్యమన్నారు. ఆంధ్రమహాసభలో చురుకుగా పాల్గొన్న మల్లయ్య గుప్తను మనమందరం ఆదర్శంగా తీసుకోవాలన్నారు. తెలుగు, ఉర్దూ భాషల్లో ప్రావీణ్ కలిగిన మల్లయ్య గుప్త ప్రత్యేక తెలంగాణ కోసం జరిగిన మొట్టమొదటి సభ భువనగిరిలో విజయవంతంగా జరిపించిన ఘనత జైని మల్లయ్య గుప్తకే దక్కుతుందన్నారు. జైని మల్లయ్య గుప్త మాట్లాడుతూ రెండు సంవత్సరాలు జైలు జీవితం గడిపానని, తర్వాత జైలు నుండి తప్పించుకుని అండర్‌గ్రౌండ్‌లోకి వెళ్లానని పోలీస్ యాక్షన్ తర్వాత బయటకు వచ్చానన్నారు. ఈ సందర్భంగా పలువురు జైని మల్లయ్య గుప్తను ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమం శ్రీనివాసచారి అధ్యక్షతన కూరెళ్ల విఠలాచారి, వేణు సంకోజు, మాజి ఎమ్మెల్యే కొమ్మిడి నర్సింహరెడ్డి, బట్టు రాంచంద్రయ్య, తంగళపల్లి రవికుమార్, కొలుపుల అమరేందర్, జిట్టా బాలకృష్ణరెడ్డి, షేక్ అమీద్‌పాష, కాచరాజు జయప్రకాష్ రావు, కొడారి వెంకటేశ్, జిట్ట బాస్కర్‌రెడ్డి, గడ్డం నర్సింహరెడ్డి, పాలకుర్తి రాంమూర్తి, బాస్కర్, ఎండి.అతహార్, సోమ సీతారాములు, జైని రవీందర్, బెల్లి కృష్ణ, రావుల రాజు తదితరులు పాల్గొన్నారు.

## ఎస్సి వర్గీకరణ ద్వారానే మాదిగల బతుకుల్లో వెలుగులు

*భువనగిరి, నవంబర్ 27 ప్రభాతవార్త :*



ఎస్సి వర్గీకరణ ద్వారానే మాదిగల బతుకుల్లో వెలుగులు నిండుతాయని ఎంఎస్‌ఎఫ్ జాతీయ కార్యదర్శి పల్లెర్ల సుధాకర్ మాదిగ పేర్కొన్నారు. భువనగిరి పట్టణంలో ఏర్పాటు చేసిన ముఖ్య కార్యకర్తల సమావేశం కొల్లూరు హరీష్ మాదిగ అధ్యక్షతన నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ డిసెంబర్ 5న యాదాద్రి భువనగిరి జిల్లా ఎంఆర్‌పిఎస్ మహాసభలు నిర్వహించబడుతాయని అలాగే డిసెంబర్ 21న పాలమూరు యూనివర్సిటీలో ఎంఎస్‌ఎఫ్ జాతీయ మహాసభలు నిర్వహించబడుతాయన్నారు. ఈ మహాసభలను జయప్రదం చేయాలని కోరారు. ఎంఆర్‌పిఎస్ రాష్ట్ర సహాయ కార్యదర్శి ఇటుకల దేవేందర్ మాదిగ, ఎంఆర్‌పిఎస్ జిల్లా కన్వీనర్ దుబ్బ రామకృష్ణ మాదిగ మాట్లాడుతూ దేశంలో 28 ఏండ్లుగా రిజర్వేషన్‌ల కోసం రాజీలేని పోరాటం చేస్తున్న ఏకైక కులం మాదిగలే అన్నారు. కానీ దేశాన్ని పాలిస్తున్న బిజెపికి మాత్రం మాదిగ ఆకాంక్ష నెరవేర్చకుండా నమ్మించి మోసం చేసిందన్నారు. తెలంగాణ రాష్ట్రంలో అత్యధిక జనాబా కలిగిన మాదిగలను మోసం చేసి బిజెపి ఎట్లా అధికారంలోకి వస్తుందో చూస్తామన్నారు. సీతాకాలం పార్లమెంట్ సమావేశంలో ఎస్సి వర్గీకరణ బిల్లు పెట్టాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఎంఎస్‌ఎఫ్ జిల్లా కన్వీనర్ కొల్లూరి హరీష్ మాదిగ, ఎంఆర్‌పిఎస్ పట్టణ అధ్యక్షులు కోళ్ల జహంగీర్ మాదిగ, ఎంఆర్‌పిఎస్, ఎంఎస్‌ఎఫ్ నాయకులు ఊదరి శ్రీనివాస్ మాదిగ, దర్గాయి దేవేందర్ మాదిగ, ఎర్ర మహేష్, గుండె వంశి తదితరులు పాల్గొన్నారు.

## ఉపాధిహామి చట్టాన్ని ఎత్తివేసే కుట్ర చేస్తున్న మోడి ప్రభుత్వం

*మోత్కూర్, నవంబర్ 27 ప్రభాతవార్త :*




జాతీయ గ్రామీణ ఉపాధి హామి చట్టాన్ని కేంద్రంలో అధికారంలోకి వచ్చిన మోడి ప్రభుత్వం బడ్జెట్‌లో క్రమంగా నిధులు తగ్గిస్తూ పథకాన్ని ఎత్తివేసే కుట్ర చేసు్తందనిమాజి శాసన మండలి సభ్యులు చెరుపల్లి సీతారాములు విమర్శించారు. ఆదివారం అఖిల భారత వ్యవసాయ కార్మిక సంఘం యాదాద్రి భువనగిరి జిల్లా ద్వితీయ మహాసభలు మోత్కూర్ పట్టణంలో ఘనంగా జరిగాయి. ఈ సభకు ముఖ్య అతిథిగా హాజరైన చెరుపల్లి సీతారాములు మాట్లాడుతూ కేంద్రంలో అధికారంలోకి వచ్చిన బిజెపి ప్రభుత్వం ఉపాధి హామి పథకానికి నిధుల కోత విధిస్తుందని గ్రామీణ పేదలకు కరోనా కష్టకాలంలో అందరికీ అన్నంపెట్టి కోట్లాదిమందికి ఉపాధి కల్పించిన పథకం జాతీయ గ్రామీణ ఉపాధిహామి పథకం అని ఆయన అన్నారు. నిత్యవసర సరుకులు రోజు రోజుకు పెంచుతూ ప్రజలను కష్టాల్లోకి నెట్టి కార్పోరేట్లకు దేశ సంపదను దోచిపెడుతుందని విమరి్శంచారు. ఈ మహాసభకు ముఖ్య అతిథిగా పాల్గొన్న వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర అధ్యక్షులు నాగయ్య మాట్లాడుతూ సంవత్సరానికి 200 రోజుల పనిదినాలు కల్పించాలని, రోజు వేతనం రూ.600 ఇవ్వాలని, పట్టణ ప్రాంతమైన మున్సిపాలిటి ప్రజలకు ఉపాధిహామి పథకాన్ని వర్తింపజేయాలని ఆయన డిమాండ్ చేశారు. యంత్రాలను, కాంట్రాక్టర్లను ఉపాధిహామి పథకంలో నిషేదించాలని అందరికీ వారం రోజులు పనిరోజులను కల్పించాలని ఆయన కోరారు. ఈ సమావేశానికి ముందు వ్యవసాయ కూలీ రాచకొండ రాములమ్మ జెండా ఆవిష్కరించారు. ఈ మహాసభకు రాష్ట్ర కమిటి సభ్యులు బొల్లు యాదగిరి, జిల్లా సహాయ కార్యదర్శులు గంగాదేవి సైదులు, మామిడి స్వరూప, అద్యక్షత వహించిన ఈ సమావేశంలో వ్యవసాయ కార్మిక సంఘం ప్రధాన కార్యదర్శి కొండమడుగు నర్సింహ, ఆవాజ్ రాష్ట్ర ఉపాధ్యక్షులు ఎండి.జహంగీర్, సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు కల్లూరి మల్లేశం, వ్యాకాస జిల్లా ఉపాధ్యక్షులు జల్లెల్ల పెంటయ్య, జిల్లా సహాయ కార్యదర్శులు జూకంటి పౌలు, ఉపాధ్యక్షులు పల్లెర్ల అంజయ్య, సల్లూరి కుమార్, సిర్పంగి స్వామి, గొంతోజు శ్రీనివాసచారి, జిల్లా కమిటి సభ్యులు బొజ్జ బాలయ్య, వేముల సైదులు, కొండాపురం యాదగిరి, వల్లంబట్ల శ్రీనివాసరావు, దొడ్డి బిక్షపతి, ఎర్ర ఉప్పలయ్య తదితరులు పాల్గొన్నారు.

## కాలినడకన మద్దిమడుగు వెళల్లిన అంజనేయస్వాములు

*హాలియా, ప్రభాతవార్త. నవంబర్ 27:*



హాలియా మున్సిపాలిటీలో అంజనేయస్వామి మాలలు ధరించిన కొంత మంది స్వాములు అదివారం కొంత మంది కాలినడక మద్దిమడుగు బయలుదేరి వెళ్లారు. ఈసందర్భంగా హాలియాలోని రామాలయంలో కుక్కడాల వెంకటేశ్వర్లు గురుస్వామి అధ్వర్యంలో తమ ఇరుముడులను కట్టుకొని , పూజా కార్యక్రమాలను నిర్వహించి మద్దిమడుగు పబ్బతి అంజనేస్వామి దర్శనం కోసం పాదయాత్ర చేసుకుంటూ మద్దిమడుగు బయలుదేరి వెళ్లారు. కాలినడకన బయలుదేరిన వారిలో శివస్వామి, నరేష్‌స్వామి, నాగరాజుస్వామి, మహేష్‌స్వామి, కుర్ర రవిస్వామి తదితరులు పాల్గొన్నారు.

## సూపర్‌స్టార్ కృష్ణకు నివాళులు అర్పించిన అభిమానులు

*భువనగిరి, నవంబర్ 27 ప్రభాతవార్త :*



హైదరాబాద్‌లో జెఆర్‌సి గార్డెన్‌లో సూపర్‌స్టార్ కృష్ణ సంస్మరణ సభ సందర్భంగా కృష్ణ, మహేష్ అభిమాన సేవా సమితి ఉమ్మడి జిల్లా అధ్యక్షులు పిట్టల బాల్‌రాజ్, జిల్లా అధ్యక్షులు నాగెల్లి శ్రీనివాస్‌రెడ్డి, డివిజన్ అధ్యక్షులు దండు నరేష్ ఆద్వర్యంలో కృష్ణ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తెలుగు చలనచిత్ర రంగంలో ఒక మరిచిపోని వ్యక్తిగా తెలుగు ప్రజల గుండెల్లో చిరకాలం బ్రతుకుతూ ఉంటాడన్నారు. ఈ కార్యక్రమంలో బీబీనగర్ మండల అధ్యక్షులు తుమ్మల గోపాల్‌రెడ్డి, సుధాకర్, చిలువేరు మహేష్, సాయి, ఇమ్రాన్, సురేష్, రవి, ఆనంద్ తదితరులు పాల్గొన్నారు.

## టిఆర్‌ఎస్ బూత్ కమిటి సమావేశాలు

*మోత్కూర్, నవంబర్ 27 ప్రభాతవార్త :*



సాధారణ ఎన్నికల్లో టిఆర్‌ఎస్ గెలుపే లక్ష్యంగా పార్టీ కోసం టిఆర్‌ఎస్ కార్యకర్తలు సైనికుల్లా పనిచేయాలని టిఆర్‌ఎస్ మండల పార్టీ అధ్యక్షులు పొన్నెబోయిన రమేష్ కోరారు. ఆదివారం మోత్కూర్ మండలంలోని ముషిపట్ల, పాలడుగు గ్రామాల్లో టిఆర్‌ఎస్ గ్రామశాఖ ఆద్వర్యంలో బూత్ కమిటి సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఆయన హాజరై మాట్లాడుతూ తుంగతుర్తి ఎమ్మెల్యే గాదరి కిషోర్‌కుమార్ ఆదేశాల మేరకు బూత్ కమిటీలు వెయ్యడం జరుగుతుందని ప్రతీ టిఆర్‌ఎస్ కార్యకర్త పార్టీ కోసం నిర్విరామంగా కృషి చేసి పార్టీ సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలని కోరారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటి చైర్మన్ కొనతం యాకూబ్‌రెడ్డి, రైతుబంధు అధ్యక్షులు కొండా సోమల్లు, వైఎస్ ఎంపిపి బుషిపాక లక్ష్మి, గ్రామ శాఖ అధ్యక్షులు నిర్లకంటి మత్స్యగిరి, మర్రిపల్లి చంద్రయ్య, టిఆర్‌ఎస్ నాయకులు పైళ్ళ దయాకర్‌రెడ్డి, మండల రైతువిభాగం అధ్యక్షులు పైళ్ళ వెంకట్‌రెడ్డి, మెరుగు యాదగిరి, సింగిరెడ్డి నర్సింహరెడ్డి, పబ్బు బుచ్చిరాములు, బొడిగె వీరయ్య, నర్సింహ, వెంకట్‌రెడ్డి, కొంపల్లి అంజయ్య, మోత్కూర్ అంజయ్య, నారాయణ, రమేష్, మత్స్యగిరి, ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు.

# ఎస్ఎఫ్ఐ మహాసభలను జయప్రదం చేయండి

*భువనగిరి, నవంబర్ 27 ప్రభాతవార్త :*
భారత విద్యార్థి ఫెడరేషన్ 17వ అఖిలభారత మహాసభలు తెలంగాణ రాష్ట్రంలో డిసెంబర్ 13 నుండి 16 వరకు ఉస్మానియా యూనివర్సిటీలోని రవీంద్రనాథ్ ఠాగూర్ ఆడిటోరియంలో నిర్వహించబడతాయని ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షులు వనం రాజు అన్నారు. ఆదివారం భువనగిరి జిల్లా కేంద్రంలోని భువనగిరి ఖిల్లాపైన బెలూన్స్ ఎగరవేసి మహాసభలను జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. దేశంలో పెద విదా ్యర్థులకు చదువుకు దూరం చేయడానికి నూతన విద్యా విధానం తీసుకొచ్చారని అన్నారు. విద్యను కాషాయీకరణ, ప్రైవేటీకరణ, కార్పోరేటీకరణ చేయ్యడం కోసం కేంద్ర ప్రభుత్వం కుట్ర చేస్తుందని అన్నారు. విద్యార్థుల చదువుకు అవసరమయ్యే వస్తువులపైన జిఎస్టి భారాలు వేసి పేద విద్యార్థులను చదువుకు దూం చేయాలనే భావిస్తున్నారన్నారు. మహాసభలను విద్యార్థినీ విద్యార్థులు జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో



ఎస్ఎఫ్ఐ పట్టణ కార్యదర్శి చింతల శివ, పట్టణ ఉపాధ్యక్షులు ఎండి.నేహాల్, ఎస్ఎఫ్ఐ పట్టణ నాయకులు ఈర్ల కార్తీక్, నెలిగొండ సాయి, చరణ్, తొక్కపురం కార్తీక్, విగ్నేష్, అజయ్ పాల్గొన్నారు.

## అయ్యప్పసేవలో విశ్వరూపం

*భువనగిరి, నవంబర్ 27 ప్రభాతవార్త :*
యాదాద్రి భువనగిరి పట్టణానికి చెందిన దాసోజు విశ్వపూర గురుస్వామి నిర్వహిస్తున్న అల్పాహార వితరణ కార్యక్రమం ద్వారా స్వాములకు ఎనలేని సేవలు అందుతున్నాయి. గత ఐదు సంవత్సరాల నుండి అయ్యప్పలకు అల్పాహారం రాత్రిపూట అందిస్తూ అయ్యప్పలకు సేవలు నిర్వహిస్తున్నారు. గతంలో స్వర్ణకార సంఘం భవనంలో మాలాధరణ కావిస్తూ అనేకమంది శిష్యబృందంతో తనదైన మార్గంలో అయ్యప్పలకు సేవలు చేస్తూ పట్టణంలోని సుమంగళి ఫంక్షన్ హాల్ సమీపంలో స్వామి అయ్యప్ప అల్పాహార వితరణ భవనం నిర్మాణం ఏర్పాటు చేసి అందులో స్వామి శిష్య బృందంతో నియమ, నిష్టలతో మాలాధరణ కార్యక్రమాలు నిర్వహిస్తూ అయ్యప్పలకు సేవ చేసుకుంటున్నారు. నిరాడంబరంగా మాలాధరణ కావిస్తూ శభరి యాత్ర నిర్వహస్తున్నారు. గత 33 సంవత్సరాలుగా మాలాధరణగావిస్తూ మూడు సార్లు శభరికి వెల్లకుండా 30 మార్లు శభరిమలైను సందర్శించి 30వ పాదం గురుస్వామిగా మాలాధరణ కొనసాగిస్తున్నారు. ఎటువంటి ఆర్బాటాలకు పోకుండా తనదైన శైళిలో పేద, ధనిక బేదంలేకుండా అందరికీ అందుబాటులో ఉంటూ పలువురి మన్ననలు చురగొంటున్నారు. అలాగే స్వామి అయ్యప్ప భవనం నిర్మాణం చేసి







అందులో దాతల సహకారంతో అల్పాహారం స్వాములకు అందిస్తూ సేవలు చేస్తున్నారు. భువనగిరి పట్టణం నుండే కాకుండా చుట్టుపక్కల గ్రామాల నుండి స్వాములు అల్పాహారం అందిస్తున్నారు. స్వాములకు ఇడ్లి, పూరి, వడ, ఉప్మా, బొండం వంటి అల్పాహారం రాత్రి 7.30 గంటలకు ప్రారంభం చేసి రాత్రి 10.30 గంటల వరకు అందిస్తున్నారు. వీరి సేవలో విశ్వరూప శిష్య బృందంగా ఏర్పడి అయ్యప్ప స్వాములే కాకుండా సేవకులు కూడా ఈ కార్యక్రమంలో

# కార్మిక వ్యతిరేక లేబర్ కోడ్‌లను రద్దుచేయాలి

*భూదాన్‌పోచంపల్లి, నవంబర్ 27 ప్రభాతవార్త :*
కేంద్ర ప్రభుత్వం తీసుకువచ్చిన కార్మికులకు నష్టం కలిగించే లేబర్ కోడ్‌లను రద్దు చేయాలని సిఐటియు జిల్లా అధ్యక్షులు కోమటిరెడ్డి చంద్రారెడ్డి అన్నారు. ఆదివారం పోచంపల్లిలో సిఐటియు మండల మహాసభకు హాజరై సిఐటియు జెండాను ఆవిష్కరించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ కేంద్రంలో నరేంద్రమోడి అధికారంలోకి వచ్చిన తర్వాత కార్మికులకు అనుకూలంగా ఉన్న 29 చట్టాలను రద్దు చేసి నాలుగు లేబర్ కోడ్‌లను తీసుకువచ్చారని వాటిని వెంటనే రద్దు చేయాలని ఆయన అన్నారు. పోరాటాల ద్వారా కార్మికులు సాధించుకున్న హక్కులను ప్రభుత్వం కాలరాస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో రైతు సంఘం జిల్లా నాయకులు పగిళ్ల లింగారెడ్డి, సిఐటియు మండల కన్వీనర్ మంచాల మదు, విఆర్ఏల



సంఘం మండల అద్యక్షులు కొమ్ము ఊశయ్య, కార్మికులు అంజి, గణేష్, నర్సింహా, జయమ్మ, శంకరయ్య, సత్తయ్య, వెంకటేశ్, లింగస్వామి, మల్లయ్య తదితరులు పాల్గొన్నారు.

## అర్హులైన వారంతా ఓటరు నమోదు చేసుకోవాలి

*భూదాన్‌పోచంపల్లి రూరల్, నవంబర్ 27 ప్రభాతవార్త :*
అర్హులైన ఓటు నమోదు చేసుకోవాలని భువనగిరి ఆర్డిఓ భూపాల్‌రెడ్డి తెలిపారు. భూదాన్ పోచంపల్లి పట్టణ, మండల వ్యాప్తంగా ఆదివారం ప్రత్యేక ఓటరు నమోదు కార్యక్రమాన్ని నిర్వహించారు. పోచంపల్లి మండలంలోని జూలురు గ్రామంలో కొనసాగుతున్న ఓటరు నమోదు ప్రక్రియను భువనగిరి ఆర్డిఓ భూపాల్‌రెడ్డి పరిశీలించి బిఎల్ఓలకు తగిన సూచనలు అందించారు. ఆయన మాట్లాడుతూ రెండు రోజులు ప్రత్యేక ఓటరు నమోదు ప్రక్రియను నిర్వహించడం జరిగిందని, ఈ నమోదు ప్రక్రియలో నూతన ఓట్లను, తప్పుడు చిరునామాలను, తప్పుడు పేర్లను



సరిదిద్దుకునే అవకాశాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఆదివారం మండల, పట్టణ వ్యాప్తంగా ఫామ్ 6కు 39 ధరఖాస్తులు, ఫామ్ 8కు 43 దరఖాస్తులు వచ్చాయని తహశీల్దార్ వీరాబాయి తెలిపారు.

## టిఆర్ఎస్‌లో బారీ చేరికలు

*అడ్డగూడూర్, నవంబర్ 27 ప్రభాతవార్త :*
మండలంలోని కంచనపల్లి, గోవిందపురం గ్రామాలకు చెందిన వివిద పార్టీల నుండి 50 మంది నాయకులు తుంగతుర్తి ఎమ్మెల్యే గాధరి కిషోర్ సమక్షంలో హైదరాబాద్‌లోని ఆయన నివాసంలో టిఆర్ఎస్ పార్టీ చేస్తున్న అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలకు ఆకర్శితులై పార్టీలో చేరారు. ఈ కార్యక్రమంలో టిఆర్ఎస్ మండల అధ్యక్షులు కొమ్మిడి ప్రభాకర్‌రెడ్డి, వైస్ ఎంపిపి దైద పురుశోత్తం, మాజి ఏఎంసి చైర్మన్ మహేందర్‌నాద్, యువజన అధ్యక్షులు లింగాల అశోక్ గౌడ్, ఆంటోని, వీరస్వామి, పేతురు, వెంకట్‌రెడ్డి, మదు, విష్ణు, నరేందర్, రవి తదితరులు ఉన్నారు.



## జగ్జీవన్‌రాం భవన్‌కు సిసి రోడ్డు నిర్మాణం చేపట్టాలి

*భువనగిరి, నవంబర్ 27 ప్రభాతవార్త :*



భువనగిరి పట్టణంలోని శిల్ప హోటల్ వెనుక ఉన్న బాబు జగ్జీవన్‌రాం భవన్ ప్రాంగణంలో సిసి రోడ్డు నిర్మాణం చేపట్టాలని గతంలో మున్సిపల్ జనరల్ ఫండ్ నుండి రూ.4 లక్షల 70 వేలు మంజూరై టెండర్ ప్రక్రియ పూర్తయిందని, అట్టి పనులు ఇంకా పూర్తి కాలేదని దళిత సంఘాల నాయకులు పడిగెల ప్రదీప్ కమీషనర్ దృష్టికి తీసుకురాగా భవనాన్ని కమీషనర్ వెంటనే సంర్శించారు. ఈ సందర్భంగా కమీషనర్ మాట్లాడుతూ పట్టణంలో రోడ్డు వెడల్పు చేయడంలో కార్మికులు ఈ భవనంలో ఉండడం వల్ల సిసి రోడ్ల నిర్మాణం జాప్యం జరిగిన మాట వాస్తవమే అని వెంటనే సిసి రోడ్డు నిర్మాణం చేపడతామన్నారు.

## గ్రామగ్రామాణ ఓటరు నమోదు కార్యక్రమం

*మోటకొండూర్, నవంబర్ 27 ప్రభాతవార్త :*



ఓటరు నమోదు కార్యక్రమం గ్రామ గ్రామాణ ముమ్మరంగా కొనసాగింది. మండల కేంద్రంతో పాటు మండలంలోని వివిద గ్రామాల్లో ఈ నెల 26,27 తేదిల్లో మరియు డిసెంబర్ 3,4 తేదిల్లో కూడా స్పెషల్ క్యాంపేయిన్ ఉంటుందని రెవెన్యు అధికారులు తెలిపారు. 18 సంవత్సరాలు నిండిన యువతీ యువకులు ఓటు హక్కును పొందాలని మరియు జాబితాలో తప్పులు ఉంటే సవరించుకోవాలని తెలిపారు. ఈ స్పెషల్ క్యాంపేయిన్‌ను సద్వినియోగం చేసుకోవాలని మండల ప్రజలకు సూచించారు. ఈ కార్యక్రమంలో డిప్యూటి తహశీల్దార్ సురేష్, హరిబాబు, రాధిక, రాణి, అనురాధ, మొగులయ్య, అనీల్, పద్మ, అనిత తదితరులు పాల్గొన్నారు.

## వీరస్వామి సేవలు చిరస్మరనీయం

*గుండాల, నవంబర్ 27 ప్రభాతవార్త :*



ప్రజాసేవలో గూడ వీరస్వామి చేసిన సేవలు చిరస్మరనీయం అని టెస్కాబ్ వైస్ చైర్మన్ గొంగిడి మహేందర్‌రెడ్డి అన్నారు. ఆదివారం ఆయన మండలంలోని సుద్దాల గ్రామంలో నిర్వహించే వీరస్వామి సంతాపసభలో పాల్గొని మాట్లాడారు. ప్రజాసేవలో క్రియాశీల పాత్ర పోశిస్తూ ప్రజల ఆదరాభిమానాలు చురగొన్నారని కొనియాడారు. ఈ సందర్భంగా ఆయన చిత్రపటానికి పలువురు నేతలు పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు దాసరి మల్లేశం, సుదగాని హరిశంకర్ గౌడ్, జిల్లా కోఆప్షన్ సభ్యులు ఎండి.ఖలీల్, మార్కెట్ వైస్ చైర్మన్ మూగల శ్రీనివాస్, నాయకులు గడ్డమీది పాండరి, చిందం ప్రకాష్, ఇమ్మడి దశరథ, అంజిరెడ్డి, మహోదయ్, వేణుగోపాల్‌రెడ్డి, బొంగు శ్రీశైలం, వంగూరి మల్లయ్య, గోపాల్‌దాస్ వెంకన్న, దార సైదులు తదితరులు పాల్గొన్నారు

## ప్రత్యేక ఓటరు నమోదు కార్యక్రమం

*ఆత్మకూర్(ఎం), నవంబర్ 27 ప్రభాతవార్త :*
మండల కేంద్రంతో పాటు అన్ని గ్రామాల్లో ఆదివారం ప్రత్యేక ఓటరు నమోదు కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా సర్పంచ్ జన్నయికొడె నగేష్ మాట్లాడుతూ 18 సంవత్సరాలు నిండిన యువతీయువకులు ఓటు హక్కు నమోదు కోసం దరఖాస్తు చేసుకోవాలని



## గ్రామ రైతులకు వంతెనతో తీరిపోయిన కష్టాలు

*హుజూర్‌నగర్‌రూరల్ నవంబర్ 27 ప్రభాతవార్త*

మండలంలోని కరక్కాయలగూడెం గ్రామ రైతులు ఆదివారం టిఆర్ఎస్ పార్టీ క్యాంప్ కార్యాలయంలో శాసన సభ్యులు శానంపూడి సైదిరెడ్డిని ఘనంగా సన్మానించారు. గ్రామంలోని 13వ కి.మీ. వద్ద రూ.49.10 లక్షలతో వంతెన నిర్మాణానికి పరిపాలన మంజూరు జివో తెచ్చినందుకు రైతులు చాలా సంతోషం వ్యక్తం చేశారు. గడిచిన 25ఏళ్ల రైతుల కలను శాసన సభ్యులు శానంపూడి సైదిరెడ్డి మూడేళ్ల కాలంలోనే పూర్తి చేసిన నియోజకవర్గ రైతుబాంధవుడని అన్నారు. ఈ కార్యక్రమంలో జడ్‌పిటిసి కొప్పుల సైదిరెడ్డి, మండలపార్టీ అధ్యక్షుడు ముడెం గోపిరెడ్డి, జిల్లా మార్కెట్ కమిటి సభ్యులు చావా వీరభద్రరావు, సర్పంచ్ కీతా జయమ్మ ధనమూర్తి,



మాజీ మార్కెట్ కమిటి చైర్మన్ కస్తాల కోటమ్మ రామయ్య, గ్రామపార్టీ అధ్యక్షుడు కృష్ణమోహన్, మాజీ వైస్ ఎంపిపి మల్లేపల్లి వీరబాబు, నాయకులు మల్లేపల్లి నర్సింహారావు, కీతా అప్పారావు, చింతకుంట్ల శ్రీనివాసరావు, కోట నగేష్, తోట నర్సింహారావు తదితరులు పాల్గొన్నారు.

## బడులు బాగు కావాలంటే పధోన్నతులు, బదిలీల ప్రక్రియ వెంటనే చేయాలి

### మన ఊరు మనబడికి రూ.3వేల కోట్ల నిధులు విడుదల చేయాలి

### ఉపాధ్యాయ ఎమ్మెల్సీ నర్సిరెడ్డి

*మిర్యాలగూడ క్రైం, నవంబర్ 27 ప్రభాతవార్త*

ఉపాధ్యాయుల పధోన్నతి, బదిలీల షెడ్యూల్‌ను ప్రభుత్వం వెంటనే ప్రకటించాలని ఉపాధ్యాయ ఎమ్మెల్సీ అలుగుబెల్లి నర్సిరెడ్డి అన్నారు. అదివారం పట్టణంలోని టిఎస్‌యుటిఎఫ్ నూతన భవనం ప్రారంభ కార్యక్రమంలో అయన పాల్గొని మాటాల్లడుతూ ప్రధానోపాధ్యాయుల పోస్టులను పధోన్నతుల ద్వారా భర్తీ చేయాలన్నారు. బడులు బాగు కావాలంటే పధోన్నతులు, బదిలీల ప్రక్రియ వెంటనే చేపట్టాలన్నారు. 2015 నుంచి ప్రధానోపాధ్యాయులను భర్తీ చేయకపోవడంతో రాష్ట్ర వ్యాప్తంగా 1940 పోస్టులు ఉన్నాయన్నారు. రాష్ట్రంలో 9వేల స్కూల్ అసిస్టెంట్, 4వేల పండిట్ పోస్టులు, పిఈటిలు పధోన్నతుల ద్వారా భర్తీ చేయాల్సి ఉందన్నారు. రాష్ట్రం 50శాతం పాఠశాలల్లో పారిశుద్ధ్యం అస్తవ్యస్తంగా ఉందన్నారు. రూ.200కోట్లను వెచ్చించి పారిశుద్ధ్యాన్ని మెరుగుపరాచలన్నారు. మన ఊరు-మన కార్యక్రమం ద్వారా నిధులు మంజూరు చేయకపోవడంతో అనేక పాఠశాలలో 30శాతం పనులు కూడ



జరగలేదన్నారు. పాఠశాలలో మౌలిక వసతుల కల్పన కోసం వెంటనే రూ.3వేల కోట్లను మంజూరు చేసి మార్చి నాటికి పనులను పూర్తి చేయాలన్నారు. విజ్ఞాన కేంద్రంగా యుటిఎఫ్ కార్యాలయం ఉపయోగపడాలని, నూతన భవన నిర్మాణానికి కృషి చేసిన టిఎస్‌యుటిఎఫ్ బాధ్యులను, ఉపాధ్యాయులను అయన అభినందిచారు. ఈ కార్యక్రమంలో బంగారయ్య, ఎంఇఒలు బాలాజీనాయక్, చత్రునాయక్, బాలునాయక్‌తో పాటు బక్క శ్రీనివాస్‌చారి, నాగమణి, శ్రీనివాస్‌రెడ్డి, జగదీష్, మంగ్యానాయక్, భీమానాయక్, వెంకన్న, పాలాయి శ్రీనివాస్, మధుసూదన్, జాకీర్‌హుసేన్, పాషా తదితరులు పాల్గొన్నారు.

## గోవా మద్యం పట్టివేత ఇద్దరిపై కేసు నమోదు

### -మిర్యాలగూడ ఎక్సైజ్ సిఐ నజీర్‌పాషా

*మిర్యాలగూడ క్రైం, నవంబర్ 27 ప్రభాతవార్త*

మిర్యాలగూడ ఎక్సైజ్‌స్టేషన్ పరిధిలోని డిప్యూటి కమీషనర్ శ్రీనివాస్‌రెడ్డి,ఎక్సైజ్ నల్లగొండ అధికారులు సంతోష్,బి.చాణక్యలు అదేశాల మేరకు గోవా నుంచి అక్రమంగా మద్యం తెచ్చి విక్రయిస్తున్న రాకేష్, నవీన్‌లను అదివారం మిర్యాలగూడ ఎక్సైజ్ పోలీసులు మిర్యాలగూడ మండలం గూడూరు శివారులో అదుపులోకి తీసుకున్నారు. సిఐ నజీర్‌పాషా తెలిపిన వివరాల ప్రకారం వాహనాల తనిఖీ చేస్తుండగా



రాకేష్, నవీన్‌లు రెండు కార్లలో వేర్వేరుగా 19 మద్యం సీసాలు తరలిస్తు పట్టుబడినట్లు పేర్కొన్నారు. నిందితులతో పాటు మద్యం సిసాలు, రెండు కార్లు సీజ్ చేసి కోర్టుకు తరలించినట్లు పేర్కొన్నారు. ఈ దాడుల్లో ఎస్‌ఐలు రామకృష్ణ, పరీవ్వీన్, వై.లావణ్య,సిబ్బంది తదితరులు

## ఒక్కరూ ఓటు నమోదు చేసుకోవాలి: అర్డీఓ

*నల్లగొండ, నవంబర్ 27 ప్రభాతవార్త*

భారతీయ ఎన్నికల సంఘం నిర్ధేశించిన విధంగా వచ్చే ఏడాదికి ఓటరు జాబితా తయారీ, ఓటర్ నమోదు ప్రక్రియ నల్లగొండ నియోజకవర్గంలో ఉద్యమరీతిలో చేపట్టాలని నల్లగొండ అర్డీఓ జయచంద్రారెడ్డి అన్నారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ ఎన్నికల సంఘం అదేశాల మేరకు శని, అదివారాల్లో పోలింగ్‌స్టేషన్‌ల వద్ద ప్రత్యేక ఓటర్ నమోదు శిబిరాలను ఏర్పాటు చేసినట్లు తెలిపారు. 18 ఏళ్లు నిండిన ప్రతి



ఒక్కరూ ఓటు నమోదు చేసుకోవాలన్నారు. నల్లగొండ, తిప్పర్తి మండలాల్లోని పోలింగ్ కేంద్రాలు 75,76,78,80 డైట్ కళాశాల, పోలింగ్ కేంద్రం 79 డిఎఫ్ఓ కార్యాలయం, పోలింగ్ కేంద్రం 265, 266 కేశరాజుపల్లి, తిప్పర్తి మండలాన్ని సందర్శించి బిఎల్‌ఓల వద్ద ఉన్న

## బిసి విద్యార్థి యువజన పోరు యాత్ర విజయవంతం చేయాలని

*మిర్యాలగూడ అర్బన్, నవంబర్ 27 ప్రభాతవార్త*

చదువు, సామాజిక న్యాయం కోసం ఈనెల 28 నుండి రాష్ట్ర వ్యాప్తంగా బిసి విద్యార్థి, యువజనులను జాగృతం చేయడం కోసం చేపట్టిన బిసి విద్యార్థి యువజన పోరు యాత్ర జయప్రదం చేయాలని బిసి సంక్షేమ సంఘం కార్యదర్శి జాజుల లింగంగౌడ్ అన్నారు. అయన మాట్లాడుతూ పాలమూరు నుండి పట్నం వరకు 42 రోజుల పాటు 42 బహిరంగ సభలు నిర్వహిస్తున్నట్లు పేర్కొన్నారు. జనవరి 8న హైద్రాబాద్‌లో వేలాది మందితో బిసి విద్యార్థి యువజనుల మహాసమ్మేళం పేరుతో ముగింపు సభ నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో బంటు వెంకటేశ్వర్లు, మహేష్‌గౌడ్, ఎర్రబెల్లి దుర్గయ్య, రాపోలు పరమేష్, ఫరూక్, జయమ్మ, జానపాటి రవి, జయరాజ్, కవిత, నర్సింహ, సావిత్రి, రామకృష్ణ, సతీష్, యోగేందర్, నాగరాజు తదితరులు పాల్గొన్నారు.



## ఆర్థిక సహాయం అందజేత

*ఆత్మకూర్(ఎం), నవంబర్ 27 ప్రభాతవార్త :*

మండలంలోని పోతురెడ్డిపల్లికి చెందిన కోల లింగమ్మ అస్వస్థతకు గురై మృతిచెందారు. ఈ సందర్భంగా సర్పంచ్ గనగాని మాదవి మల్లేశం రూ.5000 ఆర్థిక సహాయాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో టిఆర్ఎస్ గ్రామశాఖ అధ్యక్షులు జక్క మల్లారెడ్డి, మాజి సర్పంచ్ మక్తాల వెంకటయ్య, స్వామి, కోల అయిలయ్య, నర్సయ్య తదితరులు ఉన్నారు.

## మృతుని కుటుంబానికి ఆర్థిక సహాయం

*భూధాన్‌పోచంపల్లి రూరల్, నవంబర్ 27 ప్రభాతవార్త :*

మండలంలోని భీమనపల్లి గ్రామానికి చెందిన గిరిమోని ఆంజనేయులు ఇటీవల రోడ్డు ప్రమాదానికి గురై మరణించగా వారి కుటుంబానికి గ్రామస్తులు, దుర్గాకమిటి సభ్యులు, స్నేహితులు కలిసి రూ.73,800 కుటుంబానికి ఆర్థిక సహాయంగా అందజేశారు. ఈ కార్యక్రమంలో సిలివేరు నర్సింహ, చిక్క శ్రీను, సిలివేరు శేఖర్, వెంకటేశ్, పాండు, హరికిషన్, సత్తయ్య తదితరులు పాల్గొన్నారు.

## శవ పేటిక బహుకరణ

*ఆత్మకూర్ (ఎం), నవంబర్ 27 ప్రభాతవార్త :*



మండలంలోని పారుపల్లి గ్రామానికి శవపేటికను స్వర్గీయ బూడిద సోమయ్య జ్ఞాపకార్ధం ఆయన కుమారులు మాజి ఎమ్మెల్యే బూడిద బిక్షమయ్య గౌడ్, బూడిద రాములు గౌడ్‌లు ఫ్రీజర్ బాక్సును అందజేశారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ లగ్గాని రమేష్, నర్సయ్య, లక్ష్మినారాయణ, సురేందర్, రంగయ్య ఉన్నారు.

## రాష్ట్ర కార్యవర్గ సభ్యునిగా కుమారస్వామి

*ఆత్మకూర్(ఎం), నవంబర్ 27 ప్రభాతవార్త :*

భారతీయ జనతా యువమోర్చ తెలంగాణ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడిగా మండలంలోని పారుపల్లికి చెందిన దయ్యాల కుమారస్వామిని నియమిస్తూ రాష్ట్ర అధ్యక్షులు బానుప్రకాష్ ఆదేశాలు జారీ చేశారు. రాష్ట్రంలో యువమోర్చ పార్టీ అభివృద్ధికి తాను ఎల్లవేళలా కృషి చేస్తానని కుమారస్వామి అన్నారు.

## అంబేద్కర్ విగ్రహానికి వినతి

*అడ్డగూడూర్, నవంబర్ 27 ప్రభాతవార్త :*

మండల కేంద్రంలోని అంబేద్కర్ విగ్రహానికి డెమోక్రటిక్ జర్నలిస్టు ఫెడరేషన్ ఆద్వర్యంలో జాతీయ, రాష్ట్రీయ నాయకత్వం పిలుపుమేరకు అంబేద్కర్ విగ్రహాలకు పూమాల వేసి నివాళులు అర్పించి వినతిపత్రం అందజేశారు. ఈ మేరకు డిజెఎఫ్ మండల అధ్యక్షులు కడియం రవివర్మ మాట్లాడుతూ వర్కింగ్ జర్నలిస్టులందరికీ వివక్షత లేకుండా ప్రభుత్వ సంక్షేమ పథకాలను, రాయితీలను కల్పించాలని, అర్హులైన జర్నలిస్టులందరికీ అక్రేడేషన్‌తో సంబంధంలేకుండా డబుల్‌బెడ్‌రూం, దళితబంధు వంటి పథకాలను వర్తింపజేసి ఆదుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు రవివర్మతో పాటు సమ్మెట స్వామి, మహేష్, మదు, సాయి, సందీప్, సుధాకర్ తదితరులు పాల్గొన్నారు.

## వాట్సప్ గ్రూప్ ద్వారా మిత్రుల సహాయం

*అడ్డగూడూర్, నవంబర్ 27 ప్రభాతవార్త :*

మండలంలోని బొడ్డుగూడెం గ్రామానికి చెందిన సువర్ణ భర్త అనారోగ్యంతో మృతిచెందడంతో వాట్సాప్ గ్రూప్ ద్వారా విషయం తెలుసుకున్న ఆమె చిన్ననాటి మిత్రలు 1995 బ్యాచ్‌కి చెందిన పూర్వ విద్యార్థులు సువర్ణను పరామర్శించి రూ.25 వేల ఆర్థిక సహాయాన్ని అందజేశారు. సువర్ణ ఆనాటి మిత్రులను చూసి బావోద్వేగానికి గురై కన్నీటి పర్యంతమంది. ఈ కార్యక్రమంలో మెట్టు హరి, డి.రాజు, మల్లేశ్, అశోక్, సంతోష్, శ్రీమన్నరాయణ, యాదగిరి, రాజశేఖర్ తదితరులు పాల్గొన్నారు.



## అపూర్వం... ఆత్మీయం..

*బచ్చన్నపేట, నవంబరు27 ప్రభాతవార్త :*



మండలంలోని శ్రీమా గార్డెన్‌లో పోచన్నపేట జడ్పీపాఠశాల 2007-08తరగతి బ్యాచ్ పూర్వ విద్యార్థులు సమ్మేళనం నిర్వహించారు. ఆదివారంజరిగిన ఈ పూర్వ విద్యార్థుల సమ్మేళనం 15ఏళ్ల తదుపరి అందరు ఒకేవేదికపై కలిసి ఆత్మీయత చాటుకున్నారు. విద్యాబుద్ధులు నేర్పిన గురువులను పిలిపించుకుని పాదాభి వందనం చేసి చిన్ననాటి గుర్తులను జ్ఞాపకం చేసు కున్నారు. ఈ బ్యాచ్ విద్యార్థులు ఇకపై ఎవరికి ఆపద వచ్చినా ఒకరినొకరు కొంతమేర సహాయ పడాలని, తోచినంత తోడ్పాటును అందించుకోవాలని అనుకున్నారు. అందరు ఒకే వేదికపై కలిసి చిన్ననాటి పాత జ్ఞాపకాలను గుర్తుచేసుకున్నారు. ఈ కార్యక్రమంలో గురువులు మూర్తి, లక్ష్మారెడ్డి, బాల కుమార్, రవీందర్, ఐలయ్య, కిషన్, శ్రీనివాస్, అశోక్, సబిత, కవిత, సరస్వతి, పూర్వ విద్యార్థులు పాల్గొన్నారు.

## పోస్టాఫీసులో పొదుపు పథకాలపై అవగాహన

*జనగామ టౌన్, నవంబరు27 ప్రభాతవార్త :*




పోస్టాఫీసులో లభించే వివిధ పథకాలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని జనగామ అసిస్టెంట్ సూపరింటెండెంట్ పశ్చిమ సబ్ డివిజన్ అధికారి మూల రమాదేవి కోరారు. జనగామ పట్టణంలోని సంతోషిమాత గుడి ఆవరణలో ఏర్పాటు చేసిన అవగాహన సదస్సులో మూల రమాదేవి హాజరై మాట్లాడుతూ పోస్టాఫీసులో వివిధరకాల సేవింగ్ బానయంక్ అకౌంట్లు, రికరింగ్ డిపాజిట్‌లు, టైమ్ డిపాజిట్లు, సుకన్య సమృద్ధి యోజన, మంత్లీ ఇన్‌కం స్కీం, పబ్లిక్ ప్రావిడెంట్ ఫండ్, నేషనల్ సేవింగ్ సర్టిఫికెట్, కిసాన్ వికాస పత్రం, సీనియర్ సిటిజన్‌సేవింగ్‌స్కీం, పోస్టల్ లైఫ్ ఇన్సూరెన్స, గ్రామీణ తపాల జీవితబీమా, ప్రధానమంత్రి సురక్ష బీమా యోజన, ప్రధానమంత్రి జీవనజ్యోతి బీమా యోజన, అటల్‌పెన్షన్ యోజన తదితర పథకాలపట్ల పూర్తి అవగాహన కలిగేలా వాటి గురించి వివరించారు. అలాగే పోస్టల్‌సేవలు, ఇండియన్‌పోస్టల్ పేమేంట్స్ బ్యాంక్‌సేవల గురించి కూడా పూర్తి అవగాహన కల్పించినట్లు తెలిపారు. కార్యక్రమంలో జనగామ హెడ్‌పోస్టాఫీస్, బచ్చన్నపేట, మద్దూరు, జనగామబజార్, చేర్యాల, ముస్త్యాల, మర్రిముచ్చాల, పెంబర్తి సబ్‌పోస్ట్‌మాస్టర్లు, బ్రాంచ్ పోస్ట్‌మాస్టర్లు, జనగామ మెంబర్ ఓవర్‌సీర్స్ తదితరులు పాల్గొన్నారు.

## శ్రీకాంత్ కుటుంబానికి ఆర్థికసహాయం

*పాలకుర్తి, నవంబరు27 ప్రభాతవార్త :*

మండలంలోని తొర్రూరు గ్రామానికి చెందిన పసులాది శ్రీకాంత్ ఇటీవల ప్రమాదవశాత్తు మరణించడంతో ఆ కుటుంబానికి మహాత్మా హెల్పింగ్ హ్యాండ్స్ వ్యవస్థాపకులు గంటా రవీందర్ ఆరువేల రూపాయలు ఆర్థికసహాయం ఆదివారం అందచేశారు. అదేవిధంగా మండలంలోని గూడూరు గ్రామంలో ఇటీవల రామస్వామి మరణించడంతో చుక్కారామయ్య ఫౌండేషన్ ద్వారా 50కిలోల బియ్యం అందించారు. ముత్తారం గ్రామంలో భిక్షపతి మరణించడంతో తోటి మిత్రులు కుటుంబానికి చేయూత ఇచ్చి 20వేలు అందచేశారు. ఈ కార్యక్రమంలో ఆయా గ్రామాల సర్పంచ్‌లు నాయిని మల్లారెడ్డి, కొంరయ్య, రామయ్య ఫౌండేషన్ అధ్యక్షుడు ఎం.పుల్లయ్య తదితరులు పాల్గొన్నారు.

## నాటి జ్ఞాపకాలే నేటి తీపి గుర్తులు

*నెక్కొండ, నవంబర్ 27, ప్రభాతవార్త*

మండలంలోని సుమంగళి ఫంక్షన్ హాల్‌లో ఆదివారం 1987- 1988 బ్యాచ్ పూర్వ విద్యార్థులు బ్యాచ్ పూర్వ విద్యార్థులు 34 సంవత్సరాల తర్వాత ఆత్మీయ సమ్మేళన కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. పేదరికంలో ఉన్న స్నేహితురాలికి రూ.27వేల ఆర్థిక సహాయం అందించారు. అనంతరం పూర్వ విద్యార్థులు మాట్లాడుతూ భవిష్యత్‌లో పాఠశాలకు లక్షరూపాయల శాశ్వత పనులు చేయుటకు తీర్మాణించారు. ఈ కార్యక్రమంలో లోడి ఎస్.పవన్‌కుమార్, పెండ్యా హరి, ప్రసాద్, కొమ్ము రాజేందర్, తోట కృష్ణ, తాళ్లూరి నరసింహస్వామి, ఇండ్ల రవి, బోనాల సాంబయ్య, చీకటి రవి, వి.రమణ, బాలు, సర్వేశ్, ఎం. అరుణ, భూక్య వీరమ్మ, వసంత, ధనలక్ష్మి, స్వరూప, నీలరాని, పద్మ హాఫీజ్ తదితరులు పాల్గొన్నారు.

## అభివృద్ధికి నోచని గోపాల్‌స్వామి తండా..
## - పట్టించుకోని పాలకులు... అధికారులు..

*రఘునాథపల్లి, నవంబరు27 ప్రభాతవార్త :*

రఘునాథపల్లి మండలంలోని గోవర్ధనగిరి గ్రామపంచాయతీ పరిధిలో గోపాలస్వామి తండాలోని గిరిజనులు అభివృద్ధికి నోచుకోక ఆమడదూరంలో ఉన్న పాలకులు పట్టించుకోవడం లేదని జనగామ జిల్లా సేవాలాల్ సేన జిల్లా కమిటీ సందర్శించి తండాలో ఉన్న సమస్యలను పరిశీలించి తండా వాసులతో సమావేశం ఏర్పాటు చేశారు. ఈసందర్భంగా వారు తమ తండాసమస్యలను తెలియచేశారు. ప్రధానంగా సర్పంచ్ తండా అభివృద్ధి విషయంలో తండాలోనెలకొన్న సమస్యలపై పలుమార్లు చెప్పుకున్నా పట్టించుకోవడం లేదని వారు ఆవేదన వ్యక్తంచేశారు. తమకు కనీస మౌలిక వసతులు లేని పరిస్థితిలో ఉన్నా స్పందించకుండా నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని అదేవిధంగా జాతీయ రహదారి నుంచి కోతులకుంట చెరువుకట్ట మీదుగా గోపాల్‌స్వామి తండాకు వచ్చే మట్టిరోడ్డు సుమారులు నాలుగు కిలోమీటర్ల దూరం మట్టిరోడ్డు ద్వారానే వ్యవసాయ పనులకు, నిత్యావసరాలకు, విద్యార్థులు పాఠశాలకు, కళాశాలకు వెళ్లాలని,రోడ్డుకు ఇరువైపులా కంచెట్లుపెరిగి మరమ్మతులేనికారణంగా గుంతలు ఏర్పడి ప్రమాదాలకు గురవుతున్నామన్నారు. వర్షాకాలంలో బురదమయం, గుంతలతో ద్విచక్రవాహనాలు రాలేక కనీసం కాలినడకన కూడా వెళ్లలేని దుర్భర స్థితి ఏర్పడుతుందని ఆవేదనవ్యక్తంచేశారు. అనారోగ్యం సమస్యలు తలెత్తితే తండాకు 108అంబులెన్స్ వాహనం రాలేని పరిస్థితిలో ఉందన్నారు. తండాకు స్కూల్ బస్సులు కనీసం ప్రైవేటు వాహనాలు కూడా రాకపోవడంతో వాహనాలకోసం బస్సుకోసం విద్యార్థులందరు గోవర్ధనగిరి స్టేజీ వరకు నడుచుకుంటు వెళ్లుతూ ఇబ్బందులకు గురవుతున్నామన్నారు. తండాలో నీటి నిల్వతో ఈగలు, దోమలతో అనేక రోగాల పాలవుతున్నామని తెలిపారు. ఇప్పటికైనా తండా సమస్యలపై సంబంధిత అధికారులు స్థానిక ప్రజాప్రతినిధులు స్పందించి చొరవ తీసుకుని మౌళిక వసతులు కల్పించి వెంటనే తండాలకు బీటిరోడ్డు మంజూరుచేసి నిర్మాణం చేపట్టాలని సేవాలాల్‌సేన జిల్లా కమిటీ తరుపున డిమాండ్‌చేశారు. సమావేశంలో సేవాలాల్‌సేన జిల్లా అధ్యక్షులు ధరావత్ శంకర్‌నాయక్, జిల్లా ఉపాధ్యక్షులు బానోతు మహేందర్‌నాయక్, భూక్యరాజునాయక్, జిల్లా ప్రధాన కార్యదర్శి కుర్ర రంగయ్యనాయక్, సృజన్‌నాయక్, బానోతు శ్రీనివాస్‌నాయక్, బానోతు విజయ్‌కుమార్, ధరావత్‌రవి, భూక్య మురళి, బానోతు ప్రశాంత్, జాటుతోనరసింహ, రామన్న పాల్గొన్నారు. ఒటు పాండు, పిట్టల కుమార్, శాడ ఎల్లయ్య తదితరులు పాల్గొన్నారు.

## వికలాంగుల సంక్షేమశాఖ విలీనం రద్దుచేయాలి

*స్టేషన్‌ఘన్‌పూర్, నవంబరు27 ప్రభాతవార్త :*

వికలాంగుల సంక్షేమ వాఖ విలీనం వెంటనే రద్దుచేయాలని ఎన్పీఆర్‌డీ జనగామ జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ తోట సురేందర్ పిలుపునిచ్చారు. ఆదివారం స్టేషన్‌ఘన్‌పూర్ మండలంలోని కొత్తపల్లి గ్రామంలో పోచమ్మ గుడి ప్రాంగణం వద్ద అలాగే తాటికొండ గ్రామంలో శివాలయం ప్రాంగణం వద్ద ఆయా గ్రామాల సంఘం మండల నాయకులు గండిరాజు, పులిగిల్ల రాజయ్యల అధ్యక్షతన సంఘం గ్రామ కమిటీల సమావేశం ఏర్పాటు చేయడం జరిగింది. ఈ సమావేశాలకు ఎన్పిఆర్‌డీ జనగామ జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ తోట సురేందర్ ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడుతూ 1983సంవత్సరంలో ఆనాటి సీఎం ఎన్‌టీఆర్ వికలాంగుల సంక్షేమం ఆలోచించి వికలాంగులకు ప్రత్యేక శాఖ ఉండాలని ఏర్పాటు జరిగిందన్నారు. కానీ కేసీఆర్ ప్రభుత్వంపై ఉద్యోగుల భారం ఎక్కువ అవుతుందని శాఖల విలీనంతో వికలాంగుల సంక్షేమశాఖలో విలీనం చేసి వికలాంగుల జీవితాలతో ఆటలాడుకుంటున్నారని ఆవేదన వ్యక్తంచేశారు. ఇప్పటికైనా సీఎం కేసీఆర్ స్పందించి వికాంగుల సంక్షేమశాఖ విలీనం రద్దుచేయాలని లేకుంటే రానున్న ఎన్నికల్లో కేసీఆర్‌కు పతనం తప్పదని హెచ్చరించారు. అదేవిధంగా తెలంగాణ గడ్డపై ఎన్పీఆర్‌డీ అఖిలభారత 3వ వహాసభలు డిసెంబరు 26, 27, 28తేదీల్లో హైదరాబాద్‌లో నిర్వహిస్తున్నామని వికలాంగులు సభకు అధికసంఖ్యలో హాజరై జయప్రదం చేయాలన్నారు. కార్యక్రమంలో మండల గౌరవ అధ్యక్షుడు పిట్టల కుమారస్వామి, కార్యదర్శి ఆకారపు కుమార్, సహాయ కార్యదర్శి రడపాక యాదగిరి, మండల నాయకులు కామల శ్రీనివాస్, కొత్తపల్లి గ్రామ నాయకులు గండిరాజు, గోవిందురాజు, ధారా అరుణ, తాటికొండ గ్రామ నాయకులు ప్రతాపగిరి రవికుమార్, గాదె రాములు, అనంతపురం బుచ్చయ్య, రడపాక యశోద, పాల్గొన్నారు.



## అమరుల త్యాగంవల్ల కేసీఆర్ కుటుంబానికి లబ్ధి చేకూరింది

*స్టేషన్‌ఘన్‌పూర్, నవంబరు27 ప్రభాతవార్త :*

ఎంతోమంది అమరుల ప్రాణత్యాగం వల్ల తెలంగాణ రాష్ట్రం ఏర్పడ్డదని, దాని ఫలితం కేసీఆర్ కుటుంబానికి లబ్ధి చేకూరిందని బీజేపీ జిల్లా అధ్యక్షులు ఆరుట్ల దశమంత్‌రెడ్డి తెలిపారు. ఆదివారం స్టేషన్‌ఘన్‌పూర్ డివిజన్‌కేంద్రంలోని శ్రీరస్తు ఫంక్షన్‌హాల్‌లో రాష్ట్రనాయకులు బొజ్జపల్లిసుభాష్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన బీజేపీ జిల్లా కార్యవర్గ సమావేశానికి దశమంత్‌రెడ్డి ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. తెలంగాణ రాష్ట్ర ప్రజలను మాయ మాటలతో మాయచేస్తున్న సీఎం కేసీఆర్ నియంత పాలనకుచరమగీతం పాడే రోజులు దగ్గరపడ్డాయని అన్నారు. ఎన్నికలు వచ్చినప్పుడు మాత్రమే కేసీఆర్‌కు దళితబంధు, గిరిజన బంధు, నిరుద్యోగ భృతి గుర్తుకు వస్తాయని విమర్శించారు. రానున్న ఎన్నికల్లో బీజేపీ గెలుపే లక్ష్యంగా ప్రతీ కార్యకర్త కృషిచేయాలని ఆయన పిలుపునిచ్చారు. సమావేశంలో బీజేపీ జిల్లా ఇన్‌చార్జి పాపారావు, రాష్ట్ర నాయకులు కేవీఎల్‌ఎన్.రెడ్డి, రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు ఉడుగుల రమేష్, జిల్లా కార్యదర్శులు శివరాజ్‌యాదవ్, వరంగల్ పార్లమెంట్ కో కన్వీనర్ ఇనుగాల యుగంధర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



## పూర్వ విద్యార్థుల అపూర్వ సమ్మేళనం

*రఘునాథపల్లి, నవంబరు27 ప్రభాతవార్త :*

మండలంలోని ఖిలాషాపురం జడ్పీ హైస్కూల్‌లో నాలుగు దశాబ్దాల అనంతరం పదవ తరగతి విద్యనభ్యసించిన 1982-83బ్యాచ్‌కు చెందిన పూర్వ విద్యార్థుల అపూర్వ సమ్మేళనం ఆదివారం జరిగింది. ఈ సందర్భంగా ఆనాడు విద్యాబుద్ధులు నేర్పించిన ఆనాటి ఉపాధ్యాయులైన చాడ వెంకట రామ్‌రెడ్డి, ఎర్ర హనుమంతరావు, దామోదర్‌రెడ్డి పరమాత్మ, రాజేంద్ర పసాద్, శ్రీనివాసరావు, మిర్యాల రమేష్‌లను వారు ఘనంగా సత్కరించి పాదాభివందనం చేశారు. పూర్వ విద్యార్థులంతా ఒక్కచోట చేరి ఆనాటి గత స్మృతులను గుర్తుచేసుకుని సంతోషం వ్యక్తంచేశారు. అనంతరం వారి మనో భావాలను ఒకరినొకరు పంచుకుని హర్షం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో పూర్వ విద్యార్థులైన బాల్నె రమేష్, మంగు భాస్కర్, ఆకుల సత్య నారాయణ, శ్రీభాష్యంమధుమోహన్, రాజశ్రీ, నాగరాణి, పాల్గొన్నారు.



## ఒకేచోట మూడుతరాల కుటుంబ సభ్యులు

*బచ్చన్నపేట, నవంబరు27 ప్రభాతవార్త :*

బంధాలు, బంధుత్వాలు పలుచగా అవుతున్న ప్రస్తుత పరిస్థితులలో జనగామ పట్టణానికి చెందిన బుస్సా సిద్దయ్య-వెంకటమ్మ కుటుంబ సభ్యులు ఆదివారం బచ్చన్నపేట మండలం కొడ్వటూరు గ్రామంలో అత్యంత ఆనందోత్సాహాల నడుమ ఆత్మీయ సమ్మేళనం కార్యక్రమాన్ని ఘనంగా జరుపుకున్నారు. ఈసందర్భంగా మూడు తరాల కుటుంబీకులు కలుసుకుని ఆత్మీయ అనుభూతి పొందారు. వారికి ఆరుగురు కుమారులు, నలుగురు కుమార్తెలు ఉన్నారు. వారి సంతానం 188మంది కలుసుకుని ఆడి పాడి ఉల్లాసంగా గడిపారు. కార్యక్రమంలో బుస్సా నాగమల్లయ్య, అల్లాడి మోహన్‌రావు, జిల్లా మల్లేశం, దాసబాబురావు, బుస్సా సిద్దేశ్వర్, కంచర్ల సిద్దేశ్వర్ తదితరులు పాల్గొన్నారు.



## చెడు వ్యసనాలకు బానిసలు కావద్దు

**- అవగాహన సదస్సులో పట్టణ సిఐ సతీష్**

*మహబూబాబాద్, నవంబర్ 27, ప్రభాతవార్త:*

సమాజంలో కొంతమంది తాగుడుకు బానిస కావటం వలన చెడు మార్గాల వైపు ఆలోచనలు చేస్తున్నారని మానుకోట పట్టణ సిఐ సతీష్ అన్నారు. ఆదివారం జిల్లా కేంద్రంలోని నలంద డిగ్రీ కళాశాల ఆవరణలో ఈవ్‌టీజింగ్‌పై విద్యార్థులకు అవగాహన సదస్సు నిర్వహించారు. అనంతరం సిఐ మాట్లాడుతూ యువత చెడు మార్గం వైపు ఆలోచన చేస్తున్నారంటే వారిలో తాగుడుకు బానిస అవటమే కారణమని, దీంతో చెడు మార్గంలో పయనించి వారి జీవితాలను నాశనం చేసుకొంటున్నారన్నారు. ఇలాంటి సమయంలో అనేక ప్రమాదాలతో పాటు చట్టవ్యతిరేకమైన కార్యకలాపాలకు పాల్పడుతున్నారని అదేవిధంగా యువత చదువుతో పాటు జీవితానికి సంబంధించిన మంచి మార్గంలో పయనించాలని అప్పుడే సమాజంలో మంచి గుర్తింపు వస్తుందన్నారు. యువత గంజాయి, గుట్కా, సిగరేట్, ఇతర చెడు వ్యసనాలకు పాల్పడకుండా తమ జీవితాలను తీర్చిదిద్దుకోవాలని కోరారు. ఈ అవగాహన సదస్సులో కళాశాల కరస్పాండెంట్ డా॥ డోలి సత్యనారాయణ, పట్టణ ఎస్ఐ గోపి, ప్రిన్సిపల్ కృష్ణప్రసాద్, మాలమహానాడు రాష్ట్ర అధ్యక్షులు పిల్ల సుధాకర్, విద్యార్థులు, అధ్యాపకులు, తదితరులు పాల్గొన్నారు.



## కుల నిర్మూలన కోసం ప్రతి ఒక్కరు కృషి చేయాలి

**- రిజర్వేషన్లకు వ్యతిరేకి కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం**

**- కుల వివక్ష వ్యతిరేక పోరాట సమితి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి తప్పెట్ల స్కైలా బాబు**

*మహబూబాబాద్ రూరల్, నవంబర్ 27, ప్రభాతవార్త:*

బడుగు, బలహీన వర్గాల రిజర్వేషన్లకు బద్ధ వ్యతిరేకి కేంద్రంలో ఉన్న బిజెపి ప్రభుత్వమని దేశంలోనే బిజెపి పాలిత రాష్ట్రాలలో దళితులపై రోజురోజుకు హింస పెరుగుతుందని కుల వివక్ష వ్యతిరేక పోరాట సమితి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి తప్పెట్ల స్కైలా బాబు అన్నారు. ఆదివారం జిల్లా కేంద్రంలోని పెరుమాళ్ల జగన్నాథం కార్యాలయంలో కెవిపిఎస్ జిల్లా స్థాయి సామాజిక రాజకీయ శిక్షణా తరగతులను జిల్లా కార్యదర్శి దుడ్డెల రామ్మూర్తి అధ్యక్షతన నిర్వహించారు. ఈ సందర్భంగా స్కైలాబాబు మాట్లాడుతూ కుల నిర్మూలన కోసం ప్రతి ఒక్కరు బాధ్యతగా కృషి చేయడమే కాకుండా సమరశీల పోరాటాలకు సిద్ధం కావాలన్నారు. ప్రతి కార్యకర్త అంబేద్కర్ స్ఫూర్తితో జాతి రక్షణ కొరకు సైనికులుగా పనిచేయాలని, అదేవిధంగా రాష్ట్రంలో 116 రకాల కుల వివక్ష రూపాలు నేటికి కొనసాగుతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. మనుధర్మాన్ని కూకటివేళ్లతో పెకిలించివేయాలని కోరారు. దళితులపై జరుగుతున్న దాడులను అరికట్టడంలో పాలకులు విఫలమయ్యారని, కులమత రాహిత్యాలు చేయడంలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు పోటీపడుతున్నాయన్నారు. ప్రజల మధ్య అంతరాలు సృష్టించి, విభజించి పాలిస్తూ విద్వేషాలు రెచ్చగొట్టి పాలన సాగించడం సిగ్గుచేటన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు యనమల కిరణ్, జిన్నా లచ్చయ్య, మందుల మహేందర్, మందుల యాకూబ్, నీడిగొండి చంటి, బిర్రు కిరణ్, అక్కి ప్రశాంత్, రాయకంటి సమ్మయ్య, మచ్చా వెంకన్న, తదితరులు పాల్గొన్నారు.



## అకాడమిక్ టాస్క్‌ఫోర్సు ఉత్తర్వులను నిలిపివేయాలి

**- ఎస్సీ, ఎస్టీ ఉపాధ్యాయ సంఘం జిల్లా అధ్యక్షులు చాగంటి ప్రభాకర్**

*మహబూబాబాద్ అగ్రికల్చర్, నవంబర్ 27, ప్రభాతవార్త:*

రాష్ట్ర వ్యాప్తంగా పనిచేస్తున్న ఉపాధ్యాయులపై ఎఫ్ఎల్ఎన్ కార్యక్రమం పరిశీలన పేరుతో హడలెత్తిస్తున్న అకాడమిక్ టాస్క్‌ఫోర్సు ఉత్తర్వులను నిలిపివేయాలని ఎస్సీ, ఎస్టీ ఉపాధ్యాయ సంఘం జిల్లా అధ్యక్షులు చాగంటి ప్రభాకర్ అన్నారు. ఆదివారం జిల్లా కేంద్రంలోని సంఘ కార్యాలయంలో జిల్లా కార్యదర్శి ధరావత్ భద్రు నాయక్ అధ్యక్షతన సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మారుమూల ప్రాంతాలలో కనీస సౌకర్యాలు లేకున్నా గ్రామాలలో పనిచేస్తున్న ఎస్జీటి ఉపాధ్యాయులకు ప్రాథమిక పాఠశాలలో కనీస వసతులు కల్పించకుండా, తగినంత మంది ఉపాధ్యాయులు లేకుండా విద్యార్థుల సామర్థ్యాలను ఎలా పెంపొందింపచేయాలో అధికారులు చెప్పాలని డిమాండ్ చేశారు. ఈ



## రాష్ట్ర మహాసభలను జయప్రదం చేయాలి

*మహబూబాబాద్ రూరల్, నవంబర్ 27, ప్రభాతవార్త:*

విద్యార్థులు ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారం కోసం జాతీయ నూతన విద్యా విధానం పేరుతో మోడీ ప్రభుత్వం చేస్తున్న కుట్రలను తిప్పికొట్టడానికి విద్యార్థి లోకం ఏకం కావాలని ప్రగతిశీల ప్రజాస్వామ్య విద్యార్థి సంఘం జిల్లా అధ్యక్షులు చెదల ప్రశాంత్ అన్నారు. ఆదివారం జిల్లా కేంద్రంలోని నలంద డిగ్రీ కళాశాలలో వచ్చే నెల 7,8 తేదీలలో హైద్రాబాద్‌లో నిర్వహించే రాష్ట్ర మహాసభలను జయప్రదం చేయాలని సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యారంగ సమస్యలపై ఈ సభల ద్వారా చర్చించి భవిష్యత్తు ఉద్యమాల వైపు విద్యార్థిలోకం సిద్ధంగా ఉండాలని కోరారు. అనంతరం జిల్లా ఉపాధ్యక్షులు రాచకొండ ఉదయ్ మాట్లాడుతూ నేడు మహబూబాబాద్ జిల్లా కేంద్రంలో సంఘ జిల్లా 16వ మహాసభలను నిర్వహిస్తున్నామని తెలిపారు. ఈ సమావేశంలో సంతోష్, శేఖర్, పాషా, లింగన్న, రాజేందర్, నవీన్, లత, మమత, శ్రీను, మహేష్, పాల్గొన్నారు.




## పూర్వవిద్యార్థుల సమ్మేళనం

*కురవి, నవంబర్ 27, ప్రభాతవార్త:*

మండలంలోని బలపాల గ్రామంలో 1988 నాటి పదవ తరగతి విద్యార్థులు ఆదివారం పూర్వ విద్యార్థుల సమ్మేళనం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆనాటి ఉపాధ్యాయులతో పాటు సర్పంచ్ ముళ్ల ప్రమీల రమేష్‌ను శాలువాతో సత్కరించారు. ఆనాటి 50 మంది పదవ తరగతి సభ్యులు సమ్మేళనంలో గత స్మృతులను నెమరు వేసుకుంటున్నారు. అదేవిధంగా బలపాలకు చెందిన పేద విద్యార్థులకు 10 వేల ఆర్థికసాయం అందచేశారు. ఈ కార్యక్రమంలో కె. భిక్షపతి, రామయ్య, దామోదర్ రెడ్డి, సాధిక్, నెల్లూరి నాగేశ్వరరావు, మొగలిచర్ల నాగేశ్వరరావు, వెంకటేశ్వర్లు, పద్మ, సునిత, కరుణ, కృష్ణ లీలాదేవి, ఉమారాణి, పాల్గొన్నారు.



## మృతుడి కుటుంబానికి ఎంపిటిసి నాగమణి 50కేజీల బియ్యం అందజేత

*గార్ల, నవంబర్27 ప్రభాతవార్త:*

ఇటీవల మండల పరిధిలోని పుల్లూరు గ్రామానికి చెందిన కాంగ్రేస్ పార్టీ కార్యకర్త కొత్తపల్లి నాగేశ్వరరావు అనారోగ్యంతో మృతిచెందగా ఆదివారం సీతంపేట ఎంపిటిసి, ఇల్లందు నియోజకవర్గ కాంగ్రేస్ నాయకురాలు గుండెబోయిన నాగమణి పార్టీ సీనియర్ నాయకులు సురపురెడ్డి వెంకటరెడ్డి, నాయకులతో కలిసి పుల్లూరు గ్రామంలోని నివాసంలో మృతుడి కుటుంబాన్ని పరామర్శించారు. ఈసందర్భంగా మృతుడి చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళ్ళు అర్పించి కుటుంబ సభ్యులకు 50కేజీల బియ్యాన్ని అందించారు. మృతికి గల కారణాలను తెలుసుకొని ఇంటిపెద్దదిక్కు దూర ం కావడం విచారకరమని, ధైర్యంగా ఉండాలని, కష్టకాలంలో సైతం చెదరకుండా పార్టీజెండాను మోస్తు పార్టీనిబంధనలకు అనుగుణంగా పార్టీని అంటుపెట్టుకొని ఉంటు ప్రతిష్టతను కాపాడుతున్న ప్రతికార్యకర్తకు కాంగ్రేస్ పార్టీ ఎల్లవేళల అన్నివిధాల అండగా నిలుస్తుందని, అధైర్యపడవద్దని మనోధైర్యం అందించారు. పరామర్శించి బియ్యం అందజేసినందుకు కుటుంబ సభ్యులు కృతజ్ఞతలు తెలిపారు. ఈకార్యక్రమంలో పార్టీ నాయకులు సురపురెడ్డి వెంకటరెడ్డి, నవీన్, శ్రీను, రాజయ్య, పుల్లయ్య, తదితరులున్నారు.



## రైతుసంఘం జిల్లా మహాసభలకు తరలిన రైతులు

*గార్ల, నవంబర్27 ప్రభాతవార్త:*

కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అవలంభిస్తున్న ప్రజావ్యతిరేక విధానాలను నిరసిస్తు తలపెట్టే భవిష్యత్ ఉద్యమాల కార్యాచరణలపై నల్గొండ పట్టణంలో సంఘం ఆద్వర్యంలో నిర్వహించతలపెట్టిన తెలంగాణ రైతు రాష్ట్రమహాసభలకు మండల పరిధిలోని నాయకులు, రైతులు తరలి బయలుదేరారు. ఆదివారం మహసభలకు ఏర్పాటు చేసిన బస్ తెలంగాణ రైతుసంఘం గౌరవ అద్యక్షులు కందునూరి శ్రీనివాస్ జెండాను ఊపి బయలుదేరుతున్న బస్సును ప్రారంభించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతు మండల పరిధి నుండి సంఘం నాయకులు, రైతులు సుమారు 50మంది ప్రతినిధులు మహసభలకు బయలుదేరారన్నారు. ప్రభుత్వాల రైతు, ప్రజావ్యతిరేక విధానాలపై రాష్ట్రమహసభలలో చర్చించనున్నట్లు, తీసుకోవాల్సిన నిర్ణయాలు, భవిష్యత్ కార్యచరణలపై తుదినిర్ణయాలు చేపడుతారన్నారు. మహసభలకు బయలుదేరినవారిలో మండల నాయకులు గడ్డిపాటి రాజారావు, మేధరమెట్ల గిరిప్రసాద్, ఇమ్మడి గోవిందు, ఉపసర్పంచ్‌లు కందునూరి ఉమామహేశ్వరావు, బొబ్బ ఉపేందర్‌రెడ్డి, వంగూరి పెద్ద వెంకటేశ్వర్లు, శ్రీను, లక్ష్మయ్య, వెంకటరెడ్డి, బాల, నాగరాజు, అశోక్, లక్ష్మీ, బుజ్జి, తదితరులున్నారు.



## నూతన పరిజ్ఞానాన్ని పెంపొందించుకోవాలి

*దుగ్గొండి, నవంబర్ 27, ప్రభాతవార్త*

మారుతున్న సమాజానికి అనుగుణంగా నూతన పరిజ్ఞానాన్ని పెంపొందించుకోవాలని జిల్లా సైన్స్ అధికారి డాక్టర్ శ్రీనివాస్ అన్నారు. మండలంలోని గిర్నిబావి న్యూ విజన్ పాఠశాలలో ఆదివారం జిల్లా స్థాయి చెకుముఖి పోటీలను నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి విద్యార్థి శాస్త్రజ్ఞుడిగా ఎదగాలన్నారు. విద్యార్థులు పట్టుదలతో చదివితే ఉత్తమ ఫలితాలు వస్తాయన్నారు. చిన్ననాటి నుండి ఏదో ఒకటి సాధించాలని తపన ఉండాలన్నారు.

# ఘనంగా అయ్యప్ప మండల మహాపడిపూజ

*భువనగిరి, నవంబర్ 27 ప్రభాతవార్త :*

పట్టణంలోని మార్కెట్ యార్డులో ఏర్పాటు చేసిన అయ్యప్ప మండల మహాపడిపూజను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మోహన్‌దాస్ గురుస్వామి, దాసోజు విశ్వరూప గురుస్వామి, ఎన్‌విడి నాగేశ్వర్‌రావు గురుస్వామి సౌజన్యంతో చెన్న మహేష్ గురుస్వాముల ఆద్వర్యంలో అంగరంగ వైభవంగా హరిహరపుత్రుని మహాపడిపూజ వైభవోపేతంగా నిర్వహించారు. ఈ సంరద్భంగా గణపతి పూజతో మొదలుకుని అష్టాదశ పూజలు నిర్వహించి స్వామివారికి పంచామృతాలతో అభిషేకాలు నిర్వహించారు. ఈ సందర్భంగా పెద్దగంజ్ యార్డు ప్రాంతం షెరనుగోషలతో దద్దరిల్లింది. స్వామివారి పల్లకీ సేవ మెయిన్‌రోడ్డు గుండా పూజ కార్యక్రమం ప్రాంగణం వరకు రకరకాల పూలతో పల్లకీ సేవ నిర్వహించిన అనంతరం కలుషాభిషేకం నిర్వహించారు. అనంతరం స్వామివారికి పదునెట్టాంబడి పూజ కార్యక్రమం నిర్వహించారు. అనంతరం అల్పాహార వితరణ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో వార్డు అద్యక్షులు గాదె శ్రీను, కల్లెం వెంకటేశ్ గురుస్వామి, ఏదులాబాద్ కృష్ణ గురుస్వామి, మత్స్య



నర్సింహగౌడ్, ప్రకాష్, రాంపల్లి చంద్రం, పుట్ట లింగం, కౌన్సిలర్ చెన్న స్వాతి మహేష్, మంచికొండ నవీన్‌కుమార్, బెలిదె శ్రీనివాస్, చీకటిమల్ల రాములు, ఆకుల పరమేష్, తన్నీరు శ్రీనివాస్, నరాల జంగయ్య, మొలుగు లక్ష్మయ్య తదితరులు పాల్గొన్నారు.

# తప్పుడు ప్రచారాలు మాని అభివృద్ధి చేయండి

**రాజపేట, నవంబర్ 27 ప్రభాతవార్త**

తప్పుడు ప్రచారాలతో టిఆర్ఎస్ పార్టీ పబ్బం గడుపుకుంటూ కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలను అయోమయానికి గురి చేసే విధానాలు మానుకోవాలని రఘునాథపురం గ్రామం కాంగ్రెస్ కు కంచుకోట అని వచ్చే ఎన్నికల్లో రఘునాథపురం గ్రామం ప్రజలు కాంగ్రెస్ కు బ్రహ్మరథం పట్టుకుంటూ పట్టం కడతారని తెలంగాణ రాష్ట్ర రైతు విభాగం కాంగ్రెస్ పార్టీ కార్యదర్శి బుడిగే పెంటయ్య గౌడ్ అన్నారు. ఆదివారం రాజాపేట లో కాంగ్రెస్ పార్టీ ముఖ్య కార్యకర్తల సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. కేవలం ఆరుగురు వ్యక్తులు కాంగ్రెస్ పార్టీ నుండి టిఆర్ఎస్ లో చేరగా 400 మంది చేరారని తప్పుడు ప్రచారం చేయడం వారికే నష్టమన్నారు. లోక శ్రీశైలం, మల్లికార్జున్ అనే వ్యక్తులు వ్యాపారులని కాంగ్రెస్ పార్టీకి చెందిన వారు కాదని గుర్తు చేశారు. నాలుగు రోజుల నుండి క్యాంపులో నిర్వహించి, నానా తిప్పలు పడి బ్రతిమిలాడిన రఘునాథపురం కాంగ్రెస్ పార్టీ నుండి టిఆర్ఎస్ లో చేరేందుకు సుముఖంగా లేకపోవడంతో గ్రామంలో ఉన్న వారి పేర్లు కూడా చేరినట్లు రాసి వారి దిగజారుడుతనానికి వారే నిదర్శనమయ్యారన్నారు. గతంలో కాంగ్రెస్ పార్టీకి పట్టం కట్టిన రఘునాథపురం వాసులు వచ్చే ఎన్నికల్లో అంతకంటే ఎక్కువ మెజార్టీతో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులను ఓటర్లు హక్కుల చేర్చుకొనున్నారని అన్నారు. మండలం గా ప్రకటించాలని ప్రజల సమస్యలు పరిష్కరించాలని గ్రామంలోని సమస్యల పరిష్కారం కోసం ప్రత్యేకంగా నిధులు కేటాయించాలని రెండవ భీమండి అయినా రఘునాథపురంకు సిరిసిల్ల ప్యాకేజీ ప్రకటించి పద్మశాలీలకు న్యాయం చేయాలని అధిక జనాభా ఉన్న రఘునాథపురం గ్రామంలో వలసల నివారణ కోసం ప్రత్యేకంగా చర్యలు తీసుకోవాలని టిఆర్ఎస్ ప్రభుత్వాన్ని కోరారు. రఘునాథపురం కాంగ్రెస్ పార్టీ కంచుకోట కావడంతో భయంతోనే అబద్ధపు చేరికలు ప్రచారం చేసుకుంటున్నారని పెంటయ్య గౌడ్ విమర్శించారు. యాదగిరిగుట్ట కౌన్సిలర్లకు తప్పుడు మార్గంలో టిఆర్ఎస్ లో చేర్చుకోగా వెంటనే బయటకు వచ్చి టిఆర్ఎస్ కుట్రలు బహిర్గతం చేశారని ఇకనైనా ఇలాంటి చర్యలు మానుకోవాలని కాంగ్రెస్ అంటే బీర్ల ఐలయ్య అంటే ఆలేరు నియోజకవర్గ టిఆర్ఎస్ నాయకులకు వెన్ను లో వణుకు పడుతోందని పెంటయ్య గౌడ్ అన్నారు.



ఈ కార్యక్రమంలో బల్లయాదేశ్, బింగి రమేష్, దింకేనా భాస్కర్ ,సంధిల రాజు, మహేష్ ,కొమ్మ గాని శాంతయ్య, చల్లూరి చిన్న పోచయ్య, కలకుంట్ల వెంకటేశం, కటకం గణేష్, గణపురం నర్సింలు తమ్ముడి నర్సింలు ,కోగట్ల యాదగిరి, భీమని నరేందర్, మల్లేశం, బింగి రమేష్ ,,కలకుంట్ల జాంగిర్, బల్ల శేషాద్రి ,వల్లాల నగేష్, గణేష్ ,బింగి రమేష్, చిన్న నర్సింలు, కటకం ప్రశాంత్, గోలి కిరణ్ ,సామల పరమేష్, వల్లకాటి మధు, గొట్టంకాల సంజీవ, వాకిటి మల్లయ్య, మార్క నారాయణ, చిన్న గణేష్, శ్రీను, బత్తెం కిరణ్, నాగరాజు, బోసు తదితరులున్నారు. కాంగ్రెస్ పార్టీ నుండి టిఆర్ఎస్ లో చేరుతున్న రఘునాథపురం గ్రామస్తుల గొంగిడి మహేందర్ రెడ్డి కి ఇచ్చిన జాబితాను పెంటయ్య సమావేశంలో చూపుతూ మీడియాకి ఇచ్చిన తప్పుడు ప్రచారాన్ని దుయ్యబట్టాడు. బహిరంగ చర్చకు సిద్ధమని ఆయన సవాల్ విసిరారు.

# శబరిమలై బయలుదేరిన అయ్యప్ప స్వాములు

*నూతనకల్, నవంబర్ 27, ప్రభాతవార్త*

మండల కేంద్రానికి చెందిన అయ్యప్ప మాలధారణ స్వాములు మండల కాలం పూర్తిచేసుకుని ఆ హరిహర సుతుడు అయ్యప్ప స్వామి దర్శనార్థం ఆదివారం శబరిమలై బయల్దేరి వెళ్ళినారు. ఈ సందర్భంగా స్వాములు ఆదివారం తెల్లవారుజామున నాలుగు గంటలకు గణపతి హోమం నిర్వహించి అనంతరం అయ్యప్ప స్వామికి ప్రత్యేక పూజలు నిర్వహించి గురుస్వాముల ఆధ్వర్యంలో ఇరుముడి కట్టుకొని శబరిమలై బయల్దేరి వెళ్లారు. ఈ పూజా కార్యక్రమంలో స్థానిక ఎంపీటీసీ 2 పన్నాల రమా మల్లారెడ్డిలు పాల్గొని స్వామి వారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో గురుస్వాములు తీగల శ్రీనివాస్ రెడ్డి,మేడిపల్లి శ్రీనివాస్, బొడ్డుపల్లి అంజయ్య, గునిగంటి మల్లయ్య,నాగం సుధీర్ రెడ్డి,ముత్యం



ప్రసాద్, హేము, స్వాములు శ్రీను, మద్ది సుధీర్ రెడ్డి, గుణగంటి మహేందర్ మహేష్,నరేష్ స్వాములు, భక్తులు తదితరులు పాల్గొన్నారు

## శ్రీ స్వామివారి సేవలో రాజ్యసభ సభ్యులు విజయేంద్ర ప్రసాద్

*యాదగిరిగుట్ట, నవంబర్ 27 ప్రభాతవార్త*

యాదాద్రి శ్రీ లక్ష్మీ నరసింహ స్వామి వారిని రాజ్యసభ సభ్యులు విజయేంద్రప్రసాద్ ఆదివారం దర్శించుకొని ప్రత్యేక పూజలు చేశారు. ప్రధానాలయంలో శ్రీ స్వామివారి దర్శనం సందర్భంగా అష్టోత్తర పూజలు జరిపారు. అనంతరం అర్చక స్వాములు వేద ఆశీర్వచనం నిర్వహించి స్వామివారి లడ్డు ప్రసాదాన్ని అందించారు.



## రాష్ట్రస్థాయి జూడో పోటీలో క్రీడాకారులు సత్తాచాటాలి

*మిర్యాలగూడ రూరల్, నవంబర్ 27 ప్రభాతవార్త*

జూడో జూనియర్ కేటగిరిలో జిల్లాస్థాయిలో ప్రతిభకనబర్చిన క్రీడాకారులను అదివారం మిర్యాలగూడ పట్టణానికి చెందిన వ్యాపారవేత్త రంగా శ్రీధర్ చేతులమీదుగా బహుమతులు అందజేశారు. అనంతరం అయన మాట్లాడుతూ పట్టణంలోని శ్రీధర్ స్పోర్ట్స్ అకాడమీలో శిక్షణ పొందిన జూడో క్రీడాకారులు రాష్ట్రస్థాయిలో సౌకర్యాలు కల్పించడంతో పాటు వారి సంక్షేమం కోసం తనవంతు సహాయ సహకారం అందిస్తున్నారు. ఈనెల 29, 30 తేదీల్లో కరీంనగర్‌లో జరిగే రాష్ట్రస్థాయి జూడో పోటీలలో క్రీడాకారులు సత్తాచాటాలని కోరారు. ఈ కార్యక్రమంలో జూడో కోచ్ శ్రీధర్ తదితరులు పాల్గొన్నారు.

## ముమ్మరంగా సభ్యత్వ నమోదు

*త్రిపురారం, నవంబర్ 27 ప్రభాతవార్త*

తెలంగాణ రాష్ట్ర వర్కింగ్ జర్నలిస్ట్ యూనియన్(హెచ్-143) సభ్యత్వ నమోదు కార్యక్రమం అదివారం మండలకేంద్రంలో నిర్వహించారు. ఈ సందర్భంగా సంఘం ప్రతినిధులు రమేష్, పడిశెల సైదులు అధ్వర్యంలో ప్రింట్, ఎలక్ట్రానిక్‌మీడియా సభ్యులకు రెండేళ్ల కాలపరిమితిలో సభ్యత్వాలను అందజేశారు. యూనియన్ నిబంధనల మేరకు ప్రభుత్వపరంగా జర్నలిస్టులకు అందించే సదుపాయాలు పొందేందుకు సమిష్టిగా కృషి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో జర్నలిస్టులు తల్లం శ్రీనివాస్, బిక్షపతి, చీదెళ్ల శ్రీనివాస్, తిరుపతయ్య, వెంకన్న, నరేష్ తదితరులు పాల్గొన్నారు.

## దివ్యాంగ ఉద్యోగుల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తా

*మిర్యాలగూడ రూరల్, నవంబర్ 27 ప్రభాతవార్త*

దివ్యాంగ ఉద్యోగుల హక్కులు కాపాడుతానని, వారి సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని మిర్యాలగూడ ఎమ్మెల్యే నల్లమోతు భాస్కర్‌రావు అన్నారు. అదివారం పట్టణంలో నిర్వహించిన సమావేశానికి అయన ముఖ్యఅతిధిగా హాజరయ్యారు. దివ్యాంగుల ఉద్యోగుల సంఘం రాష్ట్ర అధ్యక్ష, కార్యదర్శులు షేక్ హబీబ్, కోల సైదులుముదిరాజ్‌లు మాట్లాడుతూ వికలాంగ ఉద్యోగులకు ప్రత్యేక ట్రాన్స్‌ఫర్ పాలసీ రూపొందించాలని, వికలాంగులకు 4శాతం రిజర్వేషన్ అమలు చేసి బ్యాక్‌లాగ్ ఖాళీలను దివ్యాంగులతోనే భర్తీ చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఉపాధ్యక్షులు నాగేశ్వర్‌రావు, రాజ్యవర్ధన్‌రెడ్డి, నరసమ్మ, రోషన్ తదితరులు పాల్గొన్నారు.

## పార్టీలో చేరిన కాంగ్రెస్ నాయకులు

*రాజాపేట, నవంబర్ 27 ప్రభాతవార్త రాజపేట*



మండలం రఘునాథపురం గ్రామం నుండి ఇటీవల పెద్ద ఎత్తున కాంగ్రెస్ పార్టీకి రాజీనామా చేసి ఆలేరు నియోజకవర్గ శాసనసభ్యులు, ప్రభుత్వ విప్ గొంగిడి సునీత రెడ్డి , డిసిసిబి చైర్మన్ , రాష్ట్ర టెస్కాబ్ వైస్ చైర్మన్ గొంగిడి మహేందర్ రెడ్డిల ఆధ్వర్యంలో టిఆర్ఎస్ పార్టీలో చేరిన కాంగ్రెస్ నాయకులను ఆదివారం తెలంగాణ రాష్ట్ర టిఆర్ఎస్ ఉపాధ్యక్షులు తుంగ బాలు ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర రావు, ఆలేరు శాసనసభ్యులు ప్రభుత్వ విప్ శ్రీమతి గొంగిడి సునీత మహేందర్ రెడ్డి ల ఆధ్వర్యంలో ఆలేరు నియోజకవర్గంలో చేస్తున్న అభివృద్ధిని, ప్రజల కోసం ప్రవేశపెట్టిన అనేక సంక్షేమ పథకాలకు ఆకర్షితులై రఘునాథపురం గ్రామం నుండి పెద్ద ఎత్తున కాంగ్రెస్ పార్టీకి రాజీనామా చేసి టిఆర్ఎస్ పార్టీలో ఇటీవల చేరినట్లు తెలిపారు. కటకం వెంకటేశం, బింగి బాలరాజు, నల్ల అశోక్, చెన్న నర్సింగరావు, కటకం చిన్న వెంకటేశం, లోక శ్రీశైలం, బింగి నాగేష, కటకం హరినాథ్, ఆడెపు భాస్కర్, ఆడెపు బాబు , మాచన కృష్ణ, మంగళపల్లి బాలరాజు, నల్ల నగేష్, పొట్టబత్తిని మల్లికార్జున్, సంగిశెట్టి అనిల్ నాయకులందరికీ స్వాగతం తెలియజేస్తూ వారికి కృతజ్ఞతలు తెలిపారు. దాదాపుగా రఘునాథపురం గ్రామంలో కాంగ్రెస్ పార్టీ ఖాళీ అయినట్లేనన్నారు. ఈ కార్యక్రమంలో రఘునాథపురం మండల యువజన అధ్యక్షులు పల్లె సంతోష్ గౌడ్ ,మండల కోశాధికారి కటకం స్వామి , గ్రామ ఉపసర్పంచ్ పల్లె ప్రవీణ్, యువజన నాయకులు బల్ల సుదర్శన్, మార్క శివ గౌడ్ , కటకం పృథ్వీరాజ్ తదితరులు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.